సామాజిక్
గత వారం రోజుల్లో వెలువడిన పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 271 పేజీలు : 10+4 వెల : 6.50

43 మంది అభ్యర్థులతో బిఎస్పీ రెండో జాబితా 3లో
గాజాపై బాంబుల వర్షం: 8 వేలకు చేరిన మృతులు 5లో

పోల్ పోరు



## నేడు ప్రియాంక రేపు రాహుల్
### కొల్లాపూర్, కల్వకుర్తిలో బహిరంగ సభలు

**హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త:** కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తెలంగాణ ఎన్నికలను అత్యంత ప్రాధన్యతా అంశంగా తీసుకొంది. ఎలాగైనా ఈసారి తెలంగాణలో పాగా వేయాలనే ఉద్ధేశ్యంతో జాతీయ కాంగ్రెస్ నేతలు కాలికి బలపం కట్టుకొని మరి తిరుగుతున్నారు. ఆదివారం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటనతో అర్థాంతరంగా ముగిసిన బస్సు యాత్ర ముగిసింది. సోమవారం షెడ్యూల్ ప్రకారం జరుగాల్సిన బస్సు యాత్ర ఆగిపోయింది. ≫2

## కాంగ్రెస్ గూటికి వివేక్?
### త్వరలో రాహుల్‌తో భేటీ

**హైదరాబాద్,అక్టోబర్ 30,ప్రభాతవార్త:** మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి బిజెపిని నుంచి నిష్క్రమిస్తాడనే ప్రచారం వూపందుకొంది. సోమవారం ఢిల్లీకి ఆయన వెళ్ళినట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. త్వరలో రాహుల్‌తో భేటి అయ్యే అవకాశం కూడా వుందని ప్రచారం జరుగుతోన్నది. ఇటీవల శనివారం వివేక్ వెంకటస్వామి ఫామ్‌హౌజ్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఆహ్వానించి తేనీటి విందు ఇచ్చారు. ఆఫోటోలు కూడా ప్రసారమాధ్యమాల్లో ప్రబలంగా ప్రదర్శించడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరు తారనే వూహాగానాలకు బలం చేకూరింది. కాంగ్రెస్ పార్టీ పెండింగ్ జాబితా ప్రకటించేలోగా ఆయన పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.

## కాంగ్రెస్‌తో తేలని వామపక్షాల పొత్తు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తు ఉంటుందా? లేదా? అనే సందేహాలు కలుగుతున్నాయి. నిన్నటి వరకు సీపీఎంకు ఖమ్మం జిల్లాలోని వైరా, నల్గొండలోని మిర్యాలగూడ ఇవ్వడానికి సిద్ధపడిన కాంగ్రెస్ ఇప్పుడు చివరి నిమిషంలో మాట మార్చింది. మిర్యాలగూడతోపాటు హైదరాబాద్‌లో ఒక సీటు ఇస్తామని చెబుతోందని.. కానీ తమకు వైరా, మిర్యాలగూడ సీట్లు ఇస్తేనే కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగుతుందని.. లేకపోతే తాము స్వతంత్రంగా పోటీ చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పారు. కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తుల విషయం చివరి దశకు చేరుకున్నదని భావించిన నేపథ్యంలో తమ్మినేని వ్యాఖ్యలతో మళ్లీ మొదటికొచ్చిందా? అనిపిస్తోంది. వాస్తవంగా సీపీఎం ≫2

### ఎంపి, దుబ్బాక అభ్యర్థి
## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై
# హత్యాయత్నం
### కత్తితో దాడిచేసిన యూట్యూబ్ రిపోర్టర్ రాజు
### ఈ దాడి నాపై జరిగినట్టే భావిస్తున్నా: సిఎం కెసిఆర్
### గజ్వేల్ నుంచి హైదరాబాద్ ఆసుపత్రికి తరలించిన మంత్రి హారీష్‌రావు

**సిద్దిపేట/దుబ్బాక, అక్టోబర్30, ప్రభాతవార్త:** దుబ్బాక బిఆర్ఎస్ ఎన్నికల పర్యటనలో అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. సోమవారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలోఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పార్లమెంటు సభ్యుడు, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని యూట్యూబ్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న రాజు అనే యువకుడు కత్తితో కడుపులో పొడిచాడు. ఒక పాస్టర్ ఇంట్లోకి వెళ్లి ఓట్లను అభ్యర్థించి బయటకు వస్తున్న ఎంపి వద్దకు రాజు కరచాలనం చేసేందుకు వచ్చాడు. అయితే అతనుకరచాలనం చేయకుండా తనవద్దఉన్న కత్తితో ఒక్కసారిగా ఎంపిపై ≫2



సోమవారం హైదరాబాద్‌లో ప్రభాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రి హారీష్





సోమవారం నారాయణఖేడ్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. సభకు హాజరైన ప్రజలు

# దాడి సిగ్గుచేటు
### మేం తలచుకొంటే వారు ఉంటారా?
### ప్రతిపక్షాలపై సిఎం కెసిఆర్ ఆగ్రహం
### ఓటమి భయంతోనే ఆ దాడి జరిపారు..
### బ్యాలట్ రోజున ప్రజలు వారికి బుద్ధి చెప్పాలి
### నారాయణ్‌ఖేడ్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్

**నారాయణఖేడ్ / మనూరు/ కల్హేర్, ప్రభాతవార్త:** దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై సోమవారం కత్తులతో దాడి చేయడం సిగ్గుచేటని మేం తలంచుకుంటే వారి పుట్టగతులుండవని సీఎం కేసీఆర్ ప్రతి పక్షాలపై మండిపడ్డారు. సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని రహమన్ పంక్షన్ హాల్ ఆవరణలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతోనే దుబ్బాక పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తులతో దాడి చేయడం ఎంత వరకు సమంజమని అన్నారు. తాము కూడా కత్తులుపట్టుకుంటే ఈ ప్రతిపక్ష పార్టీల వారు ఉంటారా అని మండి పడ్డారు. ప్రజా స్వామ్యంలో నిజాయతీతో ఓట్లు అడగాలి తప్ప దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశానికి మంత్రి హరిష్‌రావు రావాల్సి ఉండగా దాడి జరిగిన విషయం తెలుసుకుని హుటా హుటిన యశోద ఆసుపత్రికి వెళ్లి మెరుగైన చికిత్సలు అందించాలని హరిష్‌రావుకు పంపించడం జరిగిందన్నారు. ప్రతి పక్ష పార్టీలుఎన్ని కట్రాలు చేసిన కూడా నవంబరు 30 జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ ద్వారా ప్రతి పక్షా పార్టీలకు బుద్ధి చేప్పాలని అన్నారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ, రైత బీమా, రైతు బంధు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్‌కిట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ లేవని అన్నారు. ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అడిగిన హామీలను తమ ప్రభుత్వం మరో సారి అదికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని హామీనిచ్చారు.నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిని హీరో అని కొనియడారు.ఆయన నిరంతరం ఖేడ్ అభివృద్ధి కోసం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ≫2

# రేపు మూడో జాబితా
### పొత్తుపై జనసేనతో చర్చలు
### ప్రభుత్వ అసమర్థత వల్లే పేపర్ లీక్
### టిఎస్‌పిఎస్‌సిని ఎందుకు ప్రక్షాళన చేయలేదు?: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థత వల్లే తెలంగాణలో ఉద్యోగాల భర్తీ జరగడం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. గత మార్చి 12వ తేదిన ఈ స్కాం వెలుగు చూస్తే ఎన్నికల వేళ ప్రజల్లో యువతలో వస్తున్న వ్యతిరేకతను చూసి బయటపడి డిసెంబరు 3 తరువాత టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన అంటూ యువతను, నిరుద్యోగులను మళ్లీ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిఎస్‌పిఎస్‌సి స్కాంపై కెటిఆర్ వ్యాఖ్యలు దొంగలు పడిన ఆరు నెలలకు ఎఫ్ఐఆర్ వేసిన చందగా ఉందన్నారు. పగటి కలలు కంటున్న కెటిఆర్ నిన్ను నీ కుటుంబాన్ని ప్రజలు ఫాంహౌజ్‌కి పరిమితం చేయనున్నారన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాలన చేసి రోజ్‌గార్ మేళాల ద్వారా కేంద్రం లక్ష ఉద్యోగాలు రిక్రూట్‌మెంట్ ఎలా చేస్తుందో అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా ఉద్యోగ ఖాళీలన్ని భర్తీ చేస్తామన్నారు. కెటిఆర్ మీకు చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాలు భర్తీ చేయాలన్న తపన ఉంటే నిరుద్యోగులకు కొలువులు ఇవ్వాలన్న ఆరాటం ఉంటే సిట్ విచారణలో మీ ప్రభుత్వ పాపాల పుట్ల, అసమర్థతత బద్దలైనప్పుడయినా టిఎస్పుఇఎస్‌సి ప్రక్షాళన చేసేవారు అన్నారు. కానీ అవేవి పట్టించుకోకుండా లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారన్నారు.
మీకు కావాల్సింది, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం కాదు, రకరకాల సాకులతో నియామకాలను జరపకుండా వీలైనంత కాలయాపన చేయడం అన్నారు. ఒకవేళ నియామకాలు అంటూ జరిపితే అక్రమాలకు తెరలేపడం అన్నారు.
మీ వైఫల్యం వల్లే 30 లక్షల మంది యువత కుటుంబాలు నిరాశలో కూరుకుపోయాయన్నారు. గ్రూప్ అభ్యర్థుల ఆత్మహత్యలకు కారణం ముమ్మాటికి మీ పాపమే అన్నారు. రాజధాని నగరం నడిబొడ్డున గ్రూప్ ప్రిపేర్ అవుతున్న అమ్మాయి ప్రవళిక ఆత్మ హత్య చేసుకోవడం మీ పాపం కాదా అన్నారు.
రికార్డు స్థాయిలో మీ పాలనలో లీకేజీ వల్ల 17 సార్లు పరీక్షలను వాయిదా వేసిన రికార్డు పాలన మీది అన్నారు. నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలను కూడా బయోమెట్రిక్ అటెండెన్స్ సక్రమంగా లేదని నియమ, నిబంధనలు ఉల్లంఘన జరిగిందని చివరకు న్యాయస్థానం ఆ పరీక్షను కూడా వాయిదా వేసేలా చేసిన గణమైన చరిత్ర మీది అన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కటి నెవరేర్చలేదన్నారు. కేజి టూ పిజి, నిరుద్యోగ భృతి ఇలా ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ధనిక రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ ప్రస్తుతం రూ.5లక్షలకు పైగా అప్పులు భారాన్ని మోస్తుందన్నారు. కెసిఆర్ సర్కారుపై, బిఆర్ఎస్‌పై యువత, విద్యార్థుల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. దీంతో నవంబరు 30న జరిగే ఎన్నికలో వారు తమ సత్తాను చాటి బిజెపిని గెలిపించబోతున్నారన్నారు. కెటిఆర్ మీ ఎత్తు, జిత్తులను యువత, నిరుద్యోగులు నమ్మె పరిస్థితుల్లో లేరన్నారు. మీరెన్ని టక్కుటమార విద్యలుప్రదర్శించినా తలకిందులుగా తపస్సు చేసినా మీ మాటలను వారు నమ్మరన్నారు. నివురు గప్పినా నిప్పులా తెలంగణ యువతలో అసంతృప్తి ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ కానీ, నేటి బిఆర్ఎస్ ≫2



### ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఇడి
## నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 30:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ ముఖ్య మంత్రి,ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నోటీసులు జారీ చేసింది. నవంబర్ 2న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. లిక్కర్ పాలసీ వ్యవహారంలో ఏప్రిల్‌లో సిఎం కేజ్రీవాల్‌ను సిబిఐ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. తాజాగా ఈడీ సైతం విచారణకు రావాలని కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. ఎక్సైజ్ పాలసీ వ్యవహారంలో సిబిఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు ఆధారంగా ఈడీ సైతం విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే కేసులో ప్రస్తుతం ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీశ్ సిసోడియా జైలులో ఉన్నారు. ఆయన బెయిల్ పిటీషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం(అక్టోబర్ 30న) తిరస్కరించిన విషయం తెలిసిందే. 6 నుంచి 8 నెలల్లో కేసు విచారణను పూర్తి చేయాలని ఆదేశించింది. విచారణ ఆలస్యమైతే సిసోడియా మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కోర్టు చెప్పింది.

# టిడిపికి కాసాని రాజీనామా
### ఎన్నికల్లో పార్టీ పోటీచేయకపోవడం కేడర్‌కు రాజకీయంగా నష్టమని వ్యాఖ్య
### త్వరలో బిఆర్ఎస్‌లో చేరిక!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్30:** తెలంగాణ తెలుగు దేశం పార్టీకి షాక్ తగిలింది. తెలంగాణ టిడిపికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ ఎన్నికల్లో పోటి చేసేందుకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆసక్తి చూపడం లేదని ఆరోపించారు. తెలంగాణలో టిడిపి పోటీకి అధిష్ఠానం నిరాకరించినందునే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.సోమవారం సాయంత్రం తన నివాసంలో మనస్తాపంతోనే టిడిపికి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామా విషయం చంద్రబాబుకు పంపించానని వెల్లడించారు. తెలంగాణలో పోటీ చేయాలని పార్టీ క్యాడర్ కోరుతున్నారని... నారా లోకేశ్‌కు 20 సార్లుఫోన్ చేసినా స్పందించలేదని కాసాని జ్ఞానేశ్వర్ ≫2




సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న రేవంత్. చిత్రంలో కోదండరామ్, ఠాక్రే తదితరులు

## కాంగ్రెస్‌కు టిజెఎస్ మద్దతు
### కోదండరామ్‌తో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చర్చలు


**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని టీజేఎస్ నిర్ణయించింది. బీఆర్ఎస్‌ను గద్దె దింపడం లక్ష్యంగా ఆ పార్టీకి బేషరతు మద్దతు ప్రకటించింది. సోమవారం నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు కోదండరాంతో టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, కర్నాటక మంత్రి బోసురాజు తదితరులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సిందిగా కోదండరాంను కోరారు. ఎన్నికల్లో పొత్తులు, సీట్ల సర్దుబాటు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కోదండరాం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన అంతం కోసం కాంగ్రెస్‌తో కలిసి పని చేయడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కోదండరాం పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో ఒక నియంతను గద్దె దించి ప్రజా పాలన తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ ప్రైవేటు సైన్యంపై అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సీట్లు, ఓట్లు కంటే గొప్ప లక్ష్యం కోసం పని చేస్తున్నామనీ, ఇందులో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం సూచనల మేరకు కోదండరాంతో చర్చించామనీ, తెలంగాణకు పట్టిన చీడ వదలాలంటే ఆ పార్టీ సహకారం అవసరమన్నారు.



'పగుళ్ల' మేడిగడ్డ

# మేడిగడ్డ ఓ గుడిబండ!
### నిర్మాణం స్పీడులో నాణ్యతకు తిలోదకాలు!
### లక్ష్మీ బ్యారేజికి విస్తరిస్తున్న పగుళ్లు
### 4వ బ్లాక్ నుంచి 7వబ్లాక్‌కు పాకిన డొల్ల
### భవిష్యత్తులో మొత్తం కుంగిపోయే అవకాశం!
### 15అంశాలపై ఎన్‌డిఎస్‌ఎకు నివేదిక పంపిన తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబర్ 29,ప్రభాతవార్త:** మేడిపండు చూడ మేలిమై యుండు అన్నట్లు మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి లోపభూయిష్ఠ నిర్మాణం తెలంగాణ సమాజానికి గుదిబండగా మారింది. తెలంగాణ ప్రభుత్వం బ్యారేజి నిర్మాణంలో రికార్డుల కోసం పాకులాడింది నాణ్యతా ప్రమాణాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంతో 20వ నెంబర్ పిల్లరు ఏడున్నర ఫీట్ల వరకు కుంగిపోయి ప్రాజెక్టు భవిష్యత్‌పై నీలినీడలు ఆవరించాయి. మేడిగడ్డలో 25583 క్యూబిక్ మీటర్ల సిమెంటు పనులు ఒక్క రోజులో ఏ మాత్రం ఆగకుండా చేశామని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు గొప్పలు చెప్పుకున్నారు కానీ, నాణ్యతా ప్రమాణాలకు భంగం వాటిల్లే పరిస్థితులు ముందుముందు తలెత్తే అవకాశం ≫2



వంతెన కింద రెండుచోట్ల కనిపిస్తున్న పగుళ్లు (వృత్తంలో)



సోమవారం హైదరాబాద్‌లో ప్రభాకర్‌రెడ్డి సెక్యూరిటీని అభినందిస్తున్న సిఎం కెసిఆర్

## ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం కెసిఆర్

**కంటోన్మెంట్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** కత్తిపోటు ఘటనలో సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రితో చికిత్స పొందుతున్న ఎంపీ ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక అసెంబ్లీ టీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం రాత్రి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో పరామర్శించారు. తెలంగాణ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రభాకర్‌రెడ్డి ఐసీయూలో ఉండడం వల్ల ఆయనను చూడలేకపోయారు. సీఎం కేసీఆర్‌తో పాటు చేవెళ్ల ఎంపీ రంజీత్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రాంమోహన్‌రావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# దాడి సిగ్గుచేటు

≫ ఈ కార్యక్రమంలో ఖేడ్ బిఆర్ఎష్ అభ్యర్థి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి , ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్‌మంజూ శ్రీజైపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఖేడ్‌లో గణనీయమైన అభివృద్ధి**

నారాయణఖేడ్ ఉప ఎన్నికల్లో భూపాల్‌రెడ్డి గెలిచిన అనంతరమే నారాయణఖేడ్ దశ దిశ తిరిగిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని రహమన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా నారాయణఖేడ్ అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. గతంలో తాను నారాయణఖేడ్ పర్యటనకు వచ్చినపుడు కంగ్టి మండలంలోని గిరిజన తండాకు చెందిన చిమ్నిబాయి తమ ప్రాంతంలో తాగునీటి సమస్యగా ఎక్కువగా ఉందని నూల్క మంచంపై స్నానం చేసిన నీటిని బట్టలు ఉతికేవాళ్లమని వారి కష్టాలను తెలుపగా మిషన్ భగీరధ పథకం ద్వారా ఇంటింటికి తాగునీటిని అందించామని అన్నారు. పక్కనే కర్ణాటక రాష్ట్రనంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా అక్కడ వ్యవసాయనికి విద్యుత్ కేవలం ఐదు గంటలు మాత్రమే ఇస్తున్నామని ఆ రాష్ట్ర ఉప ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఎన్నికల ప్రచార సభలో పేర్కొన్నారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమంలో తెలంగాణనే అగ్రగమాని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ముచ్చటగా మూడో సారి బారాస ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఖేడ్‌తో పాటు తెలంగాణను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి నారాయణఖేడ్ భారస అభ్యర్థిగా ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నారాయణఖేడ్‌కు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. నారాయణఖేడ్, జహీరాబాద్, అందోలు నియోజకవకర్గల రైతుల కోసం చేపడుతున్న బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. నారాయణఖేడ్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎం.భూపాల్‌రెడ్డి గెలుపొందిన తర్వాతే నారాయణఖేడ్ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## నేడు ప్రియాంక రేపు రాహుల్

≫ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ ప్రియాంకలు స్వల్ప వ్యవధి తీసుకున్నా మళ్లీ ఎన్నికల ప్రచారంలోకి దూకేస్తున్నారు. కాంగ్రెస్ అధినాయకురాలు ప్రియాంక వధేరా మంగళవారం తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు నియోజకవర్గాలలో ఆమె పర్యటించి ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం మూడుగంటలకు దేవరకద్రకు చేరుకొని మహిళలతో సమావేశమై టిపిసిసి ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేయనున్నారు. సాయంత్రం నాలుగున్నరకు కొల్లాపూర్ నియోయజకవర్గ కేంద్రంలో పాలమూరు ప్రజాగభేరి సభలో పాల్గొంటారు. ప్రియాంక గాంధీ సభకు ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించే పనిలో స్థానిక కాంగ్రెస్ నేతలు మునిగిపోయారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నవంబర్ 1న తెలంగాణకు రానున్నారు. అదే రోజు కాంగ్రెస్ ప్రచార సభలలో పాల్గొంటారు. నవంబర్ 1న (బుధవారం) మధ్యాహ్నం కల్వకుర్తి బహిరంగసభలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు జడ్చర్లలో వీధి కూడలిలో(కార్నర్ మీటింగ్) సమావేశాలలో పాల్గొంటారు. ఐదుగంటలకు షాద్‌నగర్ రైల్వేస్టేషన్‌వద్ద పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలో జరిగే బహిరంగసభకు మాజీ ఎంపి టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు కోఆర్డీనేటర్ ఎలుగొండ మధుసూధన్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాములుయాదవ్ తదితరులు హాజరు కానున్నారు.

## రేపు మూడో జాబితా

≫ కానీ ఏ నాడు యువతకు న్యాయం చేయలేదన్నారు. పొత్తుల విషయంలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. నవంబరు 1వ తేదిన మూడో జాబితాను విడుదల చేయనున్నట్లు అందరి అభిప్రాయాల మేరకు ప్రకటిస్తామన్నారు. జనసేతో పొత్తుపై చర్చలు జరుగుతున్నాయని, ఎన్‌డిఏ జనసేన భాగస్వామ్య పార్టీ అన్నారు. బిజెపి మేనిఫెస్టోపై కసరత్తు చేస్తున్నామన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు చోటు లేదన్నారు.

# కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం



నిందితుడు రాజును తరలిస్తున్న పోలీసులు

≫ దాడి చేశాడు. దీనితో కడుపులో కత్తి గాయాలు అయ్యాయి, వెంటనే అప్రమత్తమైన గన్‌మెన్ ఎంపిని రక్షించాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎంపిని హుటాహుటిన గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన మంత్రి హరీష్‌రావు హుటాహుటిన గజ్వేల్ ఆసుపత్రికి చేరుకున్నారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి హైదరాబాద్‌లోని యశోదా ఆసుపత్రికి తరలించారు. ఎంపిపై దాడి చేసిన రాజు మిరుదొడ్డి మండలం పెద్దప్యాల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఘటన జరిగిన వెంటనే అక్కడున్న బిఆర్ఎస్ కార్యకర్తలు, స్థానికులు రాజుకు దేహశుద్ధి చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని రాజును స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. దాడి జరిగిన సమయంలో రాజు మద్యం మత్తులో ఉన్నాడని సిద్దిపేట పోలీసు కమిషనర్ ఎన్ శ్వేతా తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, పూర్తి స్థాయిలో దర్యాప్తు సాగుతోందని ఆమె అన్నారు. కాగా ఎన్నికల ప్రచార సభలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ఘటనపై వెంటనే స్పంధించారు. ఆయన ప్రసంగిస్తూ ఈ దాడి ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై కాదని, తనపై జరిగినట్లు భావిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సభను రద్దు చేసుకుని అక్కడికి వెళ్లి ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించాలని అనుకున్నానని. అయితే ఎండలో చాలా మంది ప్రజలు తనకోసం ఎదురుచూస్తున్నారని, వారి కోసం తాను సభకు హాజరయ్యానని అన్నారు. సభ ముగిసిన వెంటనే నేరుగా వెళ్లి ఆయనను పరామర్శిస్తానని అన్నారు. అభ్యర్థులపైనా, పార్టీ నాయకులపైనా దాడులు చేయడం సరికాదని ప్రతిపక్షాలకు హితవు పలికారు. మాకు దాడులు చేయడం వచ్చు, ఒకసారి దాడులు చేస్తే మీ పరిస్థితి ఏమిటని ఆలోచించుకోవాలని ఆయన అన్నారు.

కాగా కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడి జరగడంతో నియోజకవర్గంలో ఒక్క సారిగా ఆందోళన నెలకొంది. కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు రోడ్లపైకి వచ్చి ధర్నా, రస్తారోకో నిర్వహించడం జరిగింది. ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడి ముమ్మాటికి ప్రతిపక్షాల కుట్రేనని కార్యకర్తలు, అభిమానులు ఆరోపిస్తున్నారు. ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని కంటికి రెప్పాల కాపాడుకుంటామని కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కాగా ఎంపి ప్రభాకర్‌రెడ్డికి ప్రాణాపాయం లేదని, అయితే కత్తిపోటు గాయాలు ఉన్నాయని వైద్యులు తెలిపారు.

# టిడిపికి కాసాని రాజీనామా

≫ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పోటీ చేయాలా వద్దా అని తేల్చుకోలేకపోవడం,పార్టీ నేతల నుంచి స్పష్టత లేకపోవడమే తన రాజీనామాకు ప్రధాన కారణమని తెలిపారు. టిడిపిలో చేరి 11 నెలలుగా గ్రామాల్లో పార్టీ జెండా ఎగరాలని చంద్రబాబు కోరారని, టిడిపి ఉనికి కోసం రావాలని ఆనాడు చంద్రబాబు పిలువడంతో పార్టీలోకి వెళ్లానని తెలిపారు. తనకు పూర్తి స్వేచ్ఛ కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కొన్నేళ్లుగా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పని చేస్తున్నామని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయవద్దని చంద్రబాబు చెప్పిన మాట వినగానే ఏం అనాలో తనకు తెలియలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల కోసం పార్టీ నేతలు ఐదేళ్లుగా ఎదురు చూసిన వారికి అన్యాయం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తనకు ఎంతో బాధ కలిగించిందని, తప్పని పరిస్థితిలో రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలిపారు.కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేపోటీ చేసేందుకు ఆయన ఆసక్తిచూపారు. గతంలోనే బిఆర్ఎస్‌నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు తనను సంప్రదించారని తెలిపారు. ఇప్పుడు తనప్రయాణం ఎటువైపు కాలమేనిర్ణయిస్తుందని తెలిపారు.కాగా ఆయన త్వరలో బిఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. బిఆర్ఎస్ పెద్దల నుంచి ఆయనను సంప్రదించే అవకాశం ఉంది.

## కాంగ్రెస్‌తో తేలని వామపక్షాల పొత్తు

≫ కాంగ్రెస్ ముందు పొత్తుల సమయంలో 5 సీట్లను ప్రతిపాదించింది. వాటిలో మిర్యాలగూడ, ఇబ్రహీంపట్నం, భద్రాచలం, మధిర, పాలేరు ఉన్నాయి. వాటలో మిర్యాలగూడ ఇవ్వడానికి ముందు నుంచి సుముఖంగా ఉన్న కాంగ్రెస్ మిగిలిన సీట్లలో నాన్చుతూ వచ్చింది. కాంగ్రెస్ మొదటి లిస్టు ప్రకటించిన సమయంలోనే భద్రాచలం, మధిర సీట్లను కేటాయించారు. రెండో విడతలో పాలేరు, ఇబ్రహీంపట్నం సీట్లను కేటాయించారు. దీంతో తాము కోరిన సీట్లు కాకుండా వైరా ఇస్తామని కాంగ్రెస్ ప్రతిపాదించగా అందుకు సీపీఎం సుముఖత వ్యక్తం చేసినట్టు సీపీఎం నాయకులు మీడియాతో చెప్పారు. కానీ తరువాత కాంగ్రెస్ వారు వైరా కాకుండా హైదరాబాద్‌లో ఒక సీటు ఇస్తామని చెప్పడంతో అందుకు అంగీకరించని సీపీఎం తమకు వైరా, మిర్యాలగూడ సీట్లను ఇచ్చేటట్టయితే కాంగ్రెస్‌తో కొనసాగుతామని.. లేకపోతే తాము స్వతంత్రంగా పోటీ చేస్తామని.. ఎన్ని సీట్లలో పోటీ చేస్తామనేది నవంబర్ 1న జరిగే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయిస్తామని తమ్మినేని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 31-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ రా.9.30, కృత్తిక ఉ.7.56,
వ.రా.7.58-9.34, దు.ఉ.8.23-9.09
2) రా.10.36-11.26
శుభసమయం ఉ.7.30-8.10, స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వాహన యోగం.

**వృషభం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం :** నూతన వస్తువులు కొనుగోలు. షేర్లు, క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**సింహం :** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఎంత శ్రమపడ్డా ఫలితం కష్టమే. వస్తు లాభం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**తుల :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**వృశ్చికం :** భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు :** పాతమిత్రుల కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మకరం :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**కుంభం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు తొలగుతాయి. వాహన యోగం.

**మీనం :** సంతానానికి నూతన ప్రయత్నాలు కలిసివస్తాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:30/10/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 823456
2nd Prize Rs.7000/- 44005
3rd Prize Rs.3500/-
16631 24047 24783 28877 48326
48984 75278 82145 94650 98534
4th Prize Rs.200/-
0261 0460 0643 1427 1569 3079 3220
3853 3870 9433
5th Prize Rs.100/-
0069 1118 1469 1672 5286 5289 5673
8175 9059 9639
6th Prize Rs.50/-
0000 1266 2488 3703 5115 7341 8839
0062 1310 2661 3798 5171 7416 8942
0120 1401 2713 3802 5384 7623 9111
0129 1515 2853 3836 5442 7644 9179
0228 1535 2879 3913 5518 7753 9286
0280 1541 2892 4159 5554 7960 9333
0326 1609 3056 4181 5571 8046 9425
0353 1707 3214 4213 5667 8116 9622
0422 1745 3249 4550 6201 8282 9785
0572 1843 3308 4720 6327 8301 9823
0725 1848 3371 4848 6378 8402
0781 1864 3415 4931 6448 8551
0792 1866 3448 4950 6729 8576
1119 1978 3649 5048 6853 8660
1191 2004 3669 5099 7193 8707

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 411792
2nd Prize Rs.7000/- 13967
3rd Prize Rs.3500/-
05141 15690 23085 29255 32157
56061 59349 62065 75819 99790
4th Prize Rs.200/-
1778 1877 3036 4333 4899 4913 4973
5176 8067 9017
5th Prize Rs.100/-
0076 2020 2627 2973 3831 4124 4317
4344 5990 8884
6th Prize Rs.50/-
0063 1298 2667 4453 5977 7108 8779
0215 1352 2674 4598 5983 7305 9036
0347 1406 2751 4695 6037 7385 9287
0389 1448 2793 4883 6082 7699 9489
0426 1469 2964 4906 6104 7841 9577
0512 1582 3009 4999 6157 7849 9771
0592 1822 3113 5149 6186 7890 9794
0603 1864 3115 5302 6303 7975 9813
0653 1887 3418 5329 6413 8169 9903
0885 2037 3451 5333 6833 8176 9952
0950 2165 3476 5447 6898 8315
0961 2194 3590 5533 6945 8387
0991 2329 3880 5697 7049 8437
1092 2504 3918 5856 7053 8475
1146 2547 4451 5969 7099 8641

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:30/10/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 962543
2nd Prize Rs.7000/- 18160
3rd Prize Rs.3500/-
11421 28050 28744 29603 31380
33639 61630 62027 74581 79124
4th Prize Rs.200/-
1393 1725 2311 2423 4070 4174 4692
4790 6938 9122
5th Prize Rs.100/-
0249 0950 1088 1356 4740 4743 4792
7558 7632 9861
6th Prize Rs.50/-
0429 1997 3261 4717 6107 7667 8924
0586 2124 3276 4837 6176 7946 9029
0668 2324 3339 5072 6286 7961 9098
0795 2419 3554 5105 6392 8008 9274
0831 2447 3654 5837 6404 8294 9339
0841 2494 3681 5855 6681 8303 9445
0888 2538 3752 5927 6921 8316 9642
0897 2740 4183 5975 6976 8383 9676
0907 2743 4241 5989 7081 8495 9891
1191 2747 4252 6034 7099 8537 9983
1277 2773 4269 6035 7142 8636
1351 2983 4388 6038 7239 8654
1360 3101 4562 6061 7427 8726
1432 3114 4582 6067 7496 8783
1469 3256 4642 6105 7605 8887

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 671831
2nd Prize Rs.7000/- 09266
3rd Prize Rs.3500/-
00020 22738 37120 38825 65942
73058 73392 82848 89891 90346
4th Prize Rs.200/-
0693 0914 1293 2175 3662 5656 6315
6377 7391 8900
5th Prize Rs.100/-
0277 2164 3366 3613 4020 4294 4487
5035 6244 6699
6th Prize Rs.50/-
0011 1198 3109 4559 5798 7449 8893
0134 1203 3163 4572 5875 7493 9208
0158 1385 3326 4628 5998 7678 9247
0401 1466 3509 4639 6109 7742 9336
0447 1519 3513 4731 6235 7805 9495
0456 1672 3535 4736 6255 7817 9618
0468 1675 3584 4745 6317 7858 9637
0501 1978 3714 5240 6405 7859 9806
0538 2087 3732 5398 6472 7943 9815
0564 2220 3882 5442 6490 7947 9966
0576 2336 3963 5500 6825 8092
0704 2476 4008 5542 7018 8217
0866 2964 4087 5586 7040 8556
0875 3073 4134 5643 7248 8565
0925 3084 4415 5733 7425 8661

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:30/10/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 218205
2nd Prize Rs.7000/- 37895
3rd Prize Rs.3500/-
08268 29113 37669 50417 54266
70774 77417 78004 85885 93325
4th Prize Rs.200/-
1452 2826 3620 4482 6175 6363 6513
7813 8946 9529
5th Prize Rs.100/-
0764 0966 3254 5257 5265 5996 6117
6984 9461 9568
6th Prize Rs.50/-
0033 0920 2795 4452 6095 7948 9173
0054 0937 2929 4496 6106 8289 9317
0079 1138 2969 4561 6469 8331 9351
0212 1155 3106 4644 6520 8496 9454
0218 1582 3107 4876 6739 8508 9501
0278 1651 3389 4903 6834 8633 9575
0392 1965 3502 5075 6856 8647 9782
0396 2098 3626 5093 7402 8662 9840
0457 2228 3725 5137 7412 8741 9850
0574 2230 3739 5194 7465 8772 9882
0580 2265 3765 5256 7583 8869
0648 2294 3909 5339 7626 8903
0744 2385 4078 5552 7675 8945
0903 2484 4358 5634 7691 8961
0909 2693 4444 5852 7946 9148

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 454857
2nd Prize Rs.7000/- 78405
3rd Prize Rs.3500/-
02438 37162 47584 48113 56029
60604 71704 85739 90145 90761
4th Prize Rs.200/-
0204 0439 0554 0820 2931 3678 7696
8400 8722 9273
5th Prize Rs.100/-
1121 1159 2770 5349 6263 7352 8235
8886 9374 9433
6th Prize Rs.50/-
0102 1516 3584 5328 6816 8078 8920
0125 1593 3749 5337 6818 8127 9142
0156 1682 3794 5399 6883 8144 9298
0160 1812 3903 5558 6887 8253 9382
0206 1957 3941 5627 6911 8293 9502
0229 2132 3947 5877 7082 8309 9507
0361 2387 4157 5897 7197 8378 9552
0387 2554 4180 6073 7212 8481 9600
0409 2647 4261 6157 7539 8510 9843
0535 2769 4287 6173 7762 8515 9959
0870 2829 4717 6236 7788 8598
1053 3181 4888 6320 7796 8652
1140 3283 4909 6362 7965 8677
1175 3385 5018 6587 8009 8721
1406 3486 5324 6672 8068 8846

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:30/10/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 378149
2nd Prize Rs.7000/- 43510
3rd Prize Rs.3500/-
33653 34461 46143 46559 49173
63067 66907 69026 83497 95450
4th Prize Rs.200/-
0006 0211 0597 4210 4790 5051 6068
7218 7246 9559
5th Prize Rs.100/-
1518 2145 2558 3614 5004 6865 7119
7245 8837 9947
6th Prize Rs.50/-
0146 1854 2997 4194 5208 6538 8179
0427 1874 3261 4212 5219 6551 8217
0428 1924 3373 4271 5230 6834 8442
0483 1952 3490 4438 5301 6965 8537
0508 2101 3512 4451 5803 6992 8558
0760 2165 3514 4452 5874 7004 8783
0903 2249 3516 4492 5916 7092 8955
0959 2380 3538 4766 6000 7202 9229
1136 2415 3556 4794 6138 7267 9798
1210 2493 3618 4929 6142 7379 9827
1274 2655 3628 4943 6239 7449
1374 2694 3948 5009 6273 7664
1379 2715 4123 5050 6441 7734
1428 2890 4131 5138 6524 7771
1473 2912 4169 5176 6530 8141

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 657571
2nd Prize Rs.7000/- 32548
3rd Prize Rs.3500/-
00632 55462 67651 71777 81045
86208 87124 89497 98971 99353
4th Prize Rs.200/-
1639 2959 4477 4731 5000 7383 8122
8272 8375 9074
5th Prize Rs.100/-
0056 2131 2807 2879 4494 5355 6222
6665 9142 9831
6th Prize Rs.50/-
0077 2096 3885 5279 6555 8013 9464
0157 2115 3957 5286 6612 8109 9487
0429 2183 3985 5362 6621 8154 9549
0601 2429 4045 5376 6710 8217 9550
0658 2520 4097 5458 7041 8518 9679
0669 2553 4365 5587 7060 8554 9684
1070 2822 4416 6034 7219 8578 9745
1180 2825 4516 6104 7448 8651 9842
1394 2937 4517 6172 7455 8827 9984
1415 3186 4586 6202 7595 8907 9990
1421 3215 4676 6254 7656 8943
1462 3290 4813 6268 7720 9120
1552 3381 4913 6382 7844 9156
1716 3636 5018 6408 7849 9192
2025 3656 5098 6545 7884 9432

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:30/10/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 166477
2nd Prize Rs.7000/- 49674
3rd Prize Rs.3500/-
01675 20814 37827 45085 50528
55221 66646 89953 90571 98864
4th Prize Rs.200/-
0294 4396 4869 5343 7248 7783 8178
8662 9359 9612
5th Prize Rs.100/-
0157 0985 2076 4406 5274 6374 6887
7608 8446 9241
6th Prize Rs.50/-
0119 1713 2873 4516 5591 7098 8931
0367 1719 2919 4822 5857 7109 8976
0459 1806 3332 4880 5864 7141 9305
0585 1915 3385 4904 5894 7258 9511
0632 2001 3437 4962 6031 7346 9519
0633 2155 3488 5059 6114 7348 9540
0645 2208 3601 5073 6168 7616 9628
0834 2359 3694 5216 6255 7864 9659
0900 2430 3743 5335 6346 7917 9833
1019 2438 3751 5369 6627 8135 9974
1220 2466 4023 5508 6891 8168
1262 2483 4308 5511 6895 8265
1313 2684 4335 5512 6930 8317
1377 2751 4374 5557 6959 8435
1706 2847 4494 5589 7075 8925

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 754653
2nd Prize Rs.7000/- 38131
3rd Prize Rs.3500/-
12346 12631 19695 23850 30877
36565 49590 74096 82276 92623
4th Prize Rs.200/-
1024 2237 5055 5536 6561 7007 7073
8300 9318 9506
5th Prize Rs.100/-
2700 4042 4103 4844 5085 6662 6753
7590 8957 9312
6th Prize Rs.50/-
0013 1183 3136 4670 6397 7322 8557
0071 1186 3456 5071 6458 7459 8566
0101 1338 3522 5228 6570 7551 8657
0225 1500 3604 5394 6571 7660 8797
0311 1523 3756 5545 6588 7703 8881
0327 1710 3854 5553 6654 7714 9027
0597 1805 3874 5731 6699 7735 9068
0817 1954 3898 5901 6880 7846 9600
0827 2032 3975 5908 7087 7908 9796
0875 2068 4008 5987 7163 7993 9814
0888 2441 4039 5989 7182 7994
0921 2541 4127 6014 7202 8100
0949 2870 4303 6246 7219 8112
1070 2874 4360 6253 7220 8421
1144 3122 4498 6333 7295 8448

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:30/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 546392
2nd Prize Rs.7000/- 68201
3rd Prize Rs.3500/-
13136 24656 24893 35186 35841
57125 57734 79462 81509 92304
4th Prize Rs.200/-
0965 1871 2431 4431 4652 5079 5856
6336 6896 8733
5th Prize Rs.100/-
1304 1388 3911 5850 7389 8442 8627
8672 9544 9634
6th Prize Rs.50/-
0024 1525 3233 4564 6083 7166 8874
0429 1740 3270 4598 6120 7319 9042
0451 1800 3369 4692 6129 7462 9046
0462 1817 3504 4848 6237 7545 9378
0469 1969 3515 5108 6358 7683 9380
0650 2109 3710 5354 6398 7877 9417
0785 2263 3733 5392 6435 7971 9550
0836 2606 3755 5430 6502 8345 9585
0843 2789 3769 5442 6635 8592 9856
0906 2873 3936 5443 6667 8607 9979
0926 2885 4050 5534 6684 8686
1247 2920 4103 5647 6733 8723
1359 2924 4211 5843 6906 8754
1376 2989 4292 5913 6941 8815
1412 3014 4543 6046 7158 8873

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 434172
2nd Prize Rs.7000/- 34503
3rd Prize Rs.3500/-
12571 23574 34972 45282 45891
67127 78837 89628 89805 91629
4th Prize Rs.200/-
0823 0955 3371 3467 4610 4890 6006
6766 7820 8328
5th Prize Rs.100/-
1163 2934 4839 4940 5734 7169 8939
9287 9380 9657
6th Prize Rs.50/-
0094 1871 2906 4580 6813 7817 9027
0134 1977 2921 4615 6886 7865 9150
0154 2019 2935 4819 6904 7937 9277
0171 2045 3176 4836 6922 7940 9425
0322 2133 3352 5382 7174 8046 9557
0350 2146 3353 5513 7211 8209 9578
0535 2241 3509 5639 7264 8315 9621
0701 2295 3630 5779 7287 8338 9788
0732 2342 3706 5877 7291 8381 9842
0795 2584 4025 5973 7424 8622 9881
1457 2742 4089 6114 7438 8700
1535 2754 4155 6255 7495 8730
1626 2791 4228 6450 7542 8806
1729 2798 4416 6552 7620 8884
1823 2824 4477 6590 7736 8897

# మేడిగడ్డ ఓ గుదిబండ!



మేడిగడ్డ పిల్లర్లకు పగుళ్లు రావడంతో కుంగిన వంతెన

≫ వుందా? అని చూసుకోలేదు. పిల్లరు కుంగుతున్న తీరు పరిశీలిస్తే అది మొత్తం కూడా కుంగి కూలిపోతుందేమో!? అనే అనుమానం వ్యక్తం అవుతుంది. అక్టోబర్ 21 తేదిన ఐదు అడుగులు కుంగిన పిల్లరు తెల్లవారే వరకు ఆరు అడులవరకు కుంగింది. ఇలా రోజు రోజుకు కుంగి పోతూనే వుంది. గోదావరినదిలో ఉప్పొంగే ప్రవాహాలను తట్టుకొని నిలబడే బీమ్‌లు, యాంకర్లు అదనపు మద్దతు కలిగించే సెకంట్ ఫైలింగ్ సరిగా నిర్మించకపోవడంతో ప్రాజెక్టు పునాదులు లోపభూయిష్ఠంగా మారినట్లు నిర్మాణరంగం నిపుణులు భావిస్తున్నారు. బ్యారేజి పునాది పరిమియబుల్ (కప్పచర్మం వలే ద్రవాలను అనుమతించు రీతిలో) నిర్మాణం చేశారు. దీని కోసం ఎగువ ప్రవాహంలో దిగువ ప్రవాహంలో చేపట్టాల్సిన సాంకేతిక జాగ్రత్తలు తీసుకోలేదని ఈ కారణంగానే ఇసుక కొట్టుకొని పోయి పీర్స్ పగుళ్ళు పడి ధ్వంసం అయినాయని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. 20వ పిల్లరు స్ట్రక్చర్ డెక్ భాగాలుగా విడిపోతున్నట్లు తెలుస్తోంది. ఇనుపరాడ్లు సపోర్టు వేయకపోతే ఈ పాటికి పీయర్ కూలిపోయివుండేది. పీయర్ పొడుగున భారీ పగుళ్ళు ఏర్పడటంతో అక్కడ ఉన్న స్ట్రక్చర్ అంతా కూడా వీడిపోతుందని ఎప్పుడు ఏమవుతుందో అనే ఆందోళనలో ఇంజనీర్లు ఉన్నట్లు సమాచారం.15 నుంచి 22 పియర్స్ వరకు క్రస్ట్‌గేట్లు కూడా దెబ్బతినే అవకాశాలు వున్నాయని నిపుణులు భావిస్తున్నారు. గోదావరిలో 1.60 కిలోమిటర్ వెడల్పు ఉన్న ప్రదేశంలో బ్యారేజి నిర్మాణం ఎంపిక చేసుకోవాల్సి వుండాల్సింది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత బ్యారేజి కట్టడం కంటే ఐదు వందల మీటర్ల ఎగువ లేదా దిగువన స్థల ఎంపిక చేసి వుంటే ఇలాంటి సమస్యలు తలెత్తకపోయే అవకాశం వుండేదని కొంత మంది నిపుణులు వాదిస్తున్నారు. ప్రాజెక్టు వ్యయ నియంత్ర కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా ప్రాజెక్టు అస్థిత్వంపై ప్రభావం చూపింది. వ్యయ నియంత్రణ వేగంగా పనులు జరుపాలనే ఆతురత వల్ల ఇపుడు పెద్ద ఎత్తున ఖర్చు చేస్తేకాని అది పునరుద్దరణకు వీలుకాని పరిస్థితి నెలకొంది. సిడబ్ల్యుసి అధికారుల సమక్షంలో పీలర్లు తొలగించి కొత్తవాటిని మళ్ళీ వేయాల్సి వుంటుంది. కన్నెపల్లి పంపుహౌజ్ పియర్స్ పంపుహౌజ్ గోడలు కౌంటర్‌పోర్డుడిజైన్ చేయడం కూడా గోడలు కూలిపోయాయి, కన్నెపల్లి పంప్‌హౌజ్ స్థంబాలు మరియు గోడలు ఒకశిలరూపంలో మోనోలోథికల్‌గా కట్టలేదు.పీయర్స్ విడిగా గోడలు విడిగా కట్టినారు.

**ఒర్రెలతో డొల్లగా మారిన గోదావరి**

గోదావరి నదిలోపల ఒర్రెలతో డొల్లగా ఏర్పడటం కూడా సహజంగా అక్కడ ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. బొగ్గగనులు పరిసర ప్రాంతాల్లో వ్యాపించి వుండటంతో భూమి పొరల్లో కదలిక కూడా తరుచుగా జరిగే అవకాశం వుంటుంది, గోదావరి ఉత్తర దిశగా ప్రయాణం చేస్తూ ప్రవాహ దిశను మార్చుకొని తూర్పుకు తిరగడం కూడా నీటి ప్రవాహవేగం అక్కడ అధికంగా వుంటుంది. ఈ అంశాలపై సాంకేతిక నిపుణులు సరైన నిర్ణయంతీసుకోక పోవడం ఎంతలోతులో పిల్లర్లు వేయాలనే విషయంలో సరైన అంచనా వేయలేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రాజెక్టు కోసం తొలి దశ పనులు చేపడుతున్న సమయంలోనే మహారాష్ట్ర పోచంపల్లి వైపున భారీ సైజులో ఒర్రె(గుంత) ఉందని దీని వల్ల బ్యారేజి నిర్మాణంకు ఆటంకం ఏర్పడుతుందని స్థానికులు ఇంజనీర్లకు తెలిపారు. స్థానికుల మాటను పెడచెవిన పెట్టారు. దీనితో అక్కడ చేపట్టిన నాల్గవబ్లాక్‌లో 11 పిల్లర్ వద్ద సమస్య ఎదురైంది. ఇంజనీర్లు ఆ సమస్య పరిష్కరించారని భావించారు కానీ నాల్గవ బ్లాక్ నుంచి ఏడవ బ్లాక్ వరకు భూమి పొరల కింది ఈ సమస్య వుంటుందేమో అనే ఆలోచన చేయలేకపోయారు. వరద ప్రవాహం వేగంతో నీరు ఒరుసుకుపోయి పక్కన వున్న ప్రాంతాలు ఒర్రెలుగా డొల్లలుగామారి వుండవచ్చని అక్కడి స్థానిక ప్రజలు అంటున్నారు. అలాగే వరద ప్రవాహం కారణంగా పిల్లరు పిల్లరు కింద భాగంలో ఉన్న బెడ్ ఇతర నిర్మాణాలకు సంబంధించిన కాంక్రీట్ దెబ్బతినడంతో 20పియర్ తోపాటు దాని పక్కనున్న పిల్లర్లు కుంగి పోయే అవకాశం ఏర్పడింది.

**దృఢత్వంలో దవళేశ్వరం ఆనకట్ట**

1847లో సర్‌ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి 1852లో ధవళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేశారు. 130 ఏండ్ల వరకు ఏలాంటి చిన్న లోపాలు ఆ నిర్మాణంలో తలెత్తలేదు. ప్రకాశం బ్యారేజి 1954లో నిర్మించారు అది కూడా పెద్దగా సమస్యలు రాలేదు. కానీ ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్న మేడిగడ్డ కరిమింగి వెలగపండుగా మారింది.నిజామ్‌సాగర్ ప్రాజెక్టు 1923 మొదలు పెట్టి 1931లో పూర్తి చేసిన నిజామ్‌సాగర్ ప్రాజెక్టు డ్యామ్ నేటి సేప్టీ విషయంలో ఎవరికి అనుమానం లేదు. కాళేశ్వరం దిగువ ప్రజలు ఇపుడు దినదినగండం నూరేళ్ళు ఆయుష్షులా ప్రాణాలు అరచేతపెట్టుకొని బ్రతుకాల్సి వసుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

**మేడిగడ్డ కీలక దస్తావేజుల కోసం సిడబ్ల్యుసి డ్యామ్‌సేఫ్టీ అధికారులు పడిగాపులు**

మేడిగడ్డ ప్రాజెక్టు బ్యారేజి పిల్లరు కుంగుబాటుపై తెలంగాణ ప్రభుత్వం జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సరైన సమాచారం అందించడంలో మీనమేషాలు లెక్కించడం పలు అనుమానాలకు తావు ఇస్తున్నది. మేడిగడ్డ బ్యారేజి పరిశీలించి వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటిని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను ఆదేశించడంతో జాతీయ డ్యామ్ సేఫ్టీ బృందం చైర్మన్ అనిల్ జైన్ నాయకత్వంలో మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి సందర్శించింది.ఆరుగురు నిపుణులతో కూడిన కేంద్రకమిటి 20వ పిల్లర్ వద్ద పగుళ్ళకు గల కారణాలతో పాటు బ్యారేజ్ పటిష్ఠత, జరిగిన నష్టంపై కమిటీఅంచనావేసింది. ప్రాజెక్టుకు సంబందించిన 20 వేర్వేరు డాక్యుమెంట్లను జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కోరింది. వాటిలో మూడు దస్తావేజు పత్రాలు మాత్రమే ఇచ్చారు. మరో దస్తావేజు ప్రత్నాని పాక్షికంగానే తెలంగాణ ఇరిగేషన్ అదికారులు అందించారు. దస్తావేజు పత్రాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖతో కూడా దాపరికంగా వ్యవహరిస్తుండటంతో తీవ్రంగా హెచ్చరికలు జారీచేశారు. ఆదివారంలోగా దస్తావేజులు ఇవ్వాలని లేదంటే అవి లేవని భావిస్తామని తదుపరి తీవ్రచర్యలు చేపడుతామని రాతపూర్వకంగా హెచ్చరిస్తూ మెమో జారీ చేసింది.

**జాతీయ డ్యామ్‌సేఫ్టీ అథారిటీకి 15 అంశాలపై సమాచారం**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం లక్ష్మీబ్యారేజీకి సంబందించి 15 అంశాలపై సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వం అందించింది. ఈనెల 21న బ్యారేజి పియర్ కుంగడంతో ఎన్‌డిఎస్‌ఏ బృందం 20 అంశాలపై దస్తావేజులు కోరింది. మూడు అంశాలకు సంబంధించిన సమాచారం తెలంగాణ ప్రభుత్వం గతంలోనే ఇచ్చింది. మిగితావి ఇవ్వకపోడంతో ఈనెల 29లోగా ఇవ్వాలని గడువు పెట్టడంతో మరో 15దస్తావేజులు ఇప్పటి వరకు అందించారు.రాష్ట్ర డ్యాం భద్రతా సంస్థ మరో రెండు అంశాలను ఎన్‌డిఎస్‌ఏ కోరిన సమాచారాన్ని అందజేస్తుంది. కుంగిన పియర్స్ బ్లాక్‌ల సమాచారంన్ని మ్యాప్‌లు తదితర సమాచారాన్ని త్వరలో పంపేందుకు ఇంజనీర్లు కృషిచేస్తున్నారు.

**మేడిగడ్డ బ్యారేజ్‌కు ఏ నష్టంవాటిల్లినా ఖర్చంతా ఏజెన్సీదే**

మేడిగడ్డ బ్యారేజి నిర్మాణమైనాటి నుంచి భారీవరదను తట్టుకొని నిలిచింది. గత ఏడాది వచ్చిన అత్యధిక 29లక్షల కూసెక్కుల వరదలను బ్యారేజీ విజయవంతంగా ఎదుర్కొందని నిలిచిందని ఇరిగేషన్ అధికారులు అంటున్నారు. బ్యారేజికి ఏ నష్టం వాటిల్లినా ఖర్చు అంతా సంబందిత ఏజెన్సీ భరిస్తుందని తెలంగాణ ఇరిగేషన్ అధికారులు వివరించారు. బ్యారేజీకి ఎలాంటి నష్టం వాటిల్లినా రాష్ట్ర ఖజానాపై ఎలాంటి భారం ఉండదని చెప్పారు. ప్రజలకు సంబంధించి ఒక్కపైసా వృధా కాదని, సంబంధిత ఏజెన్సీ వ్యయాన్ని భరించి పునరుద్దరిస్తుందని అధికారులు తెలిపారు. గతంలో పంపులు మునిగినప్పుడు ఒక్కపైసా భారం పడకుండా ఏజెన్సీనే పూర్తి చేసిందన్నారు. ఇప్పుడు కాళేశ్వరం చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందుతున్నాయని తెలిపారు.

# రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద 144 సెక్షన్

## నవంబర్ 3 నుంచి 15వ తేదీ వరకు అమలు: కొత్వాల్ సందీప్ శాండిల్య ఆదేశాలు జారీ

**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** జంట నగరాలలోని 15 అసెంబ్లీ నియోజికవర్గాలకు సంబంధించి నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికల కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద నవంబర్ మూడవ తేదీ నుంచి 15వ తేదీ వరకు 144 సెక్షన్ విధిస్తూ సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ 144 సెక్షన్ ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు అమల్లో వుంటుంది. ఈ ఎన్నికల కోసం నవంబర్ మూడవ తేదీన నోటిఫికేషన్ రానుండగా నామినేషన్ల స్వీకరణకు పదవ తేదీ ఆఖరురోజు కాగా నామినేషన్ల ఉపసంహారణకు 15వ తేదీ వరకు చివరి రోజు. ఈ నేపథ్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ముషీరాబాద్ తహసీల్‌దార్ కార్యాలయం కేంద్రంగా వున్న ముషీరాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, మలక్‌పేట్ బల్దియా సర్కిల్ 6 కార్యాలయం కేంద్రంగా వున్న మలక్‌పేట్ నియోజకవర్గంరిటర్నింగ్ కార్యాలయం, అంబర్‌పేట్‌లోగల అంబర్‌పేట్ తహసీల్‌దార్ కార్యాలయం కేంద్రంగా వున్న అంబర్‌పేట్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, ఖైరతాబాద్‌లోని బల్దియా జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటైన ఖైరతాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, బంజారాహిల్స్‌లోని షేక్‌పేట్ తహసీల్‌దార్ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటైన జూబ్లీహిల్స్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, బేగంపేట్‌లోని బల్దియా జోనల్ కార్యాలయంలో ఏర్పాటైన సనత్‌నగర్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, విజయనగర్ కాలనిలో గల ఆసిఫ్ నగర్ తహసీల్‌దార్ కార్యాలయంలో ఏర్పాటైన నాంపల్లి నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, గోల్కొండలోని గోల్కొండ తహసీల్‌దార్ కార్యాల యంలో ఏర్పాటైన కార్వాన్ నియోజకవర్గం రిటర్నింగ్ కా ర్యాలయం, అబిడ్స్‌లోని బల్దియా కార్యాలయంలో ఏర్పాటైన గోషామహల్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, మొగల్‌పురా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏర్పాటైన చార్మినార్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, బండ్లగూడలో గల తహసీల్‌దార్ కార్యాలయంలో ఏర్పాటైన చాంద్రాయణగుట్ట నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, చంపాపేట్‌లోని సైదా బాద్ తహసీల్‌దార్ కార్యాలయంలో ఏర్పా టైన యాకూత్‌పురా నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాల యం, బహదూర్‌పురాలోని తహసీల్‌దార్ కార్యాలయంలో ఏర్పాటైన బహదూర్‌పురా నియో జకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, మారెడ్‌పల్లి లోని బల్దియా జోనల్ కార్యాలయంలో ఏర్పాటైన సికింద్రాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటైన సికింద్రాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. దీంతో వంద మీటర్ల పరిధిలో ఐదు గురికి మించి గుమిగుడేందుకు వీలుండదు.

# బిఆర్‌ఎస్‌తో అమీతుమీ తేల్చుకొంటాం



సోమవారం మీడియాతో ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్**


**43మంది అభ్యర్థులతో బిఎస్పీ రెండవ జాబితా విడుదల**

**ప్రకటించిన మొత్తం 63మంది అభ్యర్థుల్లో ఒసి 3; బిసి 26; ఎస్సీ 21; ఎస్టీ 11; మైనార్టీ 2**


**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 30 ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభకు నవంబరు 30 జరిగే ఎన్నికల సమరాంగణంలో బిఆర్‌ఎస్‌తో అమీతుమీ తేల్చుకొంటామని బహుజన సమాజ్ పార్టీ బిఎస్పీ నేడు పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 43మంది అభ్యర్థులతో పార్టీ రెండవ జాబితాను విడుదలచేసి ప్రసంగిస్తూ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ నెల 3న 20మందితో విడుదల చేసిన జాబితాతో కలిసి ఇప్పటివరకు ప్రకటించిన 63మంది అభ్యర్థుల్లో ఓసిలు 3, బీసిలు 26, ఎస్సీలు 21, ఎస్టీలు, 11 మైనార్టీలు 2 ఉన్నారని ఆయన వివరించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఓట్లకోసం ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒక బిసి ప్రధానమంత్రిగా ఉన్నా దేశంలో బీసి కులగణన చేపట్టకపోవడం, బీసి కులానికి చెందిన బండి సంజయ్ పార్టీకి అధ్యక్షుడుగా ఉంటే ఓర్వలేని బిజెపి బీసిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేస్తామనడం విడ్డూరంగా ఉం దని, అమిత్‌షా వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కెసిఆర్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి లక్షకోట్లు అప్పుతెచ్చి కాళేశ్వరం కట్టారన్న ఆర్‌ఎస్ మేడిగడ్డ బ్యారేజీ నిర్మించిన నాలుగేళ్లకే కుంగిపోవడానికి ఇంజనీర్లా లేక కెసిఆర్ బినామీ కాంట్రాక్టర్లా అని ప్రశ్నించారు. అధికారం అడ్డుపెట్టుకొని కల్వకుంట్ల కుటుంబం వేలకోట్ల ప్రజాధనాన్ని కొల్లకొట్టిందని, ఎన్నికల్లో కెసిఆర్ దోపిడీ పాలనకు చరమగీతం పాడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రెండవ విడత అభ్యర్థుల వివరాలను తెలియజేస్తూ బెల్లంపల్లి ఎస్సీ జాడి నర్సయ్య, మంచిర్యాల తోట శ్రీనివాస్, ఆసిఫాబాద్ ఎస్టీ కనక ప్రభాకర్; బోథ్ ఎస్టీ మెస్రాం జంగుబాపు, కామారెడ్డి ఉడ తావర్ సురేష్‌గౌడ్, కోరుట్ల నిశాంత్ కార్తీకేయగౌడ్; జగిత్యాల బల్కం మల్లేష్‌యాదవ్, రామగుండం అంబటి నరేష్ యాదవ్, సిరిసిల్ల పిట్టల భూమేష్ ముదిరాజ్, హుజూరాబాద్ పల్లె ప్రశాంత్‌గౌడ్; దుబ్బా క సల్కం మల్లేష్ యాదవ్, ఉప్పల్ సుంకరనరేష్, రాజేం ద్ర నగర్ ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, చేవెళ్ల ఎస్సీ తొండుపల్లి రాజా, పరిగి యం కెపల్లి ఆనంద్, మలక్‌పేట అల్లగోల రమేష్, నాంపల్లి మౌలానా షఫీ మసూదీ, చాంద్రాయణగుట్ట మూల రామ్‌చరణ్‌దాస్, కొడంగల్ కురువ నర్మద కిష్టప్ప, మహబూబ్‌నగర్ బోయ స్వప్నశ్రీనివాసులు, దేవరకద్ర బసిరెడ్డి సంతోష్‌రెడ్డి;మక్తల్ వర్కటన్ జగన్నాథరెడ్డి; అచ్చంపేట ఎస్సీ మోత్కూరు నాగార్జున; కల్వకుర్తి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్; షాద్‌నగర్ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, కొల్లాపూర్ గగనంశేఖరయ్య; హుజూర్‌నగర్ రాపోలుఆనంద్; మునుగోడు ఆందోజు శంకరాచారి; మన్సూర్ స్టేషన్ ఎస్సీ తాళ్లపల్లి వెంకటస్వామి; పాలకుర్తి సింగారం రవీంద్రగుప్త; డోర్నకల్ ఎస్టీ గుగులోత్ పార్వతీనాయక్, నర్సంపేట్ డా. గుండాల మధన్ కుమార్, వరంగల్ ఈస్ట్ చిత్రపు పుష్పితల య్య(ట్రాన్స్‌జెండర్), వర్ధన్నపేట ఎస్సీ డా. వడ్డేపల్లి విజయ్‌కుమార్; ములుగు ఎస్టీ భూక్యాజం పన్న నాయక్; పినపాక ఎస్టీ వజ్జ శ్యామ్; మధిర ఎస్సీ చెరుకుపల్లి శారద, అశ్వారావుపేట ఎస్టీ మడకం ప్రసాద్;భద్రాచలం ఎస్టీ ఇర్పారవి; ఇబ్రహీంపట్నం గొరిగె మల్లేష్ యాదవ్; మహబూబాబాద్ గుగులోత్ శంకర్‌నాయక్; శేరిలింగంపల్లి ఒంగూరి శ్రీనివాస్ యాదవ్, వేములవాడ గోలిమోహన్ ఉన్నారన్నారు.



పుష్పితలయ్య







వార్త

చనిపోయినవారు జీవించి ఉన్నవారికి మార్గదర్శకులు.

-జాన్ హెన్రీ

# ఏదీ ప్రయాణీకుల భద్రత?

భారత రైల్వేలో మరో విషాదకర సంఘటన చోటు చేసుకున్నది. మొన్న జూన్‌లో ఒడిశాలోని బాలేశ్వర్‌జిల్లాలో సూపర్ ఫాస్ట్ రైళ్లు, గూడ్స్ బండి వెంటవెంటనే ఢీకొనిదాదాపు మూడువందల మంది ప్రాణాలు బలిగొన్న సంఘటన మరువకముందే ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో అదేతరహా దురదృష్టకర సంఘటన చోటు చేసుకున్నది. బాలేశ్వర్‌లో సిగ్నల్‌లోపం కారణంగా జరిగినట్లే ఇప్పుడు కూడా అదే తరహాలో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తుండడంతో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈప్రమాదంలో ఇప్పటివరకు పదిహేను మంది మరణించగా, క్షతగాత్రులైన మరోవంద మందిని వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఇరవై మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కుంటకాపల్లి ఆలమండ మధ్య ఆదివారం రాత్రి ఏడుగంటల సమయంలో ట్రాక్‌పైఉన్న రైలును వెనుకనుంచి మరో రైలుఢీకొన్న సంఘటనలో మూడు బోగీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. విశాఖపట్నం నుంచి విజయనగరంవైపు బయలుదేరిన పలాసా రైలును వెనుక నుంచి కొద్ది నిముషాల తేడాలో వచ్చిన విశాఖపట్నం రాయగడ్ రైలు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అక్కడే మరొక ట్రాక్‌పై ఉన్న గూడ్స్ రైలు బోగీలపైకి ప్రయాణికులు ఉన్న బోగీలు దూసుకుపోయాయి. పలాసా రైలులో వెనుక బోగీ ఆనుకొని ఉన్న గార్డు, రాయగడ్ ఇంజన్‌లో ఉన్న డ్రైవర్ ఇద్దరు మృతిచెందారు. విశాఖ నుంచి సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో బయలుదేరింది. కొన్ని నిముషాల తేడాలో అదే ట్రాక్‌పై రాయ్‌గడ్ ప్యాసింజర్ కూడా బయలుదేరింది. రెండు రైళ్లను ఒకే ట్రాక్‌లో ఎలా పంపించారనే ప్రశ్న ఉదయిస్తున్నది. ఇది మానవలోపమా? సాంకేతికంగా ఏమైన సమస్య ఏర్పడిందా అన్న విషయంలో దర్యాప్తు జరుగుతున్నది. ప్రతిష్టాకరమైన భారత రైల్వేల్లో ఇటీవల ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న 7325 స్టేషన్లలో 22వేలకుపైగా రైళ్లు దాదాపు రెండుకోట్ల నలభై లక్షల మంది ప్రయాణికులను వారి వారి గమ్యాలకు చేరుస్తున్నాయి. ప్రపంచంలోనే అమెరికా, రష్యా, చైనాల తర్వాత ఇండియాదే అతిపెద్ద రైల్వే వ్యవస్థగా చెప్పొచ్చు. అయితే ఆధునీకరణ విషయంలో మాత్రం భారత రైల్వేలు ఎంతో వెనుకబడి ఉన్నాయి. ప్రయాణీకుల భద్రతకు అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నట్లు వినిపిస్తున్నాయి. భద్రతవిభాగానికి చెందిన దాదాపు లక్షాడెబ్బైవేల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వాటిని భర్తీ చేసేందుకు రైల్వేశాఖ మీనమేషాలు లెక్కపెడుతున్నది. ఇవికాకుండా మరో లక్షకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైలుమార్గాల ఆధునీకరణకు నిధులు అవసరం మేరకు కేటాయించడం లేదని కాగ్ నివేదిక కూడా వెల్లడిస్తున్నది. అంతేకాదు మరమ్మతులకు కేటాయించిన నిధులు కూడా పూర్తిగా వినియోగం కావడం లేదు. ఏది ఏమైనా ప్రయాణీకుల భద్రతపైతగినంత శ్రద్ధాశక్తులు చూపడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. గతపదేళ్లలో రైల్వేల్లో జరిగిన ప్రమాదాల్లో రెండున్నర లక్షల మంది అసువులు బాసినట్టు జాతీయ నేర గణాంకాల సంస్థ లెక్కలు చెబుతున్నాయి. ప్రణాళికాబద్ధంగా రైల్వే లైన్ల నిర్వహణ, కొత్త లైన్ల నిర్మాణం, గేజ్ మార్పిడి తదితర కార్యక్రమాల్లో ఏమాత్రం శ్రద్ధచూపడం లేదని పార్లమెంటరీ స్థాయీ సంఘంకూడా గతంలో ఎలుగెత్తి చూపింది. సమయపాలనలో కొంతవరకు మెరుగైనా కానీ లక్ష్యానికి ఎంతోదూరంలో ఉన్నాయి. ఇక ఆధునీకరణ విషయంలో పరిశీలిస్తే ఎంతో వెనుకబడి ఉంది. చైనా, జపాన్ లాంటి దేశాలు ప్రయాణభద్రత సమయపాలనతోపాటు గంటకు మూడువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకుపోయే బులెట్ రైళ్లను ప్రవేశపెట్టడమేకాక ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి మూడువందల మీటర్ల దూరంలో నిలిపివేయగల సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్తుతుంటే మన రైల్వేలు మాత్రం దరిదాపులకు కూడా వెళ్లలేకపోతున్నాయి. ఇక భారత్‌లో వందేభారత్ రైలు ప్రవేశపెట్టినా వాటి వేగానికి తగ్గట్టుగా ట్రాక్‌ల ఆధునీకరణ ఏమేరకు జరిగిందనేది రైల్వే అధికారులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఇప్పుడు జరిగిన ప్రమాదానికి కారకులెవరో, కారకులెవరో దర్యాప్తు పూర్తయితే తప్ప వెలుగు చూసే అవకాశంలేదు. కానీ మళ్లీ ఇదే తరహాలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోలేని నిస్సహాయక పరిస్థితి. రైలు పట్టాలు తప్పి ఢీకొని, తదితర ప్రమాదాల్లో ఎందరివో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరెందరో క్షతగాత్రులు కాగా అందులో కొందరు శాశ్వత వికలాంగులవుతున్నారు. అయితే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన, క్షతగాత్రులైనవారి సంబంధికులకు ఇచ్చే పరిహారాన్ని పదింతలు పెంచినట్లు రైల్వేబోర్డు ఇటీవల ప్రకటించింది. రైళ్లలో కాపలాదారులుగా ఉన్న లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మాత్రం ఇక నుంచి ఐదులక్షల రూపాయల పరిహారం ఇస్తారు. కాపలాదారులు లేని లెవల్‌క్రాసింగ్ గేట్ల వద్ద జరిగే ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించేది లేదని రైల్వేబోర్డు పట్టుబట్టడం అభ్యంతరకరమే. కాపలాదారులను నియమించకుండా పరిహారం కూడా ఇచ్చేదిలేదని చెప్పడం ఏమాత్రం సమంజసంకాదు. నష్టపరిహారం ఎంత చెల్లించినా ఆప్తులను కోల్పోయిన ఆ కుటుంబాల వేదనను తీర్చలేరు. పరిహారం కాదు కావలసింది క్షేమంగా గమ్యస్థానాన్ని చేర్చాలి. భద్రత ముఖ్యమనే విషయాన్ని విస్మరించకూడదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థమవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్.గ్లాసో

## ప్రజావాక్కు



### వన్యమృగాల సంరక్షణ చేపట్టాలి

మానవుడు వేగంగా అభివృద్ధి సాధించాలన్న తపనతో ప్రకృతిని నాశనం చేస్తున్నాడు. తనతోపాటు భూమిపై నివసించే ప్రాణాలకు హాని తలపెడుతున్నాడు. పర్యావరణం దెబ్బతింటుండడంతో చిక్కుల్లో పడుతున్నాడు. వన్యమృగ సంరక్షణకు మానవజాతి దీక్షబూనాలి. వాటిని ఇష్టం వచ్చినట్లుగా పట్టుకోకూడదు. చంపకూడదు. తమ స్వార్థానికి బలిచేయరాదు. తను విలాసవంతంగా జీవించడానికి అడవులను నరికి వేస్తున్నాడు. దీంతో ఆవాసాలను కోల్పోయి కృత్రిమ స్థావరాల్లో జీవించలేక వన్యప్రాణులుఅంతరించిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అరుదుగా ఉండే పక్షుల, జంతువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. చాలా జాతులు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయని వన్యప్రాణి సంరక్షణ నిపుణులు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. కావున వన్యమృగ సంరక్షణకు మానవజాతి ప్రతినబూనాల్సిన సమయం ఆసన్నమైంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడంవల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలా వరకు తగ్గిపోయాయి. ప్రభుత్వం గతేడాది పత్తికి క్వింటాలుకు 7020 రూపాయలను నిర్ణయించింది. ప్రస్తుతం పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈమద్దతుధరలు ఏమాత్రం రైతులకు సరిపోవడం లేదు. వ్యవసాయానికి అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల రేట్లు ఒక సంవత్సరకాలంలో కనీసం రెండుసార్లు అయినా పెరుగుతున్నాయి. ఇలా పెంచిన ధరలకు అనుగుణంగానైనా కంపెనీలు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందించడం లేదు. కావునా ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కలోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచాలి.

-కూరపాటి శ్రీనివాస్, కొండాపూర్, జనగామ జిల్లా

### పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతినిజాయితీ సేవాగుణం గలపేదవారికే తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అందరికి అవకాశాలు కల్పించే ఒక జాతీయపార్టీ గతంలో ఒక నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది..

- ఎం.రామారావు, నెల్లూరుజిల్లా

### ఉల్లిపాయ ధరకు రెక్కలు!

ఉల్లిచేసే మేలు తల్లికూడా చేయదనిసామెత. ప్రతి వంటల్లోనూ ఉల్లి ఉండాల్సిందే. ఆరోగ్యపరంగా ఉల్లి చేసేమేలు తక్కువేం కాదు. ఉల్లి ధర అంతకంతకు పెరిగి కొండెక్కి కూర్చుంది. సామాన్యులకు కంటనీరు రప్పిస్తోంది. క్రమేపీ పెరుగుతున్న ఉల్లి ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఉల్లిసాగు తగ్గడం, పంట దెబ్బతినడం తదితర కారణాలతో ఉల్లి ధరకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో ధర ఏకంగా రూ. 70వరకు పలుకుతోంది. రెండునెలల క్రితం టమోటా కిలో ధర రూ. 200 పలికిన విషయం తెలిసిందే. ఇటీవల కొంత మేర తగ్గినా ప్రస్తుతం వీటి ధర కూడా రూ. 40 పలుకుతుంది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెరుగుతున్న ధరలు చూసి వినియోగదారులు మరింత ఆందోళన చెందుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టాటూ కల్చర్‌తో కేన్సర్

ఈ మధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమే కాదు. నేటి యువత దానిని వెలంవెర్రిలా ఆరాధించడం మరీ శృతిమించిపోయిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒకప్పుడు కేవలం సూదితోపొడిచే పచ్చబొట్టు చాలా ప్రత్యేకంగా ఉండేది. అయితే అది ఆరోగ్యాని కంటే సంప్రదాయానికి ప్రతీకగా కొనసాగింది. ఇప్పుడు అదే పచ్చబొట్టు ఫ్యాషన్‌గా రూపాంతరం చెంది అదినేటి యువతకు ఒక వ్యసనంగా మారిపోయింది. ముఖ్యంగా పూర్వం కలపబూడిదతో, నూనె, పసుపు కాల్చిన మసితో మూలికలను జోడించి పూర్వం పచ్చబొట్టు సిరాను తయారు చేసేవారు. కానీ నేడు వేసే టాటూలలో రకరకాల ఫిగ్మెంట్స్‌తో తయారైన కెమికల్ ఇంకును వాడుతున్నారు. ఏది ఎంత మోతాదులో వాడుతున్నారు అనే దానికి సరైన తూకం సైతం లేదు. టాటూల కోసం ఉపయోగించే ఇంకుల్లో కేన్సర్ కారకం ఉందని అమెరికా నిపుణుల పరిశోధనల్లో తేలింది.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### శుభోదయం! ఆంధ్రులకు నవోదయం!!

ఆంధ్రరాష్ట్రం తెలంగాణ నుండి విడిపోయిన తరువాత అనేక కఠిన పరీక్షలకు గురికావాల్సివచ్చింది. రాష్ట్రం అనేక విధాలుగా ఎంతో నష్టపోయింది. ఇన్ని సమస్యలు తలెత్తలేదు. ఆ సమస్యలను సవాలుగా ఎదుర్కొనడానికి ఎంతో ధైర్యం, నిగ్రహం అవసరమయ్యాయి. ఇంతటి కఠిన పరీక్షలకు గురైనప్పటికీ ఆంధ్రులు తమ తెలివితేటలు ప్రదర్శించి, కష్టాల నుండి గట్టెక్కగలిగారు. దెబ్బతినప్పటికీ తట్టుకోగలిగి మళ్లీపూర్వపు వైభవం పొందగలగడం సంతోషమైన విషయం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హామీలపై ప్రజలు ఎవరిని నమ్మాలి?

దేశానికి స్వాతంత్య్రం వచ్చిన నాటి నుండి ప్రజాపాలకులను నమ్మి జాతి పురోభివృద్ధి కోసం నమ్మకం పునాదుల మీద పార్టీ నాయకులకు ఓట్లు వేస్తూనే ఉన్నారు. ఓట్లు పడి అధికారం చేతికి వచ్చాక హామీలు, మేనిఫెస్టోలు అమలు చేయని ఫలితంగానే దేశంలో, రాష్ట్రాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వేచ్ఛలో అసమానతల అగాధం పెరిగిపోతుంది. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో ఉండిపోయింది. ప్రతిసారి ఎన్నికల ముందు ఇదే తంతు కొనసాగుతుంది. ఆ తర్వాత 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా ప్రజానీకం పరిస్థితులున్నాయి.



మేకిరి దామోదర్

మనదేశంలో తెలంగాణ రాష్ట్రంతోపాటు ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలై వివిధ రాష్ట్రాల ఎన్నికల తేదీల ప్రకటనతో పాటు కోడ్ అమల్లోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 30న ఎన్నికలు, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడించనున్నది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలు, మేనిఫెస్టోలు వెల్లడిస్తున్నారు. పార్టీ(నాయకు)లు ఒకరిని మించి ఇంకొకరు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి మేనిఫెస్టోలో ఆశలు రేపే హామీల జోరు కొనసాగుతుంది. మా పథకాలను మీరు కాపి కొట్టారని! కాదు మీరే కాపీ కొట్టారని మాటలజోరుతో వేడిని పెంచుతున్నారు. నేటి తాజా రాజకీయ పరిస్థితులు చూస్తుంటే ఈపార్టీ ఆపార్టీ అని తేడా లేకుండా పార్టీ (నాయకు)లు కప్పదాట్లను, జంప్ జిలానీలను ప్రోత్సహిస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలు, వాగ్దానాలను, ఇచ్చిన మాటలను తుంగలో తొక్కేసి రాత్రికిరాత్రే పార్టీ (కండువా)లు మార్చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను నిరోధించడానికి ఎన్నిచట్టాలు చేసినాలాభం లేకుండాపోతుంది. రాజకీయాల్లో నైతిక విలువలు కనుచూపుమేరలో కానరావడం లేదు. ప్రజాస్వామ్య విలువలు అడుగంటిపోతున్నాయి. సీటుకు నోటు, ఓటుకు నోటు, తాయిలాలు, ఉచితాల హామీలతో ఓటర్లను తమ ఖాతాలో వేసుకోవడానికి పడరానిపాట్లు పడుతున్నారు. మీరు చేసింది శూన్యం! కాదు మీరేం చేశారని విమర్శలు, ప్రతి విమర్శలతో వారిని బంగాళాఖాతంలో కలపండి అంటే? కాదు వారిని పాతాళంలోకి నెట్టేయండనే మాటలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాల్లో అన్నిపార్టీలు 'ఆ తాను ముక్కలే' అన్నట్లు పోటీ పడుతున్నాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పార్టీ (నాయకు)లు సభలు, సమావేశాలతో దూకుడుగా ప్రచార వేగాన్ని పెంచుకుంటూ దూసుకుపోతున్నారు. ఎవరిని నమ్మాలో తెలియక ప్రజలను కన్ఫ్యూజన్లోకి నెట్టేసే మైండ్ గేమ్ (మానసిక క్రీడ) మొదలైంది. అన్నిపార్టీల నాయకులు 'ఓటు బలమైన ఆయుధం' మీ స్థితిగతులను రాష్ట్ర, దేశ పరిస్థితులను మార్చే ఓటును ఆగం కాకుండా ఆలోచించి, మీకు మేలు చేసేవారికి ఓటు వేయండి అనే ఓటు నీతులు మొదలుపెట్టారు. ఎవరిని నమ్మాలో! ఎవరిని నమ్మకూడదో అర్థంకాని అయోమయ స్థితిని సృష్టిస్తున్నారు నాయకులు, పార్టీలు. 'ప్రజల నమ్మకం అమ్మడైపోవడంతో' మీ కోసమే పార్టీలు ఫిరాయిస్తున్నామని అభివృద్ధి బోధనలతో ప్రజలను నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన నాటి నుండి ప్రజాపాలకులను నమ్మి జాతి పురోభివృద్ధి కోసం నమ్మకం పునాదుల మీద పార్టీ నాయకులకు ఓట్లు వేస్తూనే ఉన్నారు. ఓట్లు పడి అధికారం చేతికి వచ్చాక హామీలు, మేనిఫెస్టోలు అమలు చేయని ఫలితంగానే దేశంలో, రాష్ట్రాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వేచ్ఛలో అసమానతల అగాధం పెరిగిపోతుంది. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో ఉండిపోయింది. ప్రతిసారి ఎన్నికల ముందు ఇదే తంతు కొనసాగుతుంది. ఆ తర్వాత 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా ప్రజానీకం పరిస్థితులున్నాయి. మన రాష్ట్రంలో ఎన్నికలవేళ ప్రజల నాడీని అంచనా వేయడం పేరుతో పోల్ సర్వే సంస్థలు హడావుడి చేస్తున్నాయి. ఇలా ఎన్నికల ముందు నుండే వందలాది సర్వే సంస్థలు ఫీల్డ్ స్టడీ మొదలెట్టాయి. ఈఎన్నికల్లో విజయ అవకాశాలు ఎలా? ఏ మేరకు ఉన్నాయని అన్ని పార్టీలు సొంత సర్వే సంస్థలచే సర్వే చేయించుకుంటున్నాయి. వాటి ఆధారంగానే వ్యూహాలు రచించాయి. వివిధ టెలివిజన్ ఛానల్స్, వార్తాపత్రికలు సొంతంగా లేదా సర్వే సంస్థల ద్వారా చేయిస్తున్నాయి. వీటిని ఒపీనియన్ పోల్స్ అంటారు. వీటి ఆధారంగా చర్చాగోష్ఠులను నిర్వహిస్తున్నారు. వీటిలో వైరివర్గాలు గొడవలు పడుతున్నతీరును చూస్తున్నాం. ఈ సంస్థలే పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తాయి. ఏపార్టీకి



ఎంత శాతం ఓట్లో, ఎన్ని సీట్లో జోస్యం చెప్తాయి. వాస్తవానికి ఈ సర్వేల విశ్వసనీయతలో అనుమానాలున్నాయి. ఖచ్చితమైన అంచనాలు నిరూపించబడలేదు. ఒపీనియన్, ఎగ్జిట్‌పోల్స్ సర్వే అంచనాలకు వాస్తవ ఫలితాలకు మధ్య తేడాలే కనిపించాయి. కొన్నిసార్లు అయితే చాలా భిన్నంగా కూడా వచ్చాయి. ఇలాంటి వేళ కనీసం తప్పుడు అంచనాలను ప్రజలపై రుద్దినందుకుగాను క్షమాపణకూడా కోరలేదు. కొన్నిదేశాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో సర్వేలు నిర్వహిస్తున్నారు. అలానే చేస్తున్నట్లు సర్వేసు సంస్థలు చెప్పినప్పటికీ మనదేశంలో అనేక వైవిధ్యాలు, వైరుధ్యాలు, భిన్నత్వంలో ఏకత్వం, జీవనశైలిలో, ఆహార అలవాట్లలో, భాష, అవసరాలు, అనేక సమస్యల వంటివి ప్రతి 60నుంచి 70 కిలోమీటర్ల దూరానికి మారుతుంటాయి. ఇలాంటి స్థితిలో కొన్ని నియోజకవర్గాల్లోనో, కొద్దిమంది అభిప్రాయాలను సేకరించి ఓ నిర్ధారణకు రావడంచాలా కష్టం. అందువల్లే ఖచ్చితత్వం లోపిస్తుంది. ఈ విషయం సర్వే సంస్థలకు తెలిసినా ఒప్పుకోరు. దీని వెనుక అనేక అపోహలు, ఆర్థిక లావాదేవీలు ఉంటున్నాయని తెలుస్తుంది. ఈ సంస్థలను ఎన్నికల సర్వేలపేరిట ప్రజలను నమ్మించేందుకే పార్టీలు, నాయకులు ఉపయోగించుకుంటున్నాయన్న అనుమానాలు సందేహాలు ఉన్నాయి. పార్టీలు ప్రజల్లో ఈ సర్వేల కన్ఫ్యూజన్ సృష్టిస్తున్నారు. వీటి మెథడాలజీ, శాస్త్రీయతపై సందేహాలున్నాయి. షెడ్యూల్ విడుదల అయ్యేంత వరకే ఈ సర్వేలు హల్చల్ చేస్తాయి. ఆ తర్వాత నిషేధించబడతాయి. ఆ తర్వాత ఎన్నికల అనంతరం ఫలితాలకు ముందు ఎగ్జిట్‌పోల్స్ ప్రకటిస్తారు. వాటిలోనూ అంచనాలు తారుమారే అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఆధునిక టెక్నాలజీ కాలంలో సోషల్‌మీడియా వేదికగా ప్రచారం జోరందుకుంటున్నది. దేశంలోనే ఎక్కువ మొబైల్ ఫోన్లు వినియోగించే రాష్ట్రాల్లో తెలంగాణ 9వస్థానంలో ఉంది. అందుకే రాజకీయ ప్రచారంలో సామాజిక మాధ్యమాల పాత్ర కీలకంగా మారింది. అన్ని పార్టీలు సోషల్ మీడియా విభాగాలను ఏర్పాటు చేసుకోగా, ఇప్పుడు వార్ రూమ్లను రంగంలోకి దింపాయి. ఓటర్ నాడీని పట్టుకొని వారి మనసును సాంకేతిక తంత్రంతో మార్చడమే వాటి పని. తమ అభ్యర్థుల గెలుపుతో పాటే, ప్రత్యర్థి స్థైర్యాన్ని దెబ్బతీయడమేవాటి లక్ష్యం. ఆ మేరకు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని ఓటర్ల చెంతకు తీసుకెళ్లడం వార్ రూమ్ల ఏర్పాటు లక్ష్యం. అన్నిపార్టీ భావజాలాలను, ప్రత్యర్థి బలహీనతలను ప్రజల మనసుల్లోకి చొప్పించే వ్యూహాలను సిద్ధం చేస్తాయి. స్వల్ప నిడివితో ఉండే వీడియోలు, పంచులతో ఉండే చిత్రాలను సిద్ధం చేసి నిత్యం సామాజికమాధ్యమాల్లో వదులుతుంటాయి. ఈ వార్ రూమ్ బృందంలో 10 నుంచి 15 మంది సభ్యులు ఉంటారు. ఈఒప్పందం ప్యాకేజీ కోట్లలోనే ఉంటుందనితెలుస్తోంది. ప్రజల్లో నానుతున్న అంశమే వారు రూమ్‌ల ప్రధాన ఆయుధం. ఎక్కడైనా ఒక నాయకుడికి సంబంధించిన లోపం వెలుగు చూస్తే సినిమాల్లో దానికి సంబంధించిన సన్నివేశాలు వ్యంగ్యమైన వ్యాఖ్యలు జతచేసి దృశ్యం ఇవ్వడం, అలాంటి వాటిని స్మార్ట్‌ఫోన్లు వినియోగించి ఓటర్లకు అనుసంధానం చేయడం వీరి ప్రధాన విధుల్లో ఒకటి. సామాజిక మాధ్యమ బృందాలు ఏర్పాటుచేసి వార్‌రూంలో రూపొందించే అంశాలు వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లలో పోస్టు చేస్తుంటారు. ఇలా వార్ రూమ్లో పార్టీల బలాలు, లోపాలను అస్త్రాలుగా ఉపయోగించి ప్రచారానికి తెర చాటు యుద్ధం కొనసాగిస్తున్నారు. ఇలాఎన్నికల గోదాలో ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి రాజకీయపార్టీలు, భావోద్వేగప్రసంగాలు, విమర్శలు, రెచ్చగొట్టే మాటలతో ప్రజలను ప్రభావితం చేయడం జరుగుతుంది. మరోవైపు ఒపీనియన్, ఎగ్జిట్ పోల్స్ సామాజిక మాధ్యమాల ప్రచారంతో హల్చల్ చేస్తూ ప్రజలను కన్ఫ్యూజన్లో పడేస్తున్నారు. వీరు ఓట్లను పొందడం కోసం పడరాని పాట్లతో తిమ్మిని బమ్మిని చేస్తున్నారు. ఇలాంటివేళ ప్రజలు ఎవరిని నమ్మాలి! ఎవరిని నమ్మకూడదు? ఓటరు నమ్మకం అమ్మకవుతుందని, అభాసుపాలవుతుందనే ఆవేదన చెందుతున్నారు. మేనిఫెస్టోలు, హామీలు, నేతల ప్రమాణాలు నెరవేర్చకపోవడంతో ఆచరణలేని హామీలుగా మిగిలాయని రూఢీ అయిందంటున్నారు. ఇప్పటికైనా పార్టీ(నాయకు)లు ప్రజల ఆకాంక్షలమేరకు పాలిస్తామని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం నేతల స్వార్థంకోసం కాదు. ప్రజల సమ్మిళిత అభివృద్ధి కోసమేనని గ్రహించి నడుచుకోవాలి. చేసిన ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి. రాజకీయాల్లో నైతిక విలువలు నిలబెట్టుకోవాలి. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయరాదు. ప్రజల పవిత్రమైన ఓటును అంగడి సరుకు చేయబోమనే హామీ ఇవ్వాలి. ప్రశ్నించే స్వేచ్ఛను పరిరక్షిస్తామని, ఆచరణాత్మక హామీలతోఓటర్లను ప్రసన్నం చేసుకోండి. శంకించవలసింది ఓటర్లను కాదు. ముమ్మాటికి రాజకీయ పార్టీలనే. ఆత్మవిమర్శ చేసుకొని చిత్తశుద్ధితో జాతి సంపదను పౌరులకు సమంగా పంచుతామని, పౌరస్వేచ్ఛను కాపాడుతామని ఓట్లను వినమ్రంగా అర్థించండి. ప్రజాచైతన్యానికి పరీక్షాకాలమే. అయినాతగ్గేదేలేదంటూ, ఓటర్ల సమస్యలు పరిష్కారం చేసే వారికి స్వేచ్ఛగా ఓటేయండి. ఇదిఓటరు చైతన్యమని నిరూపించండి. ●

# పర్యావరణ పరిరక్షణలో మహిళల పాత్ర

డాక్టర్ పి.ఎస్.చారి

పర్యావరణ నిర్వహణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారు. 2022లో ప్రపంచంలోని స్త్రీ జనాభా 49.7 శాతం. ప్రపంచ బ్యాంక్ అభివృద్ధి సూచికల సేకరణ ప్రకారం భారతదేశంలో 2022లో స్త్రీలు 48.41 శాతంగా నివేదించారు. ప్రకృతి రక్షణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ భూములను నిర్వహించడం, పర్యావరణ భవిష్యత్తును సంరక్షించడం వంటి వాటికి ఎక్కువప్రాధాన్యత ఇస్తారు. పర్యావరణంలో మహిళలకు వాటా ఉందని పునరావృతమయ్యే అధ్యయనాలు చూపిస్తున్నాయి. ఈ వాటా వారు సహజ వనరులపై శ్రద్ధ వహించే స్థాయిలో ప్రతిబింబిస్తుంది. అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో మహిళలు తరచుగా ఈ వనరులకు ప్రధాన సంరక్షకులుగా ఉంటారు. వారు తమ దైనందిన జీవితంలో ఈ వనరులను రక్షించుకుంటారు. వ్యవసాయ భూములను సాగు చేస్తారు. కుటుంబ సమాజ స్థాయిల్లో కూడా సహజ వనరులను నిర్వహించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీలో మహిళలు నీరు, ఇంధనం, ఆహారం కోసం వనరులు, అలాగే అడవులు వ్యవసాయ భూభాగాలను నిర్వహిస్తారు. మొక్కలు నాటడం, కలుపు తీయడం, పంట కోయడం వంటివి స్త్రీలు చేస్తూ జీవవైవిధ్యాన్ని కాపాడుతున్నారు. అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా, నీటి సంరక్షణలో భారతదేశంలోని మహిళలు ఎక్కువగా కనిపిస్తారు. బీజింగ్ చర్యల వేదిక స్థిరమైన పర్యావరణపరంగా మంచి వినియోగం, ఉత్పత్తి విధానాల అభివృద్ధిలో మహిళలు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించింది. సహజ వనరుల నిర్వహణకు సంబంధించిన విధానాలు, అంతర్జాతీయ సదస్సుల్లో మహిళలు అన్ని స్థాయిల్లో పర్యావరణ నిర్ణయాధికారంలో పాల్గొనవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సహజ వనరులు ప్రజల మనుగడ హక్కులపై సంఘర్షణల నుండి ఉద్భవిస్తున్న పర్యావరణ ఉద్యమాలు భారత ఉపఖండం వంటి ప్రాంతాలలో విస్తరిస్తున్నాయి. ఇక్కడ చాలా సహజ వనరులు ఇప్పటికే చాలా మంది ప్రజల ప్రాథమిక మనుగడ అవసరాలను తీర్చడానికి ఉపయోగించబడుతున్నాయి. పెరుగుతున్న పర్యావరణ అస్థిరత వాతావరణ మార్పుతో ముడిపడిఉంది. గత కొన్ని సంవత్సరాలలో పరిశోధకులు స్త్రీలు, పురుషులపై ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని డాక్యుమెంట్ చేయడం ప్రారంభించారు. ఉదాహరణకు ప్రకృతి విపత్తు సమయంలో స్త్రీల ఆర్థిక అభద్రత పురుషుల కంటే ఎక్కువగా పెరుగుతుంది. ఉపశమనం పునర్నిర్మాణ పనులతో వ్యవహరించేటప్పుడు మహిళలు తరచుగా లింగ, నిర్దిష్ట అడ్డంకులను ఎదుర్కొంటారు. స్త్రీల పనిభారం పురుషుల కంటే ఎక్కువగా పెరుగుతుంది. స్త్రీలు పురుషుల కంటే ఆర్థికనష్టాల నుండి చాలా నెమ్మదిగా కోలుకుంటారు. ఎందుకంటే వారి సామాజిక ఆర్థిక స్థితి తరచుగా విపత్తుల సమయంలో మరింత హాని కలిగిస్తుంది. అన్నిరంగాల్లో మహిళలు పాత్ర పోషించాలంటే కొన్ని చర్యలు చేపట్టాలి. వనరుల పరిరక్షణలో మహిళల పాత్రలను అర్థం చేసుకోవడం, మద్దతు ఇవ్వడం, విపత్తులలో మహిళల పనిని కనిపించేలా చేయడం, మహిళలపై హింసను తగ్గించడం, రాజకీయ భాగస్వామ్యం పెంచడం వంటి చర్యలు చేపట్టాలి. ●

# అమాయకులే సర్వత్రా సమిధలా?

బి.లలితానంద ప్రసాద్

సత్యమే ఏ యుద్ధంలోనైనా తొలి బలిపశువు. ప్రతిదాడిలో కారణం స్పష్టం. గతం, చరిత్ర లేకుండా వర్తమానం ఉండదు. దాడికి కూడా కారణాలుంటాయి. అవి కొందరికి అవసరం లేదు. రెండింటిలో ఏదో ఒకపక్షం వహించి సత్యాన్ని సమాధి చేయడం సర్వసాధారణమైంది. ఇది ఈ యుద్ధం, దాడులకు సంబంధించి మాత్రమేకాదు. అది అన్ని ద్వంద్వాలు అతివాద, మితవాద, స్వేచ్ఛ సంప్రదాయ, సామ్యవాద, పెట్టుబడి లాంటివి ఏవైనా ఏదో ఒకపక్షం వహించడం మేధావులతో సహా విశ్వవ్యాప్తంగా పరిపాటి అయింది. వీటి కారణంగా సత్యం అనేది ఏదో రూపంలో ఏకపక్షంగా బహిర్గతమవుతుంది. ఉద్రిక్త సమయాల్లో అసలు వాస్తవాలు వెల్లడికావు. ఎవరి కారణాలతో వారు వక్రీకరిస్తూ ఉంటారు. విపరీత అర్థాలు, అపార్థాలు వెలికి తీస్తారు. అవతలి వారిపై విషం వెళ్లగక్కుతూ ఉంటారు. తమతమ పాక్షికతను నిస్సంకోచంగా ప్రదర్శిస్తుంటారు. మనం నిత్యం చూసే, వినే, చదివే ఈ పరంపరలో అనేకాల్లో అవసరాల్ని వదిలి అనవసరాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో వీటి కారణంగా ఆయా ప్రాంతాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా అనేక రూపాలు ఇక్కట్లపాలు అవుతున్నారు. అమాయకులు అనేకులు. వారి నిరంతర ఇక్కట్లు నేతలు ఎవరికి పట్టవు. పట్టించుకోరు. ఇది మరింత వాస్తవం ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న ప్రాంతాలలో. ఇటు హమాస్ దాడి, అటు ఇజ్రాయిల్ పై దాడుల్లో అటు పాలకులు, ఇటు టెర్రరిస్టుల దురాగతాల కారణంగా ఆయా ప్రాంతాల్లో అమాయక ప్రజలు అందునా బాలలు, వృద్ధులు, అనారోగ్యపీడితులు, దివ్యాంగులు, స్త్రీలు, అట్టడుగు ప్రజలు లాంటి ఎందరెందరో ఎన్నెన్నో కష్టాల పాలవుతున్నారు. ప్రతిక్షణం అనంత ఆపదలను ఎదుర్కొంటున్నారు. ఎందరెందరో అమాయకులు విలువైన ప్రాణాలు నిష్కారణంగా కోల్పోతున్నారు. ఎవరో కొందరి ముష్కరత్వానికి ఈ సామాన్యులు ఎప్పటికి కోలుకోలేనంతగా దురవస్థల పాలవుతున్నారు. వారి గర్భశోకాన్ని, కుటుంబ విలాపాలను ఎవరు ఆపగలరు? ఆ కొరతను ఎవరు తీర్చగలరు? ఇప్పటి గాజాపై ఇజ్రాయిల్ దాడిలో మృతులలో బాలలే మూడోవంతుకుపైగా ఉండడం వారి భవిష్యత్తు బుగ్గిపాలు కావటమే. ఇప్పటికే మృతుల సంఖ్య మూడువేలకుపైగా ఉంది. రోజురోజుకు పెరుగుతుంది. ఇది గతంలో అన్ని దాడుల మరణాలు అన్నింటిని కలిపిన దానికన్నా మించినది. ఇది అక్కడ అప్పటి ఆందోళనకర పరిస్థితికి అద్దంపడుతుంది. గాజాలో నిత్యం వంద మందిపైగా చనిపోతున్నారు. ప్రతి పది నిమిషాలకు ఒకరు మృతి. అక్కడ 23 లక్షల ప్రజల్లో దాదాపు సగం మంది 18 సంవత్సరాలోపువారే. ఇప్పుడు దాకా గాజాలో 3400 మందిపైగా చనిపోయారు. వీరిలో వెయ్యి మందిపైగా పిల్లలు ఉన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు బాలలే. గత యుద్ధాలలో మృతిచెందిన మైనర్లు 2008-09లో 341, 2012లో 35, 2014లో 532, 2021లో 66, కాగా 2023లో ఇప్పటికీ వెయ్యికిపైగా. ఈ అంకెలు గతంలోని, వర్తమానంలోనూ గల తీవ్ర మారణహోమానికి అద్దంపడుతున్నాయి. గాజాలోఅచ్చంగా నరమేధమే సాగుతుందని డిఫెన్స్ ఫర్ చిల్డ్రన్ ఇంటర్నేషనల్ (డిసిఐపి) పాలస్తీనా అధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు. గాజాతో పోల్చితే ఇజ్రాయెల్లో ప్రాణనష్టం తక్కువ. అక్కడ హమాస్ దాడుల్లో 1400 మంది మృతిచెందగా వీరిలో 14 మంది బాలలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ పరస్పర అమానుష దాడులు అక్కడ ప్రతిచోట ప్రజానీకంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా గాజాలో ఆస్పత్రులు అన్ని క్షతగాత్రులతో నిండిపోతున్నాయి. వారికి వైద్య సేవలు నిలిచిపోవడంతో అక్కడ అంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. క్షణక్షణం ఆందోళనలతో గడుపుతున్నట్లు వార్తలు రావడం ఎంతైనా విచారకరం. గాజాను ఇజ్రాయిల్ దిగ్బంధించింది. ఆహారం నీటి సరఫరాల పునరుద్ధరించినట్లు చెబుతున్నా అవి చాలా మందికి అందడం లేదు. తగినంత ఆహారం, నీరు లేక గాజాలో పిల్లలు డిహైడ్రేషన్‌కు గురవుతున్నారు. అనారోగ్యంపాలవుతున్నారు. పారిశుధ్య వసతులు లేకపోవడంతో డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి అని పేర్కొంటున్నారు. యుద్ధకాలంలో అమాయక బాలల్లో మానసిక వ్యాధులు తలెత్తుతున్నాయి అని స్థానిక అధికారులు చెప్తున్నారు. అకారణంగా భయపడటం, రోధించడం లాంటివి చేస్తున్నారని తెలియచేశారు. రణక్షేత్రంలో దాడులు, ప్రతిదాడులు చూస్తూ పెరిగిన పిల్లల్లో హింసాత్మక ధోరణి పెరుగుతుందని, భవిష్యత్తులో వారు అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం ఉందని మానసిక శాస్త్ర నిపుణులు అంటున్నారు. యుద్ధాల సమయంలో బాలలకు హక్కులుంటాయి. వారి ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఇరు పక్షాలకు ఉంటుంది. చిన్నారుల ప్రాణాలను రక్షించాలంటూ 1949లో జెనీవాలో తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని 1951లో ఇజ్రాయిల్ ఆమోదించింది. కానీ దీన్ని పాటిస్తున్న జాడలు ఎక్కడా కనిపించడంలేదు. అయినా అంతర్జాతీయసంస్థలు, మేధావులు ఎవరుపెదవి విప్పరు. నోరుతెరవరు. మాట పెగలనివ్వరు. ఏ అదృశ్యశక్తులు వీరిని నడిపిస్తుంటాయో వారికే తెలియాలి. విశ్వవ్యాప్తంగా ఎక్కడ ఏయుద్ధం జరిగినా ఎవరు ఎవరిపై దాడులు జరిపినా ఆ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఏదోరీతిలో అన్నిచోట్ల చూపుతుంది. ఇందుకు పరస్పర అవసరాల, ఆధార అనుసంధానం ముఖ్య కారణం. ఉక్రెయిన్, రష్యాల మధ్య 19 నెలలుగా కొనసాగుతూనే ఉంది యుద్ధం. అక్కడ నుండి ఇతర దేశాలకు అందవలసిన ఆహార పదార్థాలు, ఎరువులు, విత్తనాలు, మందులు, ఖనిజాలు లాంటివి అనేకం నిలిచిపోయాయి. లేక సరఫరా అడ్డంకులతో ఇప్పటికీ ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి. అదే పరిస్థితి ఇప్పుడు ఈ మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తత వలన మరిన్ని దేశాలకు వ్యాప్తి చెందుతుంది. వీటికి ముగింపు ఎప్పుడో తెలియకున్నది. ఆ సరుకులు, వస్తువులు, ఆహార పదార్థాలు మందులు లాంటివి అనేకం కొరవడడంతో ఆయా దేశాల్లోని సామాన్యపౌరులు ఎంతటి విపత్కర దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు అనేది అంచనాలకు అందదు. అక్కడి సామాన్యుల అగచాట్లు ఎవరికి పట్టవు. వీటి కారకులకు అసలే అక్కరలేదు. ఇదిఇలా వుంటే అమెరికా కాంగ్రెస్ ఈ రెండు యుద్ధాలకు వారు మద్దతిస్తున్న ఇజ్రాయిల్, ఉక్రెయిన్లకు మరో 106 బిలియన్ డాలర్ల సహాయం అందించేందుకు ప్రతిపాదిస్తుంది. దీనికి వారి కారణాలు వారికున్నాయి. ముఖ్యంగా తిరిగి ఆయుధాల సరఫరా రూపంలోస్వదేశంలో వాటి తయారీదారులకి మొత్తంచేరుతుంది. ఈ ఆయా తయారీదారులకు ప్రపంచ శాంతి గిట్టదు. కాంతికోరుకోరు. ఏదో రూపంలో ఎక్కడో చోట ఎల్లప్పుడూ చిచ్చురగులుతూనే ఉండాలి. మారణహోమం జరుగుతుండాలి. వారి పబ్బంగడుస్తూ ఉండాలి. మానవాళి ఏమైపోయినా పర్వాలేదు. వారి లాభాలు వారికి కావాలి. అందుకు ఎల్లవేళలా ప్రోత్సాహం ఇచ్చే ప్రభుత్వాలు, పాలకులు, మేధావులు ఉంటూనే ఉంటారు. భౌగోళిక రాజకీయం, భౌగోళిక ఆర్థికం, మిత్ర దేశాలు, స్నేహ పక్షాలు, కూటముల పేరుతో ఎక్కడికక్కడ ప్రజల్ని చీల్చి సామాన్యుల బతుకు బాటలు బీటలువారిస్తే వారంతాఏమైపోవాలి? ఎన్నాళ్లీలా సర్వత్ర అమాయ కులే సమిధలు అవ్వాలా? పైన ఆకాశం కింద భూమి మధ్య అంతాస్వదేశమే. అందులో నివసించే వారంతా స్వదేశీయులే. ఈ నరమేధానికి ముగింపు పలికేనా! సత్యమేవ జయతే గగన కుసుమం కారాదని కోరుకుందాం. ●

# సుస్థిర సర్కారుతో దేశాభివృద్ధి వేగవంతం



ప్రధాని నరేంద్రమోడీ

**జైపూర్, అక్టోబరు 30:** సుస్థిరమైన ప్రభుత్వాల వల్లనే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. కచ్చితమైన మెజార్టీతోప్రభుత్వాల ఏర్పాటు ప్రజాశక్తితో సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే వేగంగా అభివృద్ధి జరుగుతోందని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయని ప్రధాని మోడీ అన్నారు. రెండు రోజులు పర్యటన నిమిత్తం ప్రధాని గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. ఇందులోభాగంగా సోమవారం మెహసానా జిల్లాలలో రూ.5,950కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఖచ్చిమైన నిర్ణయంతో గుజరాత్ ప్రజలు కొన్నేళ్లుగా సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లనే రాష్ట్ర అభివృద్ధి పథంలో పయనిస్తోందని ప్రధాని అన్నారు. 'మీరు నన్ను ప్రధానిగా కంటే మీ నరేంద్రబాయ్‌గానే ఎక్కువ ఆదరిస్తారు. మీ నరేంద్రభాయ్ ఒకసారి ప్రతిజ్ఞ చేశాడంటే. తప్పకుండా దాన్ని నెరవేరుస్తాడని మీ అందరికి తెలుసు. దేశం కూడా వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుందంటే .. దానికి కారణం కేంద్రంలో కచ్చితమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు అవకాశం కల్పించిన ప్రజాశక్తి అని ప్రధాని తెలిపారు. అంతకు ముందు బనస్కాంత జిల్లా అంబాజీ నగరంలో ఉన్నఅంబా ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు చేశారు.



ఐక్యరాజ్యసమితిలో ఓటింగ్‌కు దూరంపై

# కేంద్రం వైఖరిని తప్పుబట్టిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో గాజాకు మానవతా సాయంపై ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉండడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ఈ మేరకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కేంద్రం వైఖరిని తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ హమాస్ దాడులను తీవ్రంగా ఖండించిందని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో గాజాలోని అమాయక ప్రజలు నిస్సహాయులుగా మారిపోయారని అన్నారు. ఇజ్రాయెల్‌తో శాంతియుతంగా కలిసుండేందుకు, పాలస్తీనా సార్వభౌమత్వం కోసం సుదీర్ఘ చర్చలకు మద్దతు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ వైఖరిగా పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్-పాలస్తీనాల మధ్య న్యాయం జరగకుండా శాంతి నెలకొనే అవకాశం లేదు. జెరూసలేం సహా పశ్చిమ ప్రాంతంలో ఇజ్రాయెల్ ప్రజలు పాలస్తీనా వాసులకు వారి సొంత ప్రాంతాల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇరు దేశాలతో ఉన్న స్నేహబంధాన్ని గౌరవిస్తుంది. ఇజ్రాయెల్‌కు సంఘీభావం ప్రకటించే క్రమంలో పాలస్తీనా వాసుల హక్కుల గురించి ప్రధాని ప్రకటన చేయలేదని సోనియా ధ్వజమెత్తారు.

# అల్‌షిఫా ఆస్పత్రి సమీపంలో బాంబుల వర్షం

● గాజాలో 8 వేలకు చేరిన మృతుల సంఖ్య

**డెయిర్ అల్-బలా, అక్టోబరు 30:** గాజాలోని ఏ ప్రాంతాన్ని ఇజ్రాయెల్ వదలడం లేదు. అనుమానం ఉన్న ప్రతిచోటా బాంబులతో విరుచుకుపడుతోంది. అది ఆస్పత్రి అయినా, శరణార్థి శిబిరం అయినా సమీపంలోనే బాంబుల వర్షం కురిపిస్తోంది. గాజాలోనే అతిపెద్దదైన అల్ షిఫా ఆస్పత్రి సమీపంలో ఆదివారం భారీగా దాడులు చేసింది. ఆస్పత్రి నిండా రోగులతోపాటు.. సురక్షితమన్న భావనతో వేలమంది పాలస్తీనా వాసులు ఆశ్రయం పొందుతున్నారు. ఆస్పత్రి కింద ఉన్న సొరంగంలో హమాస్ ఉగ్రవాదులు ఉన్నారనే ఈ దాడులు చేశామని ఇజ్రాయెల్ అంటోంది. ఆదివారం ఉదయానికి గాజాలో కమ్యూనికేషన్‌ల వ్యవస్థను పునరుద్ధరించారు. ఇటు భూతల దాడులూ కొనసాగుతున్నాయి. అటు ఇజ్రాయెల్‌పైకి హమాస్ మిలిటెంట్లు రాకెట్లను ప్రయోగిస్తూనే ఉన్నారు.

### ఖైదీలను వదిలితే బందీలను విడుదల చేస్తాం : హమాస్

ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న వేల మంది పాలస్తీనీయులను విడిచిపడితే తమ వద్ద బందీలుగా ఉన్న వారిని వదిలేస్తామని హమాస్ నేత యహ్యా సిన్వర్ ప్రకటించారు. దీనిని ఇజ్రాయెల్ సైనిక అధికార ప్రతినిధి డేనియల్ హగారి తోసిపుచ్చారు. ఇది మానసిక తీవ్రవాదమని వ్యాఖ్యానించారు. నెతన్యాహూ కూడా బందీలను అందరినీ వెనక్కి తీసుకొస్తామని తెలిపారు.

### పెరుగుతున్న మృతులు

గాజాలో ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇప్పటిదాకా 8,005 మంది మరణించారని హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఆదివారం ఇజ్రాయెల్ వైమానిక దాడిలో రెండతస్తుల భవనం ధ్వంసమైంది. ఈ ఘటనలో 13 మంది మరణించారు. అందులో ఒకే కుటుంబానికి చెందిన 10 మంది ఉన్నారు.



### గోదాము లూటీ

గాజాలోని ఐక్యరాజ్య సమితి గోదామును ఆదివారం వేల మంది పాలస్తీనీయులు లూటీ చేసి పిండిని, ఇతర ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లారు. ఇవన్నీ స్థానికంగా ఉన్న పాఠశాలల్లో ఆశ్రయం పొందుతున్న వారికి ఉద్దేశించినవి. శనివారం కూడా నాలుగు కేంద్రాల్లో సామగ్రిని అపహరించారని ఐరాస ప్రతినిధి వెల్లడించారు.

### సామాన్య పౌరుల్ని రక్షించండి: ఇజ్రాయెల్ పిఎంకు బైడెన్ ఫోన్

**వాషింగ్టన్:** తమ దేశంలో ఉగ్రదాడికి పాల్పడిన హమాస్‌ను భూస్థాపితం చేసే లక్ష్యంతో గాజా నగరంపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. అటు వైమానిక, భూతల దాడుల వల్ల ఇటు కనీస సదుపాయాలు అందక గాజాలోని సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. దాంతో ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆ నగర ప్రజలకు మానవతా సాయం అందేలా చూడాలని ప్రపంచ నేతలు పిలుపునిస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. హమాస్ మిలిటెంట్లు, పౌరులకు మధ్య తేడాను గుర్తించడం ద్వారా గాజాలోని అమాయక ప్రజలను రక్షించాల్సి ఉందేనని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు సూచించారు. 'ఇజ్రాయెల్‌కు తనను తాను రక్షించుకునే హక్కు ఉంది. పౌరుల ప్రాణాలను రక్షించే అంతర్జాతీయ చట్టాలకు అనుగుణం గానే ఇజ్రాయెల్ వ్యవహరించాలి. హమాస్ మిలిటెంట్లు, పౌరులకు మధ్య తేడాను గుర్తించడం ద్వారా గాజాలోని పౌరుల్ని రక్షించాలి' అని నెతన్యాహుకు బైడెన్ ఫోన్‌కాల్ ద్వారా సూచించారు. సామాన్య పౌరులు మిలిటరీ లక్ష్యాలు కాకూడదంటూ యుఎస్ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ మీడియాతో వ్యాఖ్యానించిన నేపథ్యంలో బైడెన్ స్పందన వచ్చింది.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. సిసోడియాకు సుప్రీంలో చుక్కెదురు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ నేత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టులో చుక్కెదురయ్యింది. సిసోడియా బెయిల్ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం సోమవారం తిరస్కరించింది. లిక్కర్ స్కాంలో నగదు లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తు సంస్థలు ఆధారాలు చూపాయని, ఈ తరుణంలో సిసోడియాకు బెయిల్ ఇవ్వడం కుదరదని ధర్మాసనం తేల్చిచెప్పింది. రూ.338 కోట్ల నగదు బదిలీపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి అనేక ఆధారాలను సమర్పించిందని బెయిల్ పిటిషన్‌పై జరిగిన వాదనల సందర్భంగా సుప్రీం కోర్టు తెలి పింది. దీనికి సంబంధించిన ఇప్పటికే విచారణ మొదయ్యిందని, ఈ దశలో బెయిల్ ఇవ్వడం వల్ల కేసు విచారణపై ప్రభావం చూపు తుందని సుప్రీం కోర్టు పేర్కొంది. అయితే ఈ కేసు విచారణ ఆరు నుంచి ఎనిమిది నెలలలోపు పూర్తి చేయాలని దర్యాప్తు సంస్థల అధికారులను ధర్మాసనం ఆదేశించింది. ఒకవేళ విచారణ నిదానంగా సాగినా, ఆలస్యమయినా సిసోడియా మూడు నెలలలోపు మళ్లీ బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు సూచించింది. లిక్కర్ స్కాంలో ఈ యేడాది ఫిబ్రవరి 26న సిసోడియాకు సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే.

# రేపు ఇండో-బంగ్లా రైలు, విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభం

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఇండో-బంగ్లా రైలు, పవర్ ప్రాజెక్టు నవంబరు 1న ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బంగ్లాదేశ్ షేక్ హాసీనా నవంబరు 1న రెండు రైల్వే ప్రాజెక్టులు, మెగా పవర్ ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. బంగ్లాదేశ్ ఖుల్నా డివిజన్‌లోని రాంపాల్ వద్ద 1320 మెగావాట్ల మైత్రీ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు, 15.064 కిమీ అఖౌరా-అగర్తలా రైల్ లింక్ ప్రాజెక్టు, 86.87 కిమీ ఖుల్నా-మోంగ్లా పోర్ట్ రైలు లైన్ ప్రాజెక్టులను వారు ప్రారంభించనున్నారు. అఖౌరా-అగర్తలా కొత్త రైలు మార్గంలో 5.05 కి.మీ.లు భారతదేశంలో, 10.014 కి.మీ.లు బంగ్లాదేశ్‌లో ఉంటుంది. పశ్చిమ త్రిపురలోని నిశ్చింతపూర్ వద్ద అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ స్టేషన్ ద్వారా బంగ్లాదేశ్‌లోని అఖౌరాను కలుపుతోంది. త్రిపుర, అసోం, మిజోరాం దక్షిణ భాగం రైలు ద్వారా కోల్‌కతాకు వెళ్లడానికి 22 గంటల ప్రయాణాన్ని ఆదా చేస్తుంది.

# ఖతార్‌లో ఉరిశిక్ష పడిన వారిని విడిపిస్తాం

## బాధిత కుటుంబాలను కలిసిన విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఖతార్‌లో ఉరిశిక్ష ఎదుర్కొంటున్న ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులను విడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. సోమవారం ఆ బాధిత అధికారుల కుటుంబసభ్యులను కలిసిన ఆయన, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ విషయాన్ని జైశంకర్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. 'ఖతార్ నిర్బంధంలో ఉన్న 8 మంది భారతీయుల కుటుంబాలను సోమవారం ఉదయం కలిశాను. ఈ కేసుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చినట్లు వారికి తెలియజేశా. ఆ కుటుంబాల ఆవేదన, ఆందోళన మాకు అర్థమవుతోంది. వారి విడుదలకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ కేసు వివరాలను ఎప్పటికప్పుడు బాధిత అధికారుల కుటుంబ సభ్యులకు తెలియచేస్తాం' అని జైశంకర్ రాసుకొచ్చారు. గూఢచర్యం ఆరోపణలపై ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ అధికారులకు ఖతార్ కోర్టు ఇటీవల మరణశిక్ష విధించిన విషయం విదితమే. ప్రైవేటు భద్రతా సంస్థ అల్ దహ్రాలో పనిచేస్తున్న వీరిని గతేడాది ఆగస్టులో గూఢచర్యానికి పాల్పడుతున్నారన్న అభియోగాల కేసులో అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఇటీవల కేంద్ర విదేశాంగ శాఖ స్పందిస్తూ, ఈ కేసుపై న్యాయ పోరాటం చేస్తామని వెల్లడించారు. ఉగ్రవాదులకు భారత్ అతిపెద్ద బాధిత దేశమని, అందుకే ఉగ్రవాదాన్ని మనం బలంగా వ్యతికేకిస్తున్నామని జైశంకర్ అన్నారు. ఇటీవల ఐక్యరాజ్యసమితిలో గాజాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన తీర్మానంపై భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉన్న విషయం విదితమే. అందులో హమాస్ దాడిని ప్రస్తావించకపోవడమే భారత్ గైర్హాజరీకి కారణమైంది. అయితే దీనిపై రాజకీయంగా విమర్శలు వ్యక్తమవుతున్న వేళ, జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇక 'వందే సాధారణ్' రైళ్లు!

**ముంబయి, అక్టోబరు 30:** రిజర్వేషన్‌లేని ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా వందేసాధారణ్ రైళ్లను భారతీయ రైల్వే తీసుకొస్తుంది. ఈ వారంలో వీటి ట్రైల్‌రన్ నిర్వహించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైళ్లు దేశంలోని పలు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలను అనుసంధానిస్తూ సర్వీసులను అందిస్తున్నాయి. ఇప్పటి వరకు 34 వందే భారత్ రైళ్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. త్వరలో వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. వందే సాధారణ్ రైలు ముంబయిలోని వాడి బందర్ యార్డుకు చేరుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వందేసాధారణ్‌లో మొత్తం 22 కోచ్‌లు ఉంటాయి. వీటిలో ఎనిమిది ఆన్ రిజర్వేడు బోగీలు 12 స్లీపర్ బోగీలు కాగా, మిగిలిన రెండు లోకో మోటివ్‌లు పుష్-పుల్ విధానంలో రైలు పనిచేస్తుంది. గంటకు 130 కి.మీ. వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. తొలి రైలు ఢిల్లీ -ముంబయి మధ్య నడపనున్నారు.

# మహారాష్ట్ర స్పీకర్‌కు 'సుప్రీం' మళ్లీ గడువు

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసు

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ శివసేన వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ ఎడతెగని జాప్యం చేస్తుండటంతో ఇప్పటికే రెండుసార్లు తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు సోమవారం నాడు కీలక నిర్ణయం తీసుకుంది. అజిత్ పవార్ వర్గంపై శరద్ పవార్ ఎన్‌సీపీ వర్గం దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై కూడా ఇదే సమయంలో నిర్ణయం తీసుకుంది. శివసేన వర్గాల పిటిషన్లపై ఈ ఏడా డిసెంబర్31వ తేదీలోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. శివసేన వర్గాల క్రాస్-పిటిషన్లపై స్పీకర్ 2024 జనవరి 31వ తేదీలోగా నిర్ణయం తీసుకుంటారని మహారాష్ట్ర స్పీకర్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా కోర్టుకు విన్నవించారు. దీనిపై సీజేఐ డీవై చంద్రచూడ్ స్పందిస్తూ, 2023 డిసెంబర్31లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పవిత్రతను కాపాడాలని స్పష్టం చేశారు. డిసెంబర్31వ తేదీ నాటికి ప్రొసీడింగ్స్ మొత్తం పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. జస్టిస్ ఎస్‌బీ షర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా కూడా ఈ ధర్మాసనంలో ఉన్నారు. ఎన్‌సీపీ శరద్ పవార్ గ్రూప్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపైనా 2024 జనవరి 31వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

### 'పొలిటికల్ ఫండింగ్ గురించి తెలుసుకునే హక్కు పౌరులకు లేదు'

రాజకీయ పార్టీలకు వచ్చే ఎలక్టోబాండ్ల గురించి సమాచారం తెలుసుకునే హక్కు పౌరులకు లేదని అటార్నీ జనరల్ సుప్రీం కోర్టుకు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం ఆ హక్కులేదని అటార్నీ వెంటరమణి వెల్లడించారు. ఎలక్టోరల్ బాండ్లస్కీమ్‌ను సుప్రీం ముందు సమర్థించుకున్నది. ఆంక్షలు లేకుండా ఎటువంటి విషయాన్ని తెలుసుకోలేమని అటార్నీ తన స్టేట్మెంట్‌లో సుప్రీంకు తెలిపారు.

# రైల్వే శాఖను వెంటాడుతున్న వరుస ప్రమాదాలు

● నిన్నటి వరకు మానవ తప్పిదాలు.. నేడు సిగ్నలింగ్ వైఫల్యం



**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఏపిలోని విజయనగరం జిల్లాలో ఆదివారం జరిగిన ఘోర రైలుప్రమాదం రైల్వేలో భద్రతను మరోసారి ప్రశ్నార్థకం చేసింది. గత జూన్ నెలలో ఒడిషాలోని బలాసోర్ జిల్లా బహనాగ్ స్టేషన్‌లో జరిగిన ఘోర దుర్ఘటనను మరువకముందే అదే తరహాలో ఒక రైలును మరోరైలు ఢీకొన్న ఉదంతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. బహనాగ్ ఘటన తరువాత ఇటువంటివి పునరావృత్తం కానివ్వమని రైల్వే శాఖ చెప్పడం తెలిసిందే. రెండు ప్రమాదాలకు సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యం కావడం గమనార్హం. సామూహిక రవాణా వ్యవస్థలో ప్రపంచంలోనే రెండస్థానం దేశంలో మొదటిగా వున్న భారతీయ రైల్వేలో నిన్నటి వరకు మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరగగా ఇప్పుడు సిగ్నలింగ్ వ్యవస్థల వైఫల్యం కారణంగా వరుస దుర్ఘటనలు వెలుగు చూడసాగాయి. గత జూన్ నెలలో ఒడిషాలోని బహనాగ్‌లో సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంకారణంగా కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఏకంగా ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొంది. బహనాగ్ దుర్ఘటనను ప్రజలు ఇంకా మరచిపోకముందే విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి కంటకాపల్లి వద్ద సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్న ఓ ప్యాసింజర్ రైలును వెనకాలే వేగంగా వచ్చిన మరో ప్యాసింజర్ రైలు ఢీకొంది. ఈ ఘటన ఎలా జరిగిందనే దానిపై రైల్వే శాఖ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. దీనిపై ఏపి సిఎం జగన్ సైతం అనేక అనుమానాలను లేవనెత్తడంతోపాటు రైల్వే శాఖ వైఫల్యాలను ఎండగట్టారు. ఒకే మార్గంలో ఒకదాని వెనకాల మరో రైలు రావడం అనేది ప్రమాదకరమైనదిగా తెలిసినా ఈ విషయంలో రైల్వే అధికారులు ఏం చేస్తున్నారనే దానిపై ఇంతవరకు ఏమీ తెలియరాలేదు. అయితే ప్రమాదానికి గురైన రెండు రైళ్లు ప్యాసింజర్ రైళ్లే కావడం, ఇందులో ఒకటి ఆగి వుండడం, రెండవది పరిమిత వేగంతోనే రావడంతో కేవలం కొన్ని బోగీలే పట్టాలు తప్పాయి. ఇదే సమయంలో ఆగివున్న గూడ్స్ రైలు బోగీలపై కొన్ని బోగీలు పడినా వాటివల్ల ప్రాణ నష్టం పెద్దగా లేకపోవడం అదృష్టంగా చెప్పాలి. బహనాగ్ దుర్ఘటనలో దెబ్బతిన్న పట్టాలను సరిచేసేందుకు మూడురోజుల సమయం పట్టగా విజయనగరంలో 19 గంటలకే ఇది పూర్తి చేశారు.

### గాలిలో దీపంలా రైలు ప్రయాణం

నాలుగు నెలల వ్యవధిలో బహనాగ్, విజయనగరంలో జరిగిన రెండు రైలు దుర్ఘటనలు రైలు ప్రయాణం గాలిలో దీపంలా మారిందని చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బహనాగ్ తరువాత దేశ వ్యాప్తంగా కొన్ని రైలు దుర్ఘటనలు జరిగాయి. అయితే ఇవన్నీ గూడ్స్ రైళ్లు కావడం, ఈ ప్రమాదాలకు సిగ్నలింగ్ వైఫల్యం, సిబ్బంది తప్పిదాలు కావడం విశేషం. ఇటీవల కాలంలో రైల్వే శాఖలో భద్రతకు పెద్దపీట వేయడంతో పాటు అనేక చర్యలు చేబట్టిన తరువాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని గణాంకాలు చెబుతున్నా ఇవన్నీ తూచ్ అని వరుస ప్రమాదాలు చెబుతున్నాయి. రైల్వేలో ప్రమాదాలు తగ్గినట్లు అధికారులు చెబుతున్నా బహనాగ్, విజయనగరం దుర్ఘటనలు రైల్వేలో భద్రత అంతా డొల్లగా తేలిపోయింది. ఈ రెండు దుర్ఘటనలకు సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వుందని ప్రాథమిక విచారణలో తేలింది. రైల్వేలో ఇటీవల కాలంలో సిగ్నలింగ్ వ్యవస్థ అంతా ఆటోమేటిక్‌గా మారింది. గతంలో మాన్యువల్‌గా వున్నదానిని ఆటోమేటిక్‌గా మార్చి సమయపాలనను పెంచారు. అంతవరకు బాగానే వున్నా ఆటోమేటిక్‌గా మారిన సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందని ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారు. రైల్వే ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్ పద్ధతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకుంటున్నారని ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సరైన శిక్షణ వుండడం లేదన్నారు.

# ఎక్కువ వాహనాలున్న నగరాల్లో హైదరాబాద్‌ది ఐదోస్థానం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** దేశంలోని ఎక్కువ వాహనాలు ఉన్న ప్రధాన నగరాలలో హైదరాబాద్ 5వ స్థానంలో ఉంది. బెంగుళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై తర్వాత ఎక్కువ వాహనాలు ఉన్న నగరాల జాబితాలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. బెంగుళూరు నగరంలో 1.1 కోట్ల వాహనాలు ఉండగా, ఢిల్లీలో 79 లక్షల వాహనాలు ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో 77.4 లక్షల వాహనాలు ఉన్నాయి. రవాణా శాఖ లెక్కల ప్రకారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాల్లో 56.9 లక్షల బైక్‌లు, 14.1 లక్షల నాలుగు చక్రాల వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. మొత్తంగా హైదరాబాద్ నగరంలో 77. 4 లక్షల రిజిస్టర్ అయిన వాహనాలు ఉండగా, ఇందులో 1.07 లక్షల ఆటో రిక్షాలు, 3.07 లక్షల గూడ్స్ క్యారేజ్‌లు, 90 వేలకు పైగా క్యాబ్‌లు ఉన్నాయి.

# కిసాన్ క్రెడిట్ కార్డులు డిజిటలైజ్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల మంజూరు వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది. ఇందుకుగాను రైతాంగానికి మంజూరు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డులను ఇక డిజిటలైజ్ చేయనుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ఎంపి, తమిళనాడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. తద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్‌లను డిజిటలైజేషన్ చేయనున్నట్లు వెల్లడించింది. తద్వారా రుణ ప్రక్రియని మరింత సమర్థవంతంగా చేయడం దీని లక్ష్యంగా పేర్కొంది. అలాగే రైతుల వ్యయాన్ని సైతం తగ్గించడంలో సహాయ పడుతుందని భావిస్తోంది.

# తెలంగాణ కోటా 50 లక్షల టన్నులు బియ్యం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా సాగైన వరి పంట నుండి మొత్తంగా 521.27 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి 50 లక్షల టన్నులను సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో వానాకాలం సీజనులో సాగైన వరి ధాన్యాన్ని బియ్యం కింద మార్చి ఇవ్వనుంది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి పెరుగుతుందని, దీంతో 67 లక్షల టన్నులమే మేర బియ్యం సేకరించాలని రాష్ట్ర సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇందులో 50 లక్షల టన్నుల మేర బియ్యం తీసుకునేందుకు కేంద్రం అంగీకరించింది.

# రామగుండం విద్యుత్ కేంద్రం మూసివేత!

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగుండంలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మూ సివేతకు రంగం సిద్ధం అవుతోంది. 25 సంవత్సరాలు దాటిన ఈ ప్లాంట్‌ను ఇప్పటికే కాలం చెల్లిన జాబితాలోకి చేరింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2023-04 ఆర్థిక సంవత్సరాంతానికి మూసివేసేందుకు చర్యలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు, నీరు అందుబాటులో ఉండటంతో రామగుండంలో 1965లో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి 62.5 మెగావాట్ల సామర్థ్యంతో 14.80 కోట్ల రూపాయల వ్యయం కాగలిగిన థర్మల్ పవర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు.

నిర్మాణం పూర్తయిన తదుపరి 1971 నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించింది. ప్రారంభంలో 62.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగా, నేడు అది 45 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తున్నారు. ఈ ప్లాంట్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తుండటంతో ప్లాంట్ లైఫ్‌ను పొడిగిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో 52 ఏళ్లుగా కరెంట్ ఉత్పత్తి జరుగుతూనే ఉంది. అయితే ప్లాంట్‌లోని బాయిలర్ ట్యూబ్స్ లీక్ కావడం, మిల్స్, టర్బైన్ విభాగాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటంతో దీన్ని మూసి వేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో వారసుల జోరు

## ఈసారి బరిలో 30 మందికిపైగా వారసులు

### తొలిసారిగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న యువ నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఎన్నికలు రాగానే మీది కుటుంబ పార్టీ అంటే కాదు మీదే కుటుంబ పార్టీ అంటూ పరస్పరం విమర్శలు గుప్పించుకోవడం సహజమే. అయితే, ఈ విమర్శలు ప్రత్యర్థి పార్టీపై చేయడానికే తప్ప తమకు వర్తించవని రాజకీయ నాయకులంతా భావిస్తుంటారు. ముఖ్యంగా వారసత్వపు రాజకీయాల చుట్టూనే రాజకీయాలు తిరుగుతుంటాయి. ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలేననీ, వాటి వల్ల అభివృద్ధికి విఘాతం కలుగుతుందని విమర్శలు వినిపిస్తున్నా అవేమీ పట్టకుండా తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. సుదీర్ఘ కాలం పదవులు అనుభవించిన నేతలు తమ వారసులను రంగంలోకి దింపాలని శ్రమిస్తుంటారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ తమ వారసులను ఈసారి ఎన్నికల బరిలోకి దింపుతున్నాయి. ఆయా పార్టీల నుంచి తమ రాజకీయ వారసులుగా కొందరు యువ నేతలను ఎన్నికల బరిలో దింపుతున్నారు. ఈసారి తెలంగాణ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికలలో 30 మంది వారసులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అధికార బీఆర్‌ఎస్ నుంచి సీఎం కేసీఆర్ రాజకీయ వారసులుగా తనయుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్‌రావు కొనసాగుతూ ఈసారి కూడా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. కంటోన్మెంట్ బరి నుంచి దివంగత సాయన్న కూతురు లాస్య తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. మంత్రిగా కొనసాగుతున్న మహేందర్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కోరుట్ల నుంచి బీజేపీ సీనియర్ నేత జితేందర్‌రెడ్డి తన తనయుడు మిథున్ రెడ్డికి టికెట్ ఇప్పించుకున్నారు. బీజేపీ సీనియర్ నేత మాజీ గవర్నర్ విద్యాసాగరరావు తనయుడు డా.వికాస్‌రావుకు టికెట్ దాదాపు ఖాయమైనట్లేనని ప్రచారం జరుగుతోంది. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటికే మంథని నుంచి మాజీ స్పీకర్ శ్రీపాదరావు వారసునిగా ఆయన తనయుడు మాజీమంత్రి శ్రీధర్‌రావు కొనసాగుతుండగా, ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి కుమారుడు జైవీర్ రెడ్డికి టికెట్ ఇప్పించుకున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌గా పిలువబడే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. దివంగత వెంకటస్వామి తనయులు వినోద్, వివేక్ ఆయన వారసులుగా రాజకీయాలలో కొనసాగుతున్నారు. మాజీ మంత్రి కొండా సురేఖ ఆమె భర్త కొండా మురళీధర్ రావు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా ఉండి కేవలం ఆయన రాజకీయ వారసునిగా తనయుడు రోహిత్‌కు ఆ పార్టీలో టికెట్ కోసం చేసిన ప్రయత్నం విఫలం కావడంతో ఏకంగా కాంగ్రెస్ పార్టీ గూటికి చేరి ఆ పార్టీలో టికెట్ ఇప్పించుకుని తన పంతం నెగ్గించుకున్నారు. ఇటీవలే మరణించిన గద్దర్ రాజకీయాలలో అంతగా క్రియాశీలకంగా లేనప్పటికీ కేవలం ఆయన మీద అభిమానంతో ఆయన కూతురు వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఇదే పార్టీ నుంచి దివంగత చిట్టెం నర్సిరెడ్డి వారసురాలిగా పర్ణికరెడ్డి తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతోంది. ఇక ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ వారసునిగా ఆయన సోద రుడు అక్బరుద్దీన్ సుదీర్ఘ కాలంగా ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా ఈసారి ఆయన స్థానంలో ఆయన తనయునికి అవకాశం ఇస్తారని ఆపార్టీ వర్గాలలో చర్చ సాగుతోంది.


## సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్-2023లో ప్రతిభావంతులైన క్రీడా రంగ పురుషులు మరియు మహిళలకు ఉద్యోగ నియామకాలు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో 2023-స్పోర్ట్స్ కోటాలో 215 హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) ఉద్యోగ ఖాళీల భర్తీ నిమిత్తం, భారతీయ పౌరులైన స్త్రీ/పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

2. స్పోర్ట్స్ కోటా-2023కి సంబంధించి హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) విభాగాల వారీగా ఉద్యోగ ఖాళీలు ఈ క్రింది విధంగా ఉన్నవి. నియామకం యొక్క స్థితిలో లేదా ఏ సమయంలోనైనా ఖాళీల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చు:-

| క్రసం. | విభాగం/ఈవెంట్‌లు | ఖాళీలు | |
|---|---|---|---|
| | | పురుషులు | స్త్రీలు |
| 1 | అథ్లెటిక్స్ (వివిధ ఈవెంట్‌లు) | 40 | 34 |
| 2 | బాక్సింగ్ (వేర్వేరు బరువు కేటగిరీ) | 04 | 06 |
| 3 | బాస్కెట్ బాల్ | 08 | -- |
| 4 | జిమ్నాస్టిక్స్ | 02 | -- |
| 5 | ఫుట్‌బాల్ | 07 | -- |
| 6 | హాకీ | 02 | -- |
| 7 | హ్యాండ్‌బాల్ | 05 | -- |
| 8 | షూటింగ్ (రైఫిల్ & పిస్టల్) | 02 | 01 |
| 9 | స్విమ్మింగ్ (వేర్వేరు కేటగిరీ) | 06 | -- |
| 10 | వాలీబాల్ | 02 | -- |
| 11 | వెయిట్ లిఫ్టింగ్ (వేర్వేరు బరువు కేటగిరీ) | 17 | 11 |
| 12 | రెజ్లింగ్ (వేర్వేరు బరువు కేటగిరీ) | 31 | 16 |
| 13 | టైక్వాండో (వేర్వేరు బరువు కేటగిరీ) | 07 | -- |
| 14 | బాడీ బిల్డింగ్ | 14 | -- |
| | గ్రాండ్ మొత్తం | 147 | 68 |

పూర్తి వివరాలకు దయచేసి ఎంప్లాయిమెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్ తేదీలు 28.10.2023 - 03.11.2023లోని ప్రకటన/నోటిఫికేషన్ చూడండి లేదా CISF వెబ్‌సైట్ https://www.cisfrectt.in దర్శించండి.

CBC-19113/11/0005/2324

# బదలీ అయిన న్యాయమూర్తులు

## జస్టిస్ లక్ష్మణ్ , జస్టిస్ అనుపమా చక్రవర్తికి ఘనంగా వీడ్కోలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** బదలీ అయిన న్యాయమూర్తులు జస్టిస్ ఎం.లక్ష్మణ్ , జస్టిస్ జి.అనుపమా చక్రవర్తిలకు హైకోర్టు ఫుల్ కోర్టు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికింది .ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అధ్యక్షతన ఫస్టు కోర్టులో వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఇద్దరు న్యాయ మూర్తులు అందించిన సేవలను సీజే ప్రస్తావించి ప్రశంసించారు. కార్యక్రమంలో జస్టిస్ పి. శ్యాంకోషీ, జస్టిస్ అభినందకుమార్ షావిలీతోపాటు ఇతర న్యాయమూర్తులు. అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, టీఎస్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నర్సింహారెడ్డి పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు. రాజస్థాన్ హైకోర్టుకు జస్టిస్ ఎం. లక్ష్మణ్, పాట్నా హైకోర్టుకు జస్టిస్ జి. అనుపమా చక్రవర్తి బదలీ అయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

# తెలంగాణ సమాజానికి అర్థమైన మొండి కత్తి డ్రామా

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త:** డ్రామా రావు కెసిఆర్ అంటేనే గజకర్ణ, గోకర్ణ, టుక్కట మార విద్యలకు మారు పేరని తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది అని రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికపై ట్రీట్ చేశారు. ఒక ఎంపిపై దాడి జరిగితే దానిని చిల్లర దాజకీయ ప్రయోజనాలకు వాడుకునే మీ కచరా ప్రయత్నం చూస్తుంటే బిఆర్ఎస్ ఓటమి ఖాయం ఐనట్టే అని ఆయన తెలిపారు. ఈ సరికొత్త మొండికత్తి డ్రామను మీరు, మీతండ్రి కలిసి రక్తి కట్టిస్తున్నారని తెలంగాణ సమాజం గమనిస్తోంది. జరిగిన దుర్ఘటనను కాంగ్రెస్‌కు అంటగట్టే మీ కుటిల నీతి ప్రజలకు అర్థమైంది. ఏదీ ఏమైనా దాడిని ఖండిస్తున్నామని అహింసనే ఆయుధంగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన కాంగ్రెస్‌కు మీ తండ్రిలాంటి మరుగుజ్జును ఓడించడం పెద్ద లెక్కకాదు.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ హవాలా నగదు

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన హవాలారాయుళ్లు

# రూ.34.50 లక్షల నగదు జప్తు

**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో హవాలా డబ్బులు పట్టుబడుతూనే ఉన్నాయి. ఎన్నికల వేళ రాజకీయ పార్టీల అవసరాలతోపాటు ఇతరుల కోసం కొందరు హవాలా ఏజెంట్లు నగదుమార్పిడి కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఆదివారంరాత్రి రాంగోపాల్‌పేట్ పరిధిలో ముగ్గురు వ్యక్తులు 34.50 లక్షల రూపాయల హవాలా నగదును తరలిస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్ సోమవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని శివరాంపల్లికి చెందిన శివాంషు రాయ్ (41) ఓ రియల్టర్. ఇదే సమయంలో ఇతను హవాలా నగదును చలామణి చేస్తుంటాడు. తన అవసరాలతోపాటు రాంగోపాల్ పేట్‌లోని నల్లగుట్టకు చెందిన తనస్నేహితుడు భవేష్ కుమార్ జైన్ (36)తో కలిసి ఆదివారం ఉదయం నగరంలోని పలుచోట్ల కొందరి వద్ద 34.50లక్షల హవాలా నగదును వసూలు చేశారు.

ఈ నగదును మరికొందరికి ఇచ్చేందుకు జీపులో డ్రైవర్ మహమ్మద్ మన్సూర్ (38)తో కలిసి సికింద్రాబాద్‌కు వస్తుండగా నల్ల గుట్ట వద్ద సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల వాహనాల తనిఖీలో దొరికిపోయారు. ఈ సంద ర్భంగా శివాంషు రాయ్‌తో పాటు భవేష్ కుమార్ జైన్, జీపు డ్రైవర్ మన్సూర్‌ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 34.50 లక్షల రూపాయల నగదును మూడుసెల్‌ఫోన్లను జప్తుచేశారు. పట్టుబడ్డ నగదుకు సంబంధించి నిందితులు ఎలాంటి వివరాలను వెల్లడించలేకపోయారు. ముగ్గురు నిందితులను, పట్టుబడ్డ నగదును తదుపరి విచారణ నిమిత్తం రాంగోపాల్‌పేట్ పోలీసులకు అప్పగించారు.




సోమవారం హైదరాబాద్‌లో జరిగిన మహాసభలో ప్రసంగిస్తున్న కూనంనేని సాంబశివరావు

## రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్రం: కూనంనేని ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్),అక్టోబరు 30 ప్రభాత వార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశ పాలన, మత వాదం, నకిలి జాతీయవాదం మన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అది మన శాస్త్రీయ స్వభావం, హేతుబద్ధమైన ఆలోచన, భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తున్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ఆరోపించారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభలు సోమవారం రెండోవరోజు హిమాయత్‌నగర్‌లోని తేరాఫంత్ భవన్‌లో జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వ హాయంలో ఉపాధిహక్కు , జీవనోపాధి సమస్యల కోసం యువత పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని సాంబశివరావు ఆవేదన వ్యక్తంచేశారు. అంతకు ముందు ఎఐవైఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి ఆర్.తిరుమలై ఎఐవైఎఫ్ పతాకాన్ని ఎగరవేసి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రారంభమైన ప్రతినిధులసభకు ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డా. ఉలిఉల్లాహఖాద్రి, కె. ధర్మేంద్ర స్వాగతం పలికారు. ఈ మహాసభలలో వేదికపైన సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి. నర్సింహ్మా, హైదరాబాద్‌జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, ఎఐవైఎఫ్ నాయకులు నిర్లేకంట శ్రీకాంత్, లింగం రవి, వెంకటేశ్వర్లు, శంకర్, యుగేందర్, సురేష్, రామకృష్ణ, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన టిఎస్ సెట్ పరీక్షలు

## మూడో రోజు 78 శాతం హాజరు

## 40,838 మంది దరఖాస్తు..

## పరీక్షలకు 31,866 మంది హాజరు

## సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి. శనివారం ప్రారంభమైన పరీక్షలు సోమవారంతో ముగిశాయి. మూడో రోజైన సోమవారం 22కేంద్రాల్లో 7 సబ్జెక్టులకు పరీక్షలను ఉదయం సెషన్‌లో నిర్వహించారు. ఉదయం సెషన్‌కు 78.4 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 24 కేంద్రాల్లో 3 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించారు. రెండో సెషన్‌కు 78.1 శాతం మంది హాజరయ్యారు. మొత్తం మూడు రోజులపాటు జరిగిన పరీక్షలకు 78.03 శాతం మంది హాజరైనట్టు టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ సెట్ పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో మూడు రోజుల్లో 181 పరీక్షా కేంద్రాల్లో 29 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించగా దరఖాస్తు చేసుకున్న వారిలో 31,866 మంది హాజరైనట్టు తెలిపారు. తెలంగాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# మహిళా ఆర్థికాభివృద్ధికి పాటుపడని బిఆర్ఎస్?

## కవిత మినహా ఎవరు బాగుపడలేదు: ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి మాజీ మంత్రి రేణుకాచౌదరి



సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రేణుకా చౌదరి

**హైదరాబాద్,అక్టోబర్ 30,ప్రభాతవార్త:** తెలంగాణలో మహిళా అభివృద్ధికి ఏం చేశారని భారత రాష్ట్రసమితికి ఓటు వేయాలని ఏఐసిసి జాతీయ అధికారప్రతినిధి మాజీ మంత్రి రేణుకా చౌదరి ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరగుతున్న ఎన్నికల హడావిడిలో సిఎం చంద్రశేఖర్‌రావు ప్రదక్షిణ చేస్తూ ఓట్లు అడుక్కుంటున్నారని ఆమె ఎద్దేవాచేశారు. మహిళలకు రక్షణ కల్పించావని మీకు ఓటు వేయాలలా అన్నారు. చట్టవి రుద్ధంగా 18 యేళ్ళలోపు అమ్మాయిలకు వివాహం జరుగుతున్నా ఎందుకు నియంత్రించడలేదని నిలదీశారు. ఆడపిల్లలకు చదువు కోసం కాంగ్రెస్ విద్యా చట్టం తెచ్చింది. కానీ మీ ప్రభుత్వం మాటలకు పరిమితమైంది. కెజి టుపిజి ఉచిత విద్య ఏమైంది కెసిఆర్ అని ప్రశ్నించారు. కనీస అవసరాలు లేక ఆడపిల్లలు చదువు మధ్యలోనే ఆపివేస్తున్నారు తెలంగాణలో ఒకే ఒక్క ఆడపిల్ల కవిత మాత్రమే బాగుపడ్డారు. మొదటి క్యాబినెట్‌లో ఒక్క మహిళ లేదు. రెండో క్యాబినెట్‌లో అవకాశం కల్పించారు. మహిళా అభ్యున్నతితోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ ఆలోచన చేస్తుంది. బంగారుతల్లిలేదు బంగారంలేదు పుట్టబోయే ఆడ బిడ్డ మీద ఐదులక్షల అప్పు మాత్రం వేశారు. నిత్యావసర వస్తువుల ధరలు గ్యాస్ ధరలు పెరగడంతో మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇది చేతగానికి ప్రభుత్వం మహిళలను మోసం చేసిన ప్రభుత్వం మహిళలకుస్థానిక సంస్థలలో 33శాతం ఉన్న రిజర్వేషన్ 50శాతంకు పెంచినది కాంగ్రెస్ ప్రభుత్వం టికెట్లకేటాయింపులో కమ్మలకు బిసిలకు ప్రాధాన్యత ఇంకా ఎక్కువ ఇవ్వాల్సి వుండే అందుకే కెసిఆర్ ఎన్ని చెప్పిన ఎవ్వరు నమ్మరు. విలేకరుల సమావేశంలో షమమహ్మద్, కల్వల సుజాత, భవానిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టులో ఎండుతున్న పంటలు

## నీటి విడుదలకు రైతాంగం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. వానాకాలం సాగు నిమిత్తం సాగర్ నుండి పది రోజుల పాటు అధికారులు నీటిని విడుదల చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం వరి పంట అత్యధిక శాతం పొట్ట దశలో ఉంది. భూగర్భ జలాలు అంతంత మాత్రంగానే ఉండగా, మరో వైపు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీనికి తగినట్లుగా ఇప్పుడు సాగర్ నీటి విడుదలను కూడా నిలిపేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాల్వ కింద దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఇందులో ముందస్తుగా దాదాపు 80 వేల ఎకరాల్లో నాట్లు వేయగా, అవి వరి ఈత, గింజ పోసుకునే దశలో ఉన్నాయి. మరో 1.20 లక్షల ఎకరాల్లో ఆలస్యంగా నాట్లు వేయడంతో అవి చిరు పొట్ట దశలో ఉన్నాయి. వీటికి దాదాపు నవంబరు మొదటి వారం వరకూ నీరు అవసరం ఉంటుంది. అయితే దాదాపు పది రోజులుగా నీటి సరఫరాను నిలిపివేయడంతో పంటలు ఎండిపోయి దిగుబడులు రావని రైతులు చెబుతున్నారు. ఒక్క ఎకరంకు 20 నుండి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న వరి పంట ఎండిపోతోందని కన్నీటి పర్యాంతమవుతున్నారు. చేతికి వచ్చే సమయంలో నీటిని విడుదల చేయకపోయినట్లయితే ఆరుగాలం పడిన కష్టం, పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందని రైతులు వాపోతున్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు సమర్థంగా నిర్వహణకు అంతా సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అంతా సిద్ధం చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ వివరించారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్, డైరక్టర్ ఎలక్షన్ పంకజ్ శ్రీవాస్తవ, తెలంగాణ సిఈఓలతో పాటు జిల్లాల ఎన్నికల అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికల సందర్భంగా నవంబరు 3వ తేది నుంచి నామినేషన్లు వేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆర్ఓ కార్యాలయం వద్ద లా అడ్ ఆర్డర్ నామినేషన్ సందర్భంగా అఫిడవిట్ పరిశీలన, క్లైమ్ అండ్ ఆబ్జెక్షన్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, నిఘా, సీజ్ చేసిన మొత్తం విడుదలకు జిల్లా పిర్యాదుల కమిటీ ఏర్పాటు పనితీరు, మద్యం వివరాలు, ఈవిఎం ర్యాండమైజేషన్ ఇతర ఎన్నికల ఏర్పాట్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ నగదు, ఆభరణాలు, మద్యం, గంజాయి, మత్తు పదార్థాలను పట్టుకునేందుకు నియోజకవర్గానికి మూడు బృందాలు 24 గంటల పాటు నిఘా ఉండేందుకు 105 బృందాలను ఏర్పాటు చేసినట్లు, వారికి తగిన శిక్షణ కూడా ఇచ్చామన్నారు. టీంలో సగం మందిని కేంద్ర బలగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధం లేని నగదు, ఆభరణాలు జిల్లా ఫిర్యాదుల కమిటీ ద్వారా విచారణ చేసి బాధిత వ్యక్తులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 128 కేసులకు గానూ 99 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. 10లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేసిన 12 కేసులను ఐటిశాఖకు నివేదించినట్లు తెలిపారు.

సీజ్ చేసిన మొత్తం ప్రజలకు ఇబ్బంది కాకూడదనే ఉద్దేశ్యంతో జిల్లా ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేసినట్లు డైరక్టర్ పంకజ్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా విచారణ చేసి రోజువారీగా విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. నవంబరు 3వ తేది నుంచి నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా తీసుకోవాలన్నారు. ఆర్ఓ కార్యాలయంలో లా అండ్ ఆర్డర్, సెక్యురిటీ ఆరేంజ్‌మెంట్ పోలీసు నోడల్ అధికారి రేపటిలోగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు కమిషనర్ వివరించారు. అంతేకాకుండా సిసి టీవి వీడియోగ్రఫి, వాల్ క్లాక్‌లు కూడా ఏర్పాటు, ఈనెల 31లోగా ఏర్పాటు చేస్తామని, అఫిడవిట్ పరిశీలన చేసేందుకు ఆర్ఓలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారంగా అన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు అందులో కొన్ని ఇప్పటికే ఏర్పాటు పూర్తిచేసినట్లు రోనాల్డ్‌రోస్ కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిపి సందీప్‌శాండిల్య, అదనపు సిపి విక్రమ్‌సింగ్‌మ మాన్, జిల్లా కలెక్టర్, డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి, అదనపు కమిషనర్ శంకరయ్య, నోడల్ అధికారులు డిప్యూటీ కలెక్టర్‌లు, అదనపు కమిషనర్ స్నేహ శబరీష్‌లు పాల్గొన్నారు.

# పారదర్శకత, జవాబుదారీతనం రైల్వే ఉద్యోగుల ప్రత్యేకత

## సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ కెవి చౌదరి




**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** పారదర్శకత, జవాబుదారీతనం ద.మ.రైల్వే ఉద్యోగుల ప్రత్యేకతలని సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ కెవి చౌదరి అన్నారు. ద.మ.రైల్వే నిఘా విభాగం చేపడుతున్న ప్రివెంటివ్ విజిలెన్స్ కార్యకలాపాలను అభినందించారు. సోమవారం ద.మ. రైల్వే అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చౌదరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన 56వ విజిలెన్స్ బులెటిన్ అనిమిషను విడుదల చేశారు. అనంతరం ద.మ.రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మల్ఖేడే అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ద.మ.రైల్వే నిఘా విభాగం చేపడుతున్న నేరపరిశోధన, నిఘా కార్యక్రమాలతో ప్రయాణికులకు మరింత భద్రతతో కూడిన సౌకర్యాలు అందుతాయన్నారు. సంస్థాగత సామర్థ్యంలో మొత్తం మెరుగుదలలో ఈ కార్యకలాపాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, రైల్వే బోర్డు మార్గదర్శకత్వంలో 3 నెలల పాటు ప్రివెంటివ్ విజిలెన్స్ కార్యకలాపాలను నిర్వహించడానికి వీలుగా జోన్ మొత్తంను ఫోకస్ ఏరియాలుగా కవర్ చేయడంలో కచ్చితమైన ప్రణాళిక కోసం చేస్తున్న కృషికి గాను రైల్వే విజిలెన్స్ విభాగాన్ని అభినందించారు. ఈ ప్రచారంలో గణనీయమైన ఫలితాలను సాధించేందుకు అందరూ చరుకుగా పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ద.మ.రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మల్ఖేడే మాట్లాడుతూ చీఫ్ విజిలెన్స్ కమిషన్, రైల్వే బోర్డు దిశా నిర్దేశం మేరకు నిర్వహిస్తున్న నిఘా అవగాహన విధానాలను వివరించారు.

# డీఎస్‌సీకి 1,77,502 దరఖాస్తులు: ఎన్నికల తరువాతే పరీక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ కోసం నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ)కి దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. దరఖాస్తుల సమయం ముగిసే సమయానికి 1,77,502 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. పేమెంట్ చెల్లించడానికి శుక్రవారంతో గడువు ముగియగా.. దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి శనివారం వరకు అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాలని నిర్ణయించిన పరీక్షలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులకు డీఎస్‌సీ నిర్వహించాలని నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్‌సీ పరీక్షలను నిర్వహించడం కష్టంగా ఉండనున్న నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని అధికారులు నిర్ణయించిన విషయం తెలిసిందే. పరీక్షలను ఎప్పుడు నిర్వహిస్తారనేది తరువాత ప్రకటిస్తామని అధికారులు ప్రకటించారు.

## విష్ణుకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం: మంత్రి హరీశ్‌రావు



విష్ణు ఇంటికి వెళ్లిన మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రావాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారంనాడు జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటికి ఆయన వెళ్లారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌ను బిఆర్ఎస్‌లోకి మంత్రి ఆహ్వానించారు. విష్ణుకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన మాతో కలిసి పనిచేశారని చెప్పారు. బిఆర్ఎస్‌లో చేరాలని విష్ణుని కోరామని, దానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే పి.జనార్ధన్‌రెడ్డి (పిజేఆర్) అనే విధంగా ఉండేదని, కాంగ్రెస్‌తమను అవమానించిందని విష్ణు బాధపడ్డాడు అని తెలిపారు. అనేక ఉద్యమాల్లో ఆయన మాతో కలిసిపోరాడారని, పట్టపగలు డబ్బు కట్టలతో దొరికిన వ్యక్తి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, అతడు సీట్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఈ రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉంటే బాగుంటుందనేది ప్రజలుగుర్తించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకివస్తే రాష్ట్రం నాశనం అవుతుందన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణవాదులకు, ద్రోహులకు మధ్య జరుగుతున్నాయన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి జూబీహిల్స్ నుంచి కాంగ్రెస్ టికెట్‌ను ఆశించగా నిరాశే మిగిలింది. అక్కడ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్ ఆ పార్టీ టికెట్ కేటాయించింది. ఈ క్రమంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విష్ణు ఆదివారం సిఎం కెసిఆర్‌ను కలిశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు ఆయన నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు.

# నవంబర్ 4 నుంచి ఆన్‌లైన్‌లో జ్యుడీషియల్ పోస్టుల హాల్ టికెట్లు: హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్

**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** నవంబర్ 4న జరిగే జ్యుడీషియల్ సర్వీసెస్‌కి సంబంధించిన టైపిస్ట్, కాపీయిస్ట్ పోస్టులకు పరీక్షల హాల్ టికెట్లను అందుబాటులో ఉంచారు. అర్హులైన అభ్య ర్థులు హాల్ టికెట్లను హైకోర్టు వెబ్‌సైట్ టీఎస్ హెచ్‌సీ.గవ్.ఇన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రార్ తెలిపారు. అదనపు సమాచారం కోసం 040 23688394 నంబరును సంప్రదించాలని సూచించారు.

# కూకట్‌పల్లి సీటు జనసేనకు ఇవ్వొద్దని బిజెపి కార్యాలయం వద్ద నిరసన

**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** బిజెపిలో టికెట్‌లు ప్రకటించకుండానే లొల్లి మొదలైంది. బిజెపి, జనసేన పొత్తు పార్టీలో చిచ్చు రేపుతుంది. పొత్తులో భాగంగా కుకట్‌పల్లి నియోజకవర్గాన్ని జనసేనకు ఇస్తున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు బిజెపి కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. కూకట్‌పల్లి గడ్డ, బిజెపికిఅడ్డా అంటూ నినాదాలు చేశారు. ఈ సీటును జనసేకు ఇస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి మాట్లాడుతూ జనసేనకు కూకట్‌పల్లి సీటు కేటాయిస్తారని వార్తలు వస్తున్నాయని, మా నేతలు అదే పేర్కొంటున్నారని, అయితే జనసేనకు ఇస్తే ఊరుకునేది లేదన్నారు. బిజెపి గుర్తు మీద ఎవరు పోటీ చేసిన గెలుస్తామని, ఇది మా నాయకులకు తెలిపేందుకు నిరసన తెలుపుతున్నామన్నారు. జనసేనకు ఆ స్థానాన్ని కేటాయించి తమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయవద్దన్నారు. కూకట్‌పల్లి స్థానాన్ని జనసేనకు కేటాయించడం అంటే బిఆర్ఎస్‌ను గెలిపించడమేనని అన్నారు.

# మోసగించేందుకే బిసి ముఖ్యమంత్రి

## రాహుల్ ప్రధాని అయితే బిసి కులగణన

## బిజెపి రిమోట్‌కంట్రోల్ మోహన్ భగత్ వద్ద ఉంది: వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త:** బిసిలను మోసం చేయడానికి బిజెపి తెరపైకి బిసి ముఖ్యమంత్రి ప్రతిపాదన తీసుకొచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్ తొలగిస్తామని బిజెపి అంటున్నది ఇదేం లెక్క అని ప్రశ్నించారు. మోదీ బిసి మంత్రిత్వశాఖను పెట్టాలని కోరినా ఏర్పాటు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసి వర్గానికి చెందిన బండిసంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని పెట్టింద్రు ఎన్నికలలో ఓట్లకోసమే బిసి సిఎం డ్రామా చేస్తున్నారు, బిసి రిజర్వేషన్ పెంచాలని క్రిమిలేయర్ ఎత్తివేయాలని వేయాలని కోరాం అని అన్నారు. బిసిలో నోట్లో మన్నుకొట్టేపాలసీలు చేస్తున్నారని ఆవేదన చెందారు. బిసి కులగణ రాహుల్ ప్రధానమంత్రి అయితే చేస్తాదని కెసిఆర్ బిసి కులగనణ చేసి ఎందుకు బయటపెడత లేదని నిలదీశారు. బీహార్‌లో నితీష్ గనణ చేశారు. తమిళనాడు, ఒరిస్సాలలో కూడా గణన చేస్తున్నారు. బిజెపి ఏం హామి ఇచ్చినా నాగపూర్‌లో దాని రిమోట్ మోహన్‌భగత్ చేతిలో వుంటదని ఎద్దేవా చేశారు. అంబర్‌పేట టికెట్టు ఆశించిన నూతి శ్రీకాంత్‌కు టికెట్ ఇవ్వకూడదని నేనే చెప్పాను రోహిన్‌రెడ్డిని గెలిపించుకుంటాం అని అన్నారు. నన్ను తిట్టినోడికి కొట్టినోడికి నేను టికెట్టు ఇప్పించాలా అని ప్రశ్నించారు.


# హింసను కాంగ్రెస్ ఎప్పుడు నమ్మకోదు

## ప్రభాకర్‌రెడ్డిపై దాడిచేసిన ఘటనపై పారదర్శకంగా విచారణ జరపాలి: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త:** దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన సంఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ హింసను ఎప్పుడు నమ్మకోదని ఆయన ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అహింస మూల సిద్ధాంతంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. కత్తితో దాడిచేసిన వ్యక్తి ఎవరైనా కేసు నమోదు చేసి అరెస్టు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విషయాలు బయటపెట్టాలనిఅనిఆయన కోరారు.

**బిజెపి కార్యకర్త దాడిచేశారని ప్రాథమిక సమాచారం : చామల కిరణ్ కుమార్‌రెడ్డి**

దుబ్బాకలో కొత్తప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తి



బిజెపికి చెందిన కార్యకర్త అని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆ వ్యక్తిని రఘు నందన్‌రావు కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌వ్యక్తి అని బిజెపి ప్రచారం చేయడం దుర్మార్గం ప్రజలను తప్పుదోవ పట్టించడం అని ఆయన అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే. దుబ్బాక ఘటనపై డిజిపి స్పందించాలి. దుబ్బాక ఘటనను ఖండిస్తున్నాం.

# భౌతికదాడులు హేయమైన చర్య

## ప్రభాకర్ రెడ్డిని పరామర్శించిన మంత్రులు హరీశ్,తలసాని

**హైదరాబాద్ (కంటోన్మెంట్), అక్టోబర్ 30 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ వ్యక్తులపై భౌతికంగా దాడులు చేయడం సరైంది కాదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరిశ్ రావ్ తెలిపారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి సూరంపల్లిలో రాజు అనే వ్యక్తి కత్తితో ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన కొత్త ప్రభాకర్ రెడ్డిని సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రులు హరిశ్‌రావ్, తలసాని, శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, జగదీశ్వర్ రెడ్డిలు యశోధ ఆసుపత్రికి తరలివచ్చి ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని పరామర్శించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి గత 10 సంవత్సరాల నుంచి మెదక్ ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. సౌమ్యుడుగా ఉన్న ప్రభాకర్ రెడ్డిపై దాడి జరగడం బాధకరమన్నారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డికి ఎలాంటి ప్రాణాపాయం లేదని డాక్టర్లు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. కడుపులో రక్త ప్రహసం సమస్య ఉందని వైద్యులు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి దాడిలో సెక్యూరిటీకి కూడా గాయాలైయ్యాయన్నారు.

**యశోధ ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న బిఆర్ ఎస్ నేతలు:** ఎంపీ దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మెదక్ పార్లమెంట్ పరిధి, దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆసుపత్రి ఎదుట నిలబడి బిజెపి రౌడీల్లారా కబర్ధర్, బిజెపి ఎమ్మెల్యే రఘునం దన్ రావ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఉత్తరమండలం పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా యశోధ ఆసుపత్రి వద్ద బారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు

## ఇరువురిపై కేసు నమోదు: సిఐ కృష్ణ



**దుబ్బాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తి పోటు దాడి జరిగిందన్న విషయంలో దుబ్బాక మండల కేంద్రానికి చెందిన పెద్ది నవీణ్ అనే వ్యక్తి యొక్క ఫోన్‌లో దాడి జరిగిన దానిపై అభ్యంతరకరమైన సోషల్ మీడియాలో పోస్టులు, స్టేటస్ పెట్టడం జరిగింది. ఈ విషయంపై దుబ్బాక పట్టణ బిఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహానికి గురై నవీణ్ అనే వ్యక్తిపై దాడి చేయడం జరిగింది. అభ్యంతర కరమైన పోస్టులు పెట్టిన నవీణ్‌పై బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నవీణ్ అనే వ్యక్తిని కొట్టినటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలపై నవీణ్ పోలీస్‌లకు ఫిర్యాదు చెయ్యడం జరిగింది. ఇట్టి విషయంలో ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు ఎవరైన పోస్టు చేస్తే వరిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# సిపిఎస్ రద్దుకై నవంబర్ 3న మార్చ్ టు పార్లమెంట్: టిఎస్ యూటీఎఫ్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. సీపీఎస్‌ను రద్దు చేయాలని, పీఎఫ్ఆర్‌డీఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌టీఎఫ్‌ఐ), కాన్ఫడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్(సీపీజీఈడబ్ల్యూ) వంటి సంఘాలు ఇచ్చిన జాతీయ పిలుపులో భాగంగా నవంబర్ 3న సీపీఎస్ రద్దు కోరుతూ మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను మానుకోవాలని, దేశవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వా లని, వారిని రెగ్యులరైజ్ చేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. నవంబర్ 3న రాంలీలా మైదానంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ర్యాలీని నిర్వహించి అనంతరం బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పాత పెన్షన్ పునరుదరణపై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని, రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్‌పై అదనపు చార్జీల అధికారం రాష్ట్రాలకు లేదు

## కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖచే నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** విద్యుత్‌పై పన్నులు, లేదా సుంకాలను విధించే అధికారం రాష్ట్రాలకు లేదని కేంద్రం స్పష్టం చేసింది. బొగ్గు, సోలార్, జల, పవన్ తదితర వనరుల నుండి ఉత్పత్తి చేసే విద్యుత్ విషయమై కొన్ని రాష్ట్రాలు సుంకాలు, పన్నులు వసూలు చేయడం చట్ట, రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అభివృద్ధి పేరుతో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఉత్పత్తిపై అదనపు చార్జీలు విధిస్తున్నాయని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని తేల్చిచెప్పింది. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వాటర్ సెస్ అని చెబుతున్నప్పటికీ దానిన విద్యుత్ ఉత్పత్తిపై విధించే పన్నుగానే పరిగణించాల్సి ఉంటుందని పేర్కొంది. రాజ్యాంగంలోని షెడ్యూల్ 7లో లిస్ట్ 2లోని 45 నుండి 68 అంశాల్లో ఈ విషయం స్పష్టంగా ఉందని వివరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం విద్యుత్ విక్రయం, వినియోగంపై మాత్రం పన్నులు విధించాలని వెల్లడించింది. అలాగే రాష్ట్రానికి వెలుపల సరఫరా అయ్యే వస్తు, సేవ లేదా రెంటింటిపై పన్నులు లేదా, సుంకాలను విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదనే విషయాన్ని రాజ్యాంగంలోని 286 ప్రకరణలో ఉందని తెలియచేసింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం వినియోగించే, ప్రభుత్వ అవసరాలకు కొనుగోలు చేసే విద్యుత్‌పై పన్నులు విధించడంపై 287, 288 ప్రకరణలు నిషేధిస్తున్నాయని పేర్కొంది.

# కర్ణాటకలో విద్యుత్‌కు ఎలాంటి హామీ కాంగ్రెస్ ఇవ్వలేదు

## దమ్ముంటే డికె సవాల్ బిఆర్ఎస్ నాయకులు స్వీకరించాలి: మల్లురవి

**హైదరాబాద్, అక్టోబర్30, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అంటే నమ్మకం, కర్నాటకలో కాంగ్రెస్ విద్యుత్ విషయంలో హామి ఇవ్వలేదు బిఆర్ఎస్ పార్టీ అంటే ద్రోహం అని మల్లురవి ఒక ప్రకటనలో నిందించారు. బిఆర్ఎస్ నాయకులు కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సవాల్ స్వీకరించి కర్నాటకకు వెళ్లి చూసివచ్చే దమ్ము వుందా అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి ఒక ప్రశ్నించారు. కర్నాటకలో విద్యుత్ అంశాన్ని కెసిఆర్, కెటిఆర్ హరీష్ రావులు తప్పుడు ప్రచారం చేసి లబ్ది పొందాలని చూస్తున్నాయి. ఐదు గ్యారెంటీల విషయంలో మాత్రమే హామి ఇచ్చారు. వాటిని వంద రోజుల్లో అమలు చేసి చూపించారు.

బిఆర్ఎస్ అమలు చేస్తున్నామని చెబుతున్న ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన విషయం తెలంగాణ ప్రజలకు తెలుసు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో బిఆర్ఎస్ నాయకులను డికె శివకుమార్ సవాల్ చేశారు. దమ్ముంటే వెళ్ళండి డికె శివసవాల్ స్వీకరించండని హితవు చెప్పారు.

# ఎంపి పభాకర్‌రెడ్డిపై ఇసి చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నా: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** బిఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఖండించారు. ఈ ఘటనపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ట్విటర్ వేదికగా స్పందించిన కెటిఆర్... నిరాశతో ఉన్న కాంగ్రెస్ భౌతికదాడులకు దిగుతోందని ఆరోపించారు. మా నేతలను భౌతికంగా అంతం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో హింస,దాడులకు తావు లేదని పేర్కొన్నారు.

# కరీంనగర్ సిపిగా అభిషేక్ మహంతి, జిల్లా కలెక్టర్‌గా పమేలా సత్పతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా అభిషేక్ మహంతిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. 2011 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి మహంతి మొదట్లో ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశారు. తర్వాత ఆయనను తెలంగాణకు కేటాయించారు. కడప జిల్లా ఎస్పీగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన రాచకొండ ట్రాఫిక్ వన్ డిసిపిగా విధులు నిర్వహిస్తున్నారు. 2015 బ్యాచ్‌కు చెందిన పమేలా సత్పతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

# కాంగ్రెస్,బిజెపి మాటలు వింటే నిండా మునుగుడే

## బాన్సువాడ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** రైతుబంధు దుబారా,వృథా అంటూ కాంగ్రెస్ ఆరోపిస్తుందని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రస్తావించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో సోమవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. రైతుబంధు ఉండాలా? వద్దా? అని ప్రశ్నించారు. రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే బిఆర్ఎస్ ప్రభుత్వమని పేర్కొ న్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా రుణమాఫీ లేదని,తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని తెలిపారు. రూ.37వేల కోట్ల రూపాయల రుణమాఫీ రెండు దఫాలుగా చేశామని చెప్పారు. కాంగ్రెస్ ఫిర్యాదుతో కొందరికి రైతుబంధు ఆగిందని, ఎన్నికలు అవగానే అందరికీ రైతుబంధు అందుతుందని పేర్కొన్నారు. కర్ణాటకలో కరెంట్ కొరతపై సిఎంకెసిఆర్ మాట్లాడుతూ కర్ణాటకలో 24 గంటల కరెంట్ ఇస్తమని కాంగ్రెస్ ఓట్లు వేయించుకున్నదని తీరా ప్రజలు గెలిపించాక 5 గంటలే కరెంట్ ఇస్తున్నారని, దీంతో రైతులు గోస పడుతున్నారన్నారు.అక్కడ కరెంటు లేక పంటలకు నీళ్లు చాలడం లేదని రైతులు పురుగుల మందు తాగి చచ్చిపోతమంటున్నారని తెలిపారు. దేశంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే, ప్రధాని నరేంద్రమోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24 గంటల కరెంట్ లేదన్నారు. ఎన్నికలో పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు కొంచెం మనసు బాగా లేదు. కారణం ఏంటంటే మనం ప్రజల కోసం పనిచేసుకుంటూ వెళ్తున్నాం, సమస్యలపై యుద్ధం చేస్తున్నాం. శత్రువులను సైతం ఇబ్బంది పెట్టలేదు. శ్రీనివాస్‌రెడ్డి ఎలా అయితే అజాతశత్రువుగా బాన్సువాడలో ఉంటరో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా రాష్ట్రంలో కలిగే ఉన్నాం. దురదృష్టం ఏంటంటే.. చాతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు,చాతగాని వెదవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్రంలో హిందూ,ముస్లింలు అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉంటారని కెసిఆర్ పేర్కొన్నారు. కొందరు ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూసినా... తెలంగాణలో సాధ్యం కాలేదన్నారు. రాష్ట్రంలో వెయ్యి జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేశామని ముస్లింల కోసం కూడా ప్రత్యేక గురుకులాలు,కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రారంభంలో ఎన్నో కష్టాలు పడ్డామని గుర్తు చేసిన కెసిఆర్.. కరెంట్, తాగునీరు,సాగునీరు వంటి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించామన్నారు. చిత్తశుద్దితో పనిచేయడం వల్లే అద్భుత ఫలితాలు సాధించామని పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. సభ అనంతరం కెసిఆర్ ప్రభాకర్‌రెడ్డిని ఫోన్‌లో పరామర్శించారు.

# ప్రభాకర్‌రెడ్డిపై దాడి ఘటనపై పారదర్శకంగా విచారణ జరపాలి

## బిఆర్ఎస్, బిజెపి కుట్రలు పన్ని కాంగ్రెస్‌పై నిందలు మోపడం సిగ్గుచేటు: తీవ్రంగా స్పందించిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ పచ్చి అబద్దాల కోర్ అని, ఎన్నికలలో ఓడిపోతామన్న భయంతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుట్రలు పన్ని ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన మొండికత్తి దాడిని కాంగ్రెస్‌పై నిందలు మోపుతున్నారని టిపిసిసి చీఫ్ ఎ.రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. దాడికి పాల్పడిన వ్యక్తి బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అనుచరుడని, దీనిని కప్పిపుచ్చి సిఎం కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ దాడి చేయించిందన నిందలు వేయడం దుర్మార్గమని ఆరోపించారు. సోమవారంరాత్రి గోల్నాలోని పరేల్ గార్డెన్‌లో అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి సారథ్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ హింసను ప్రోత్సహించదని, శాంతికి కట్టుబడి ఉంటుందని, సిఎం కెసిఆర్ మాత్రం కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓటమిభయంతో నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మొండికత్తి దాడిపై సిఎం కెసిఆర్ కాంగ్రెస్ పార్టీకి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



సోమవారం అంబర్‌పేట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎంపి విహెచ్. అంబర్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్‌రెడ్డి తదితరులు

అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, మహాత్మజ్యోతిరాజ్ పూలే స్టేడియం నిర్మిస్తామని, అంబర్‌పేట టికెట్ ఆశించిన లక్ష్మణ్ యాదవ్‌కు మంచి అవకాశం కల్పింస్తామని హామీ ఇచ్చారు. అంబర్‌పేటలోనే పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించి ఇస్తామని అన్నారు. రోహిన్‌రెడ్డి ఓటు వేస్తే తనకు వేసినట్లేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. బతుకమ్మకుంట కబ్జానుంచి కాపాడాలని, వచ్చే సంవత్సరం బతుకమ్మ వేడుకలను బతుకమ్మకుంటలోనే ఆడితీరుతామని స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ భూకబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. రోహిన్‌రెడ్డిని గెలిపించే బాధ్యతను తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిన్‌రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిపెరిగిన గడ్డ అంబర్‌పేట అని, ఇక్కడి ప్రజల అండతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబర్‌పేటనియోకవర్గానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ గ్రేటర్ అధ్యక్షుడు మోతే రోహిత్, మాజీ కార్పొరేటర్లు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, పుల్ల నారాయణ స్వామి, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, యాదగిరిగౌడ్, రామ్మోహన్‌రావు, కె.గోవర్ధన్‌రెడ్డి, అభిజిత్ యాదవ్, ఫరీన్, గడ్డం శ్రీధర్‌గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చుట్టూ రాజకీయం

## ఎన్నికల్లో అన్నదాతలపైనే ఆశలు

## వివిధ అంశాలపై హామీలు

## నాలుగు రాష్ట్రాల్లో వ్యవసాయాస్త్రం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మిజోరం మినహా తెలంగాణతో పాటు, మరో మూడు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రైతుల చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వీటిపై రైతుల ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. రైతుల ఆత్మహత్యలకు గల కారణాలపై కొన్ని అంశాలను పార్టీలు పరిగణలోకి తీసుకుని వాటికే అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి. రైతులను కేంద్రంగా చేసుకుని వారిని ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో మెజార్టీ ఓటర్లు రైతులు అయినప్పటికీ, వారి ఉత్పత్తి సాపేక్షంగా తక్కువగా ఉంది. ఇతర మూడు రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణకు సాపేక్షంగా అధిక ఆదాయాలు ఉన్నందున, వ్యవసాయ అంశం వాటిల్లో విభిన్నంగా ఉంటుంది. ప్రతీ రాష్ట్రంలోనూ రైతులే ఎక్కువ మంది ఓటర్లుగా ఉన్నట్లు అధికారిక వివరాలు వెల్లడిస్తున్నాయి. రైతుల వివరాలను పరిశీలిస్తే మధ్యప్రదేశ్‌లో 72.4 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 70 శాతం, రాజస్థాన్‌లో 62 శాతం, తెలంగాణలో 60 శాతం చొప్పున ఉన్నారు. ఇదే సమయంలో స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో వ్యవసాయం వాటా మధ్యప్రదేశ్‌లో 36.3 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 32 శాతం, రాజస్థాన్‌లో 24 శాతం, తెలంగాణలో 21 శాతంగా ఉంది. తలసరి ఆదాయం విషయానికి వస్తే ఛత్తీస్‌గఢ్‌లో రైతుల వార్షిక తలసరి ఆదాయం 1.3 లక్షల రూపాయలు కాగా, మధ్యప్రదేశ్‌లో 1.4 లక్షల రూపాయలు, రాజస్థాన్‌లో 1.6 లక్షల రూపాయలు ఉండగా, తెలంగాణలో మాత్రం 3.1 లక్షల రూపాయలుగా ఉండటం విశేషం. రాష్ట్రాల సాగు పరిస్థితులను పరిశీలిస్తే మధ్యప్రదేశ్‌లో అధిక వ్యవసాయ ఉత్పత్తి, స్థిరమైన ఆదాయమే ధ్యేయంగా రైతులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి వృద్ధి మందగించింది. అస్థిరమైన రుతుపవనాలు సోయాబీన్, పత్తి, పప్పులతో సహా అనేక పంటలపై తీవ్రంగా ప్రభావితం చేశాయి. దీంతో జాతీయ సోయాబీన్ ఉత్పత్తిలో 50 శాతం ఆ రాష్ట్ర వాటాగా ఉంది. దీంతో ఈ సాగును పంటల బీమా పరిధిలోకి తీసుకువచ్చేందుకు హామీ ఇస్తున్నాయి. అలాగే ఛత్తీస్‌గఢ్‌లో వరి కొనుగోలు ధర క్వింటాల్‌కు 2,500 రూపాయలు ఇవ్వడం, రైతులందరికీ ఏడాదికి ఎకరాలకు 9 వేల రూపాయలు, ఆవు పేడను కిలో 2 రూపాయలకు, గోమూత్రాన్ని రైతుల నుండి నిర్ణీత ధరకు సేకరించడం, ధాన్యం సేకరణపై దృష్టిపెట్టాయి. రాజస్థాన్‌లో ప్రధానమైన గోధుమ, శనగ, వేరుశెనగ, ఆవాలు, మూంగ్, సోయాబీన్‌కు ఇన్‌పుట్, కూలీ ఖర్చులు పెరగడంతో అందుకు అనుగుణంగా మద్దతు ధరలు కల్పించడం, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్‌లు వంటి అంశాలపై పార్టీలు ఆధారపడ్డాయి. ఇక తెలంగాణ విషయానికి వస్తే రాష్ట్రంలో రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి వాటిపై పార్టీలు ఆధారపడ్డాయి. అలాగే పంటల బీమా, కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు తదితర వాటిని అమలు చేసే దిశగా వివిధ పార్టీలు రైతుల ఓట్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు రైతులనే కేంద్ర బిందువుగా చేసుకుని వారిని తమకు అనుకూలంగా మరల్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం ఆర్థిక సాయం, రుణాల మాఫీ వంటి రకరకాల హామీలు ఇస్తున్నా ప్రధానంగా రైతుల పంటలకు గిట్టుబాటు కల్పించేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు గిట్టుబాటు కాని పరిస్థితుల్లో దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వాలు మరో 400 నుండి 700 రూపాయల వరకూ ఇచ్చే విషయంలో మాత్రం ఏ రాజకీ పార్టీ ఎటువంటి హామీ ఇవ్వడం లేదని రైతులు అంటున్నారు.

# రాష్ట్రంలో కూరగాయల కొరత

**ఇతర రాష్ట్రాల పైనే ఆధారం**

**మహారాష్ట్ర నుండి క్యాలీప్లవర్ , యూపీ మిర్చి, జైపూర్ టమోట దిగుమతి, పట్టించుకోని ఉద్యాన శాఖ**

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో వినియోగించే కూరగాయలకు ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించాల్సిన ఉద్యాన శాఖ ఉదాసీనవైఖరి అవలంబిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా కూరగాయలకు ఇతర రాష్ట్రాలే దిక్కవతున్నాయి. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగినసమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చి మిర్చికి కూడా ఇతర రాష్ట్రాల నుండే దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా మహారాష్ట్ర నుండి క్యాలీప్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణలోకి వస్తోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి కూరగాయలు సరఫరా తగ్గడంతో దాని ప్రభావం తెలంగాణలో కూరగాయల ధరలు, వినియోగంపై పడినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్‌లోని సంబాల్ మార్కెట్ నుండి పచ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీప్లవర్ హైదరాదాబాద్‌తో సహా తెలంగాణలోని పలుపట్టణాలకు వస్తున్నాయని మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో దాదాపు అన్ని కూరగాయలు సాగు చేసే అవకాశం ఉన్నా ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా టమాటా, ఉల్లి తదితర పంటలు రాష్ట్రంలో అంతంత మాత్రంగా సాగవుతుండటంతో వాటిని కూడా ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిసిన్తఇ ఉంది. పైగా రాష్ట్రంలో పండించే టమాటా సాగు విషయంలో ఒక ప్రణాళిక లేకపోవడంతో వాటి ధరల్లో హెచ్చు తగ్గులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల ధరలు గత నెలతోపోలిస్తే చెప్పకోదగ్గ స్థాయిలో పెరిగాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో బెంగుళూరు టమాటా 45 రూపాయలు పలుకుతోంది. బీన్స్ అయితే 80 రూపాయలు దాటింది. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు 1,650 క్వింటాళ్లువస్తోంది. అయితే ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యానశాఖనిర్లక్ష్యం కారణంగా ఇతరరాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# బిజెపిలో పొత్తుల చిచ్చు:తలనొప్పిగా మారనున్న మూడో లిస్టు

**కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి కోసం జనసేన పట్టు...ససేమిరా అంటున్న స్థానిక నాయకులు, నర్సాపూర్ టికెట్ గోపి, సికింద్రాబాద్‌పై సీనియర్ నేతల పట్టు**

**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్నాయి. కానీ బిజెపి మాత్రం అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం జరుగుతుంది. మరో రెండు మూడు రోజులు అయితే నామినేషన్ల పర్వం ప్రారంభం కానుంది. కానీ ఇప్పటి వరకు బిజెపి పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించలేదు. రెండు జాబితాలను సులువుగా ప్రకటించిన బిజెపి మూడో జాబితా తయారు చేయడం తలకు మించిన భారంగా మారింది. జనసేనతో పొత్తు అంశం విషయంలో రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నారు. జనసేన అడిగిన సీట్లు ఇస్తే స్థానిక నేతలతో ఇబ్బందులు వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. తాము మద్దతు ఇచ్చేది లేదని చెప్తున్నారు. తాము పార్టీ మారుతామంటూ పార్టీకి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నిరసన పర్వం పెరుగుతుంది. అంతేకాకుండా పలువురు సీనియర్ నేతలు సైతం ఈవిషయంలో మద్దతు పలుకుతుండడంతో మూడో లిస్టు తయారు ఇబ్బందికరంగా మారింది. పలువురు నేతలు తమ సెగ్మెంట్‌లను ఇచ్చేది లేదని పట్టుపడుతున్నారు. నర్సాపూర్ స్థానంపై మురళీయాదవ్‌కు కేటాయించడంపై స్థానిక నేతలు భగ్గుమంటున్నారు. ఈ స్థానాన్ని గణేష్‌కు కేటాయించాలన్నారు. అదే విధంగా సికింద్రాబాద్ నియోజకవర్గంపై పలువురు నేతలు ఆశిస్తున్నారు.

ఈ స్థానం ఎవరికి ఇవ్వాలన్న అంశంపై ఇంకా స్పష్ట రాలేదు. ఇక్కడ క్రిస్టియన్ ఓట్లు ప్రభావం చూపనున్నాయి. ఈ క్రమంలో సికింద్రాబాద్‌పై ఇప్పటికే మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, సారంగపాణితో పాటు పలువురు నేతలు ఆశిస్తున్నారు. జుబ్లిహిల్స్ పృవీరపనేని, దీపక్‌రెడ్డి, సనత్‌నగర్ మర్రిశశిధర్‌రెడ్డి, ఆకుల విజయ, కేతినేని సరళ, ముషీరాబాద్ టికెట్ కోసం బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి, ఎంపి లక్ష్మణ్ అనుచరుడు గోపాల్‌రెడ్డిలు, అంబర్‌పేట రేసులో గౌతరంరావు, కృష్ణయాదవ్, ప్రకాష్‌రెడ్డి, గోషామహల్ స్థానాన్ని కోల్పోయిన విక్రంగౌడ్ తనకు జుబ్లిహిల్స్, ముషీరాబాద్, నాంపల్లి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కుకట్‌పల్లి, శేరిలింగంపల్లి స్థానాలకు జనసేనకు ఇస్తే మద్దతు ఇచ్చేది లేదని నేతలు చెప్తున్నారు. ఈక్రమంలో థర్డ్ లిస్టు బిజెపికి తలనొప్పిగా మారింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పార్టీ నాయకత్వం కోరుతుండగా, ఆయన పోటీకి విముఖత వ్యక్తం చేస్తున్నారని సమాచారం.

**మూడో జాబితాకు మరింత సమయం:** మూడో జాబితా తయారీకి సంబంధించి తీవ్ర కసరత్తు జరుగుతుంది. కానీ జబితా మాత్రం ఇప్పట్లో కష్టమేని, మరింత సమయం పట్టేలా ఉందని అంటున్నారు.

### 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 వరకే పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక నియోజకవర్గాల్లో గంట ముందే పోలింగ్ ముగించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. సిర్పూర్, చెన్నూరు,బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి,ములుగు, పినపాక, ఇల్లెందు,కొత్తగూడెం, ఆశ్వారావుపేట,భద్రాచలం స్థానాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. ఈ ప్రాంతాలన్నీ నక్సల్స్‌ప్రభావిత ప్రాంతాలు కావడంతో ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. మిగతా 106 స్థానాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు.




# 'జెంటిల్‌మన్-2' ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్

మెగా ప్రొడ్యూసర్ కెటి కుంజుమోన్ , జెంటిల్‌మన్ ఫిల్మ్ ఇంటరే ్నషనల బ్యానర్‌పై జెంటిల్‌మన్ 2 చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. చేతన్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎ.గోకుల్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. నయనతార చక్రవర్తి, ప్రియాలాల్ కథానాయికలు..



చెన్నై పరిసరాల్లో చిత్రీకరించారు. ఈసినిమా మొదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తయిం ది.. 15 రోజులపటు జరిగిన ఈ షెడ్యూ ల్‌లో చేతన్, నయనతార చక్రవర్తి, ప్రియా లాల్, బాడవ గోపి ,సుధారాణి, సితార, శ్రీలత, కన్మణి, లొల్లు సభ స్వామినాధన్, బేబీ పద్మ రాగం, తది తరులు పాల్గొన్నారు. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ మేజర్ హైలెట్‌గా ఉంటాయ న్నారు. తదుపరి షెడ్యూల్ నవంబర్ 3వ వారంలో ప్రారంభమవు తుందని తెలిపారు. చెన్నై, హైదరాబాద్, పాండిచ్చేరిలో గ్రాండ్‌గా షూటింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. మిగతా షెడ్యూల్స్‌ను మలేసియా, దుబాయ్, శ్రీలంకలో జరుపుతామన్నారు.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# కంటెంట్‌ను నమ్మి తీసిన 'పిండం' : హీరో శ్రీరామ్

ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుబాటి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది.. ఇటీవల మేకర్ పిండం ఫస్టలుక్‌ను విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది.. ఇపుడు టీజర్‌ను విడుదల చేశారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన



కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, దీనికి ముందు నాలుగు సినిమా లు స్టార్ట్‌చేశా మని, అవన్నీ ఇంకా పూర్తికాలేదన్నారు. కానీ రెండు నెలల్లో ఈసినిమా పూర్తయింద న్నారు. కరెక్టర్‌గా మొదలై కరెక్ట్‌గా పూర్తయిందని తెలిపారు. ఇ ంత మంచి నిర్మాతలను నా జీవితంలో చూడలేదన్నారు. మా దర్శకుడు చాలా క్లారిటీ ఉన్న వ్యక్తి అని చెప్పారు. ఈసినిమాలో భాగం కావటం సంతోషం గా ఉందన్నారు. కంటెంట్‌ను నమ్ముకుని చేసిన చిత్రమన్నారు. ప్రముఖ నిర్మాత కోన వెంకట్ మాట్లాడుతూ, ఈచిత్రానికి పనిచేసిన ప్రతిభావంతులైనవారు ఇండస్ట్రీలో ఉండాలన్నారు. ఈచిత్రం మంచి విజయం సాదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత, దర్శకుడు బివిఎస్ రవి, నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి, చిత్ర దర్శకుడు సాయి కిరణ్, ప్రముఖ నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్, హీరోయిన్ ఖుషీ రవి తదితరులు ప్రసంగించారు. ఈచిత్రం హారర్ కథలా ఉంటుందని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని అన్నారు. కథ ఆద్యంతం ప్రస్తుతం, 1990, 1930ల్లో మూడు కాలక్రమాల్లో జరిగేదిగా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# 'హాయ్ నాన్న' ముచ్చట్లు!




నాచురల్‌స్టార్ నాని యూనిక్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం గ్లింప్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మ్యూజికల్ ప్రమోషన్స్ కూడ స్టార్ట్ అయ్యాయి. మొదటి రెండు పాటలు సూపర్‌హిట్లుగా నిలిచాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో సింగిల్‌ను విడుదల చేశారు. ఈపాట నవంబర్ 4న విడుదల కానుంది.. ఈసందర ్భంగా విడుదలచేసిన పోస్టర్ ఆకట్టుకుంది.. నాని, మృణాల్ ఠాకూర్ లవ్లీ కెమిస్ట్రీ ఆకట్టుకుం టోంది.. అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.. శౌర్యున్ దర్శకత్వం వహిస్తున్నారు.. బేబి కియారా ఖన్నా నాని కుమార్తెగా కన్పింనుంది.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈఏడాది డిసెంబర్ 7న తెలుగు, తమిల, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది: విజయ్ దేవరకొండ




యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడోచిత్రంగా క్రైమ్, కామెఈ మూవీ కీడాకోలాతో రాబోతున్నారు.. విజి సైన్మా బ్యానర్ పై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న ఈచిత్రాన్ని కె.వివేక్ సుదాంషు, సాయికృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మిస్తున్నారు. హీరో రానా దగ్గుబాటి సమర్పిస్తు న్నారు. నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెళ్లిచూపులు చిత్రం ద్వారా నన్ను పరిచయంచేసిన దర్శకుడు తరుణ్‌భాస్కర్ అని అన్నారు. ఈచిత్రంలో మంచి టాలెంటెడ్ యాక్టర్స్ కన్పిస్తున్నారని అన్నారు. తరుణ్‌కు తన కథలపై చాలా నమ్మకం ఉంటుదని తెలిపారు. వందశాతం అందరికి నచ్చుతుందని తెలిపారు. నవంబర్ 3న అందరూ థియేటర్లలో చూడాలని అన్నారు. బ్రహ్మానందం, తరుణ్ భాస్కర్, రాగ్ మయూర్, చైతన్యరావు , నిర్మాత సాయికృష్ణ, నిర్మాత శ్రీపాద , రాజా గౌతమ్, వివేక్ సాగర్ మాట్లాడారు.




విక్టరీ వెంకటేష్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలోరూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ సైంధవ్... నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకటేష్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, క్యారెక్టర్ లుక్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా సైంధవ్ విడుదలకు కౌంట్ డౌన్ స్టార్ట్ చేస్తూ మేకర్స్ ఓ బ్రాండ న్యూ పోస్టర్‌ను విడుదలచేశారు. త్వరలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ అద్భుతమైన ఆల్బమ్ రెడీచేశారు.. త్వరలోనే ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో వెంకటేష్ సెలబ్రేషన్స్ మూడ్‌లో ఆనందంగా కన్పించారు.. వచ్చే ఏడాది జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. నవాజుద్దీన్ సిద్ధిఖి,శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా , బేబీసారా, జయప్రకాష్ వంటి భారీ తారాగణం కన్పించనుంది.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# నా కల నెరవేరింది: కత్రినా కైఫ్

యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదత్యచోప్రా రూపొందిస్తున్న చిత్రం టైగర్3.. స్పైయూనివర్స్‌లో తొలి లేడీ స్పై జోయా . ఈపాత్రలో అందాల ముద్దుగుమ్మ కత్రినా కైఫ్ ఒదిగిపోయారు.. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ టైటిల్‌పాత్రలో నటించారు. ఈభారీ బడ్జెట్ చిత్రంలో జోయా పాత్రలో కత్రినా కన్పిస్తారు.. దీపావళి సందర ్భరంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. మనీష్ శర్మ దర్శకుడు.. టైగర్ ఫ్రాంచైజీ మొదలైనప్పటి నుంచి ఈ పాత్రను మనం చూస్తు న్నాం.. హీరో పాత్రకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చి దిద్దారు.. జోయా విషయానికొస్తే.. శత్రువులను చూస్తే భయపడదు. వారిపై భయంకరంగా ఎదురు దాడి చేస్తుంది.. అంతేకాఉద చాలా తెలివైందని తెలుస్తోంది.. ఈపాత్ర కత్రినా మనసుకి ఎంతో



నచ్చిది.. దీంతో ఆమె ఆ పాత్రలో ఒదిగిపోయింది.. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.. తన దేశాన్ని లేదా కుటుంబాన్ని మానవ తావాదాన్ని కాపాడే సందర్భాల్లో ఓ మహిళ ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడుతుందని టైగర్ 3లో చూపించామని, నా కెరీర్‌లో నేనుచేసిన పాత్రలో జోయా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు.. అమ్మాయిలు లేదా మహిళలు ఈసమాజానికి శక్తివంతమైన రక్షకులుగా వ్యవహరిస్తుంటారని, జోయా పాత్ర ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగుతుందన్నారు.. యుద్ధంచేయాల్సి న సమయంలో ఆమె వెనకడుగు వేయదన్నారు. మగాళ్ల కంటే గొప్పగా ఆమె పోరాటం చేసు ందన్నారు.. నా పాత్రనుచాలా గొప్పగా చూపించారని, ఇలాంటి స్పై చిత్రంలో యాక్షన్‌సీక్వెన్సుల్లో నటించటంతో నా కల నెరవేరినట్టు అయ్యిందన్నారు.. నూరశాతం న్యాయంచేయటానికి ప్రయత్నించినట్టు ఆమె చెప్పుకొచ్చింది.. జోయా పాత్ర కోసం రెండు నెలలపాటు శిక్షణ తీసుకున్నానని తెలిపారు.. ప్రపంచంలోనే బెస్ట్ యాక్షన్ టీమ్‌తో కలిసి పనిచేసినట్టు తెలిపారు..

# నాగచైతన్య క్లాప్‌తో కొత్త చిత్రం ప్రారంభం

బేబి ఘన విజయంతో బ్లాక్‌బస్టర్ కాంబోగా పేరుతెచ్చుకున్నారు నిర్మాత ఎస్‌కెఎన్ , దర్శకుడు సాయి రాజేష్.. ఈ కల్ట్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మరో కొత్త సినిమాకు శ్రీకారం చుట్టారు.




యంగ్ హీరో సంతోష్ శోభన్, సోషల్ మీడియా ఫేమ్ అలేఖ్య హీరో హీరో యిన్లుగా నటిస్తున్న ఈసినిమా సోమ వారం స్టార్ హీరో నాగచైతన్య క్లాప్‌తో ప్రారంభమైంది.. దర్శకుడు హరీశ్ శంకర్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ స్క్రిప్టు అందిం చారు. .సుమన్ సాతూరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ప్రారంభోత్స వానికి స్టార్ హీరో నాగచైతన్య తోపాటు పలువురు స్టార్ డైరెక్టర్లు హాజరయ్యారు.. దర్శకుడు చందు మొండేటి కెమెరా స్విచ్చాన్ చేశారు.. తొలి సన్నివేశానికి వశిష్ట మల్లిడి దర్శకత్వం వహించారు. హీరో సుశాంత్, దర్శకుడు హను రాఘవపూడి , రాహుల్ సాంకృత్యన్ మూవీ టీంకు విషెస్ తెలిపారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, బేబి వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే ఆలోచనలో ఉండేవాళ్లమని, బేబి మేకింగ్ టైమ్‌లోనే కొన్ని కథలు అనుకున్నా మని తెలిపారు. అమృత ప్రొడక్షన్స్‌తో కలిసి ఈసినిమా చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు.. నా స్నేహి తుడు సాయి రాజేష్ అద్భుతమైన రైటర్ అని, ఈ కథ విన్నప్పటి నుంచి కోర్ టీమ్ అంతా ఒకేలా హ్యాపీగా ఫీలయ్యామని అన్నారు. చిరకాల మిత్రు డు సుమన్ సాతూరి దర్శకత్వం వహించటం హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో సంతో ష్ శోభన్, దర్శకుడు సాయి రాజేష్, సుమన్ సాతూరి, హీరోయిన్ అలేఖ్య హారిక, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.

# ఒకేసారి ఐదు సినిమాలు సంచలనం

## 'ఉపేంద్ర గాడి అడ్డా' ప్రీరిలీజ్ వేడుకలో బ్రహ్మానందం

ఒక సినిమా తీయటానికి కింద మీద పడుతునన ఈ రోజుల్లో ఒకేసారి ఐదు సినిమాలు తీస్తుండటం నిజంగా ఓ సంచలనం అని ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం అభివర్ణించారు.. కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్ర గాడి అడ్డా.. ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇదే బ్యానర్‌లో ఇదే హీరోతో తీస్తున్న అయిదు సినిమాల టీజర్లను విడుదలచేశారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, మా అబ్బాయి



కూడా హీరో అనే విషయం తెలిసిందే అన్నారు. ఇలాంటి కొత్త హీరోలను ఆశీర్వదించినపుడు మా అబ్బాయిని కూడా భగవంతుడు ఆశీర్వదిస్తాడనే ఉద్దేశ ్యంతోనే ఈ వేడుకు వచ్చానన్నారు. కుమారుడిని హీరోగా పరిచయం చేయటమే కాదు. ఒకేసారి ఈచిత్ర నిర్మాత అచ్యుతరావు ఒక ఫ్యాక్టరీలాగా ఒకేసారి అయిదు సినిమాలు తీస్తుండటం అభినందనీయం అన్నారు. నిర్మాత అచ్యుతరావు మాట్లాడుతూ, మంచి కథలను ఎంపిక చేసుకుని, టాలెంట్‌ను గుర్తించి మరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈసినిమాలను తీస్తున్నామని తెలిపారు. నవంబర్ నుంచి ప్రతి నెలా ఒక సినిమాను విడుదల చేస్తామన్నారు.. ఎన్నోఏళ్లుగా విశాఖలో మా ట్రస్టు ద్వారా సంక్షేమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సినిమాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సేవా కార్యక్రమాలకు వెచ్చించదల్చుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో కంచర్ల ఉపేంద్ర, దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్‌కె, హీరోయిన్ సావిత్రి కృష్ణ, సహనిర్మాతలు కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' నుంచి మరో పాట

సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్ , దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తు న్నారు.. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుఓంది.. ఈచిత్రం జనవరిలో విడుదల కానుంది.. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈచిత్రం నుంచి ఫస్టసింగిల్ గుమ్మా. సాంగ్‌ను



విడుదల చేశారు.. నిర్మాత దీపక్ మాట్లాడుతూ, మా బ్యానర్ నుంచి వస్తున్న మరో గుడ్ మూవీ అన్నారు. సినిమా అవుట్ పుట్ బాగా వచ్చిందన్నారు. మూవీని జనవరిలో రిలీజ్ చేయబోతున్నామని తెలి పారు.. అల్లు అరవింద్‌గారు చిత్రాన్నిచూసి అభినందించినట్టు తెలిపారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, మంచి మూవీస్ ఎప్పుడొచ్చినా మనం చూస్తామని, సినిమా లవర్స్ కేవలం పెద్ద సినిమాలే చూడాలని అనుకోరని, వాటితోపాటు మంచి కాన్సెప్ట్ ఉన్న చిన్న సినిమాలను చూస్తార న్నారు. ఈచిత్రంలో మంచి కంటెంట్ ఉందన్నారు. సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర, నటుడు జగదీష్, నటుడు నితిన్, కొరియోగ్రాఫర్ మోయిన్, హీరో సుహాస్, హీరోయిన్ శివాని నాగరం మాట్లాడారు.

**'మా ఊరి పొలిమేర' చిత్రంతో దర్శకుడిగా నిరూపించుకున్న దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్, తాజాగా ఆయన రూపొందించిన చిత్రం మా ఊరి పొలిమేర 2.. పొలిమేర చిత్రానికి ఇది సీక్వెల్. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల జంటగా నటించారు. గౌరి కృష్ణ నిర్మాత.. నవంబర్ 3న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సోమవారం చిత్ర దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ మీడియాతో మాట్లాడారు.**

**చిన్న చిత్రానికి సీక్వెల్ చేయటానికి కారణం?**

కథ రాసుకున్నపుడే తప్పనిసరిగా సీక్వెల్ చేద్దామని అనుకున్నాం. కథలో ఉన్న సీరియస్‌నెస్, ఇంకా చెప్పాలనుకున్న కథ మిగిలిపోవటంతో పార్ట్ 2లో చెబుదామని అనుకున్నా.. ఎక్కడైతే పార్ట్1 ముగిసిందో. స్టార్2 అక్కడే మొదలవుతుంది..

**ప్రచార చిత్రాలు చూస్తుంటే కార్తికేయ చిత్రానికి పొలిమేరకు పోలిక ఉన్నట్టు అన్పిస్తుంది?**

సినిమా విడుదల తర్వాత కార్తికేయకు మా కథకు ఎటువంటి సంబంధం లేదని తెలుస్తుంది. గుడి అనే కామన్ పాయింట్ తప్ప కార్తికేయ చిత్రానికి మా చిత్రానికి ఎటువంటి సంబంధం లేదు.



## అపుడు నాలో మరింత నమ్మకం పెరిగింది

**మొదటి పార్ట్‌లో ఊహించని ట్విస్టులు ఉంటాయి.. పతాక సన్నివేశాలు కూడ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. పార్ట్2లో ఎటువంటి ట్విస్టులు ఉంటాయి?**

మొదటి పార్ట్ చూసిన వాళ్లు అందులోని ట్విస్టులను బాగా ఎంజాయ్ చేశారు.. పార్ట్2పై వాళ్లలో అంచనాలు పెరిగా యి.. అందుకే పార్ట్ 2 స్క్రీన్‌ప్లేను మరింత బలంగా తయారు చేసుకున్నాను.. ఈచిత్రంలో ప్రేక్షకులు, ఊహించని ఎనిమిది ట్విస్టులు ఉంటాయి.. తప్పకుండా పార్ట్1కు మించే విధంగా దాంతో పోల్చితే దాదాపు పది రెట్ల థ్రిల్‌ను ఫీలవుతారు. పతాక సన్నివేశాలుషాకింగ్‌గా ఉంటాయి.. పొలిమే 3 కూడ ఉంటుందని ప్రకటించాను.. దీనికి సంబంధించిన కథ కూడ రెడీగా ఉంది.

**మా ఊరి పొలిమే పార్ట్1కు మీకు లభించిన కాంప్లిమెంట్స్?**

వాస్తవంగా పార్ట్1 ఒటిటిలో విడుదల కావటంతో నాకు పెద్దగా స్పందన తెలియలేదు.. మేం ఎటు వంటి ప్రచారం లేకుండానే చిత్రాన్ని ఒటిటిలో విడుదలచేశాం... సినిమా చూసిన తర్వాత చాలా మంది బాగుందని సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు.. సీనియర్ నటుడు శుభలేఖ సుధాకర్ ఫోన్ చేసి అభినందించారు. ఆయన దర్శకుడిగా నీకు మంచి భవిష్యత్ ఉంది అని చెప్పటంతో నాలో నాపై మరింత నమ్మకం పెరిగింది.

**సత్యం రాజేష్ ఈచిత్రాన్ని ఓన్ చేసుకుని చేశాడని అన్పిస్తుంది?**

సత్యం రాజేష్ ఎంతో తపన పడే వ్యక్తి. నటుడిగా ఎటువంటి పాత్రను ఇచ్చిన చేయగలడు.. సత్యం రాజేష్ దర్శక, నిర్మాతల పట్ల ఎంతో గౌరవం ఉన్న వ్యక్తి.

**మా ఊరి పొలిమేర 2 థియేటర్‌లోనే విడుదల చేద్దామని అనుకున్నారా?**

ఈసినిమాను థియేటర్‌లోనే విడుదల చేద్దామని అనుకున్నాం అన్నకున్నట్టుగానే సినిమాను చేశాను.. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఖర్చుపెట్టాడు. ఇపుడు వంశీ నందిపాటిగారి సహకారంతో చాలా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం.. బన్నీవాస్ గారు చూడటం ఆయనకు నచ్చటంతో మా సినిమా పెద్ద రేంజ్‌కు వెళ్లింది.. ఈసినిమాకు వీరి వాళ్లే మంచి బజ్ ఏర్పడింది.


**ఈచిత్ర కథానాయిక కామాక్షి మీ దర్శకత్వ శాఖలో భాగం చేసుకోవటానికి కారణం?**

ఆమెకు దర్శకత్వం మీద ఆసక్తి ఉండటంతో నేనుకూడ ఓకే అన్నారు.. మొదట్లో పెద్దగా నమ్మలేదు.. తర్వాత ఆమె ప్రతిభ చూసి నాకు నమ్మకం పెరిగింది. తెలుగులో ఫీమేల్ డైరెక్టర్స్ కూడ తక్కువే..ఆమె తప్పకుండా తెలుగులో మంచి దర్శకురాలు అన్పించుకుంటుందనే నమ ్మకం ఉంది..

**మీ తదుపరి చిత్రం?**

పొలిమేర 3 కంటే ముందు మరో సినిమా చేయాలనుకుంటున్నాను.. ఎందుకంటే వెంటనే పొలిమేర 3 చేస్తే నన్ను అందరూ చేతబడుల దర్శకుడు అంటారేమో (నవ్వుతూ)

# శరీరం పరిమళభరితంగా ఇలా..




చక్కని స్ప్రే లేదా పెర్‌ఫ్యూమ్ ఉపయోగిస్తే దాని ప్రభావంతో శరీరం పరిమళాలు వెదజల్లడమే కాదు.. మనసు కూడా కాస్త ఉత్సాహంగా మారుతుంది. అయితే ఇలా చేయడం వల్ల వచ్చే పరిమళం కొద్ది సమయం మాత్రమే ఉంటుంది. మరి, రోజంతా పరి మళభరితంగా ఉండాలంటే మనం ఉపయోగించే బ్యూటీ ఉత్పత్తులు, వేసుకునే దుస్తులు.. తదితర విషయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం...

ఉదయం స్నానం చేసిన తర్వాత సాయంత్రం వరకు రకరకాల పనులు మీద బయటకి వెళ్లి వస్తుంటాం. అటువంటప్పుడు ముఖం జిడ్డుగా అనిపిస్తే సబ్బు, ఫేస్‌వాష్ చేసుకోవడం కంటే బేబీ వైప్స్‌తో తుడుచుకోవడం మేలు. ఫలితంగా మురికి తొలగిపోయి ముఖం తాజాగా కనిపించడమే కాదు. పరిమళభరితంగా కూడా ఉంటుంది.

❖. రోజంతా పరిమళభరితంగా ఉండాలనుకున్నప్పుడు అలంకరణలో భాగంగా ఉపయోగించే నెయిల్ పాలిష్ వంటివి కూడా సెంటెడ్ ఉత్పత్తులని ఎంపిక చేయసుకోవడం మంచిది. అలాగే హెయిర్‌స్ప్రే, బాడీ స్ప్రే.. వంటివన్నీ ఉపయోగించి చెమట వాసన రాకుండా జాగ్రత్తపడాలి.

❖ చాలామందిలో పాదాలకు చెమట పట్టి వాసన వస్తుంటుంది. మీరూ ఇదే సమస్యతో సతమతమవుతున్నారా? అయితే స్నానం చేసిన తర్వాత కాళ్లను బాగా ఆరనిచ్చి సెంటెడ్ మాయిశ్చరైజర్ అప్లైచేయండి. అలాగే సాక్సులు ధరించేవారు వాటిలో పరిమళాలు వెదజల్లే పౌడర్ వేసినట్లయితే పాదాల నుంచి చెమట వాసన రాకుండా చెక్ పెట్టవచ్చు.



❖ శరీరం పరిమళభరితంగా ఉండాలంటే వేసుకునే దుస్తులు కూడా సువాసనలు వెదజల్లడం చాలా ముఖ్యం. అందుకే దుస్తులు ఉతికేటప్పుడు ఫ్యాబ్రిక్ కండిషనర్లు వంటి ఉత్పత్తుల్ని వాడుతూనే వార్డ్‌రోబ్‌లో భద్రపరిచేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

❖ చేతులు, మణికట్టు, మెడ భాగాల్లో తప్పకుండా పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి. అలాగే స్ప్రే చేసుకున్న వెంటనే దాన్ని చేత్తో తాకకూడదు. అప్పుడే ఆ పరిమళం ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది. ❑



### చెలి చిట్కా

ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.





# మా దారులు వేరైనా.. లక్ష్యం ఒకటే

**వారిద్దరూ అక్క చెల్లెళ్లు... ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివారు. మంచి ఉద్యోగాలూ అందుకున్నారు. అంతటితో సంతృప్తి పడిపోలేదు. తాము చేసేది అందరికీ ఉపయోగపడాలనుకున్నారు. అందుకే, ఒకరు కృత్రిమ మేధతో గుండెపోటుని నివారించే మార్గాలపై పరిశోధన చేస్తుంటే, అమరొకరు ఫుడ్‌టెక్నాలజీతో పోషకాహార లోపాన్ని అధిగమించే అవకాశాల్ని వెతుకుతున్నారు. వారే ఆకాశ కుముదిని, హేమంతిక. తాజాగా ప్రధానమంత్రి రిసెర్చ్ ఫెలోషిప్ (పిఎమ్మార్ఎఫ్')నీ అందుకున్న హేమంతిక వీరి గూర్చి తెలుసుకుందాం..**

' చేసే పని పదిమందికీ ఉపయోగపడితేనే.. సార్థకత ఉంటుందని' తరచూ చెబుతారు అమ్మానాన్న. ఆ మాటలే స్ఫూర్తిగా నేనూ, అక్క మా కెరియర్‌ని నిర్మించుకోవాలనుకున్నాం. మాది వరంగల్, నాన్న నీలకంఠేశ్వరరావు ఎన్ఐటిలో ప్రొఫెసర్‌గా పనిచేసి స్వచ్ఛంద విరమణ తీసుకున్నారు. అమ్మ పద్మావతి గృహిణి. అక్క కుముదినీ నేనూ చిన్నప్పటి నుంచీ చదువుల్లో చురుగ్గా ఉండేవాళ్లం. ఇంటర్మీడియట్ వరకూ వరంగల్, గుంటూరుల్లో నా చదువు సాగింది. తర్వాత ఎన్ఐటి రవుర్కేలాలో సీటు సంపాదించుకున్నా. బిటెక్ చివరి ఏడాదిలో ఉన్నప్పుడు క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. అందులో బెంగళూరు స్టార్టప్ 'ఎఫైన్ ఎనలిటికల్స్'లో డేటాసైంటిస్ట్‌గా ఉద్యోగం వచ్చింది. ఇక్కడ రెండేళ్లు పనిచేసినా.. ఏదో అసంతృప్తి. ఆ సమయంలోనే మనదేశంలో గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయన్న వార్తలు నాలో ఆలోచన రేకెత్తించాయి. మరో పక్క కృత్రిమ మేధను సామాజిక ప్రయోజనాలకోసం ఎలా వినియోగించుకోవచ్చో తెలుసుకోవాలన్న ఉత్సాహం నన్ను పరిశోధనా రంగంవైపు నడిపించాయి. అలా పరిశోధిస్తున్న.. నేను గేట్ రాయలేదు. కానీ, ఎన్ఐటి, ఐఐటిల్లో చదివే విద్యార్థులు తమ సిజిపిఎ 80 శాతం కంటే ఎక్కువ ఉన్నప్పుడు నేరుగా రిసెర్చ్ రంగంలోకి అడుగుపెట్టే అవకాశం ఉండటంతో దాన్ని వినియోగించుకుని ఐఐటి ఢిల్లీలో చేరా. నేను కోకుకున్నట్లే కృత్రిమ మేధను ఎంచుకుని అధ్యయనం చేస్తున్నా. ఇందులో భాగంగా స్మార్ట్‌వాచ్ వినియోగదారుల డేటాను సేకరించి.. గుండెపోటు కారణాలను విశ్లేషించడం, ఆ ముప్పుని తగ్గించే అంశాలను గుర్తించడం వంటి అంశాలపై నా రిసెర్చ్ సాగుతోంది. దీనిపనే ఉపకార వేతనం కోసం పిఎంఆర్ఎఫ్‌కి సంక్షిప్తంగా వివరాలు రాసి పంపించా. రెండు రోజుల క్రితమే ఈ ఫెలోషిప్‌కి ఎంపికయ్యానని మెయిల్ వచ్చింది. ఈ పథకంలో భాగంగాఒక్కో విద్యార్థికి మొదటి రెండేళ్లలో నెలకు రూ.70 వేలు, మూడో ఏడాదిలో నెలకు రూ.75 వేలు, చివరి రెండు సంవత్సరాల్లో నెలకు రూ.80 వేలు చొప్పున భృతి అందజేస్తారు. దీనికి అదనంగా ఏడాదికి రూ. 2 లక్షల చొప్పున కలిపి మొత్తం రూ.10 లక్షల గ్రాంటు పొందే అర్హత లభిస్తుంది. మూడేళ్ల క్రితం ఐఐటి గువాహటీలో పిహెచ్‌డి చేస్తోన్న మా అక్క కుముదిని కూడా ఈ ఉపకార వేతనాన్ని అందుకుంది. ఈశాన్య రాష్ట్రాల్లో అరుదుగా, సహజంగా దొరకే కూరగాయల నుంచి సూప్ మిక్చర్ తయారీపై ఫుడ్ టెక్నాలజీ విభాగంలో తను పరిశోధన చేస్తోంది. ప్రస్తుతం ఆ సంస్థ స్టూడెంట్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జపాన్‌లో ఉంది ।మా దారులు వేరైనా.. లక్ష్యం మాత్రం ఒకటే అందుకోసంఎంతైనా శ్రమించగలం. ❑

# ఇంక్ మరకలు వదిలేలా..



**పిల్లల యూనిఫాంపై ఇంకు మరకలు కనబడితే ప్రాణం పోయినంత పని అవుతుంది. వాటిని ఎలా వదిలించాలో తెలియక సతమతమవుతాం. కానీ ఇంటి చిట్కాలతోనే సిరా మరకలను మాయం చేయొచ్చు.**

● బేకింగ్ సోడాతో ఏ రకమైన మరకలైనా వదిలించవచ్చు. రెండు స్పూన్ల బేకింగ్ సోడా తీసుకొని కాస్త నీళ్లు కలిపి పేస్ట్‌లా చేసుకోవలి. దూది ఉండను ఈ మిశ్రమంలో కొంతసేపు నానబెట్టి, మరకలపై దాంతో రుద్దాలి. తర్వాత మామూలు డిటర్జెంట్‌తో దుస్తులను ఉతకాలి.

● పావుకప్పు వైట్ వెనిగర్‌కు కొన్ని నీళ్లని కలిపి ఇంక్ పడిన వస్త్రంపై వేసి అరగంట పాటు నాననివ్వాలి. మధ్య మధ్యలో ఆ మిశ్రమంతో తడుపుతూ ఉండాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేయాలి. ఇంక్ మరకలను వదిలించడంలో వైట్ వెనిగర్ సమర్థవంంగా పనిచేస్తుంది.

● ఉప్పు కూడా సిరా మరకలను తొలగించగలదు. మరకపై కొంచెం ఉప్పు వేసి దానిపై తడి వస్త్రాన్ని 20 నిమిషాలు ఉంచి ఆపై ఉతకాలి. మొదటి ప్రయత్నంలో మరక వదలకపోతే మరోసారి ప్రయత్నించొచ్చు.

●. జీన్స్‌పై సిరా మరకలను తొలగించడానికి నెయిల్ పాలిష్ రిమూవర్‌ని ఉపయోగించొచ్చు. ఇందులోని ఆల్కహాల్ ఇంక్ మరకలను వదిలిస్తుంది. చివర్లో సబ్బుతో ఉతికితే చాలు. ❑



# స్వీట్ కార్న్ కేక్

**కావల్సినవి :** స్వీట్‌కార్న్ గింజలు– రెండున్నర కప్పులు, చిక్కటిపాలు– కప్పు కొబ్బరిపాలు–కప్పు, మొక్కజొన్న రవ్వ– రెండు కప్పులు, పంచదార–కప్పున్నర, నూనె–ముప్పావుకప్పు, గుడ్లు–నాలుగు, కొబ్బరికోరు– కప్పు, ఉప్పు– తగినంత, బేకింగ్‌సోడా– అరచెంచా

**తయారీ :** ముందుగా అవెన్‌ని 350 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గరవేడిచేసి ఉంచుకోవాలి. బేక్ చేయాల నుకుంటున్న పాన్‌కి బటర్ రాసి సిద్ధం చేసి పెట్టు కోవాలి. మిక్సీ జార్‌లో మొక్క జొన్న గింజలు, పాలు వేసి మెత్తగా పేస్ట్‌లా అయ్యేలా మిక్సీ పట్టాలి. ఇందులోనే కొబ్బరిపాలు, మొక్కజొన్న రవ్వ, పంచదార, నూనె, గుడ్లు, ఉప్పు వేసి అన్నీ దానితో ఒకటి కలిసేటట్టుగా బాగా కలుపుకోవాలి. చివరిగా బేకింగ్ సోడా వేసి కలిపి ఈ మిశ్ర మాన్ని బేకింగ్‌పాన్‌లో వేసి 50 నిమిషాలపాటు బేక్ చేసుకోవాలి. చివరిగా టూత్‌పిక్‌ఓ గుచ్చి చూస్తే పిండి టూత్‌పిక్‌కి అంటుకోకుండా ఉండాలి. అవెన్ నుంచి తీసి.. అంచుల నుంచి కేక్‌ని తవేరుచేసి చల్లార్చుకోవాలి. ❑

# వీటికి వీడ్కోలు పలకండి !



రోగనిరోధక శక్తి పెంచే ప్రయత్నాల్లో ఉంటే వాటితోపాటు వేటిని దూరంగా ఉంచాలో కూడా తెలుసుకోండి మరి!

◗ చక్కెర.. ఎక్కువగా ఉండే బేకరీ పదార్థాలు, మిఠాయిలు, డ్రింక్‌లకు దూరంగా ఉండాలి.

◗ వీటితో కొవ్వు పెరగడమే కాదు.. గుండె జబ్బులకీ దారి తీస్తాయి.

◗ మైదా, దాంతో చేసిన బ్రెడ్, బాగా పాలిష్ చేసిన బియ్యం. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తాయి. ఆ ప్రభావం రోగనిరోధక శక్తిపై పడుతుంది. బదులుగా పీచు, పిండి పదార్థాలను అందించే ఆహారంపై ఎక్కువ దృష్టి పెట్టాలి.

◗ ఎక్కువ శుద్ధి చేసిన నూనెలూ ఇన్‌ఫ్లమేషన్‌ను కలిగిస్తాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియాపైనా ప్రభావం చూపుతాయి. గానుగ నూనెలను వాడితే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్తపోటునూ నియంత్రణలో ఉంచుతాయి.

◗ కాఫీలో యాంటీ ఆక్సిం డెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధిక మోతాదులో ఉంటాయి. పరిమితంగా తీసుకుంటే మంచిదే. అతిగా మారితే అజీర్తి, కడుపు ఉబ్బరంతోపాటు రోగనిరోధక శక్తి పైనా ప్రభావం చూపుతుంది. తక్కువ కెఫెన్ ఉన్నవాటిని ఎంచుకుంటే మేలు.

◗ ప్రాసెస్ట్ మాంసమూ గుండెజబ్బు, రక్తపోటుతోపాటు కొన్ని సార్లు క్యాన్సర్‌కీ కారణ మవుతుంది. అందువల్ల తాజాదానికే ప్రాధాన్య మివ్వండి. ❑



# అది అష్టమ అవతారం..

ఆధ్యాత్మికం

దశావతారాల్లో బలరామ అవతారం కృష్ణావతారానికి బదులుగా, అష్టమ అవతారంగా జగత్ ప్రసిద్ధం. జయదేవుడు 'జయజగదీశ హరే' అంటూ గానం చేసింది దీని గురించే. కృష్ణపరమాత్ముడు చెరసాలలో దేవకీ గర్భంలో ప్రవేశించడం ఒక విచిత్రం. బలరాముడి జన్మ వృత్తాంతం ఇంకో అద్భుతం మధురానగరం యాదవరాజులకు ముఖ్యపట్టణం. కంసుడు తన ముద్దుల చెల్లెలు దేవకికి వసుదేవుడితో వివాహం చేశాడు. కొత్త దంపతులను రథంలో తీసుకు వెళ్తుండగా దేవకి అష్టమ గర్భం నీ పాలిట మృత్యువని వెల్లడించింది. ఆకాశవాణి. అది విన్న కంసుడు దేవకిని చంపబోతే ఆ శివును నీకే అప్పజెప్తా నని వసుదేవుడు మాటి చ్చాడు. గండం గడిచినా, కారాగారం తప్పలేదు. హరి అనుగ్రహంతో వారికి బలరామ, కృష్ణులు జన్మించారు.న అన్నదమ్ములు ధరానికి వెన్నుదన్నుగా నిలిచారు. చెరసాలలో దేవకికి పుట్టిన ఆరుగురు శిశువులను కంసుడు వధించాడు. ఆదిశేషుడు ఏడో శిశువుగా దేవకి గర్భంలో ప్రవేశించగా, యోగమాయ ఆ గర్భాన్ని రోహితణిలో ప్రవేశపెట్టింది. ఆ తేజం బలరాముడిగా అవతరించాడు. ఆ తర్వాత దేవకి గర్భంలో విష్ణుమూర్తి, యశోద గర్భంలో ఆదిపరాశక్తి ప్రవేశించారు. కృష్ణుడు పుట్టగానే వసువేవుడు యశోదకు అప్పగించి, ఆదిశక్తిని దేవకికి ఇచ్చాడు. శిశువు గురించి విన్న కంసుడు, ఆడపిల్లనే కనికరం లేకుండా ఛేదించబోయాడు. మృత్యువు నీ కోసం గోకులంలో ఎదురుచూస్తోంది అంటూ హెచ్చరించింది ఆదిశక్తి. బలరామ కృష్ణులు ఒకేచోట పెరిగి పెద్దవారయ్యారు. ఆదిశక్తి చేసిన మహోపకారానికి, భక్తిపూర్వకంగా వసుదేవుడు భద్రదకాళి, విజయదుర ఘు, వైష్ణవి, కుముంద, చండీక, కృష్ణ, మాధవి, కన్యక, మాయ, నారాయణి, ఈశాన శారద, అంబిక, ఇళ–ఇలా పద్నాలు విధాల సత్కరించాడు. అన్నీ అమ్మవారి కళారూపాలే. అలా జగన్మాత అప్పుడు, ఇప్పుడు కూడా నిత్యపూజలు అందుకుంటోంది.



# పిల్లలు సరదాగా సాధించేయనివ్వండి ..

ఆహార పుటల వాట్లు, చదవుల ఒత్తిళ్లు, ఆటలాడే సమయం లేకపోవడం వంటి కారణాలతో చిన్నారుల్లో ఊబకాయం పెరుగుతోంది. అలాగని పెద్దలు వారితో పరుగు పెట్టిద్దామనో, కసరత్తులు చేయిద్దామనో ప్రయత్నిస్తే మాత్రం ససేమిరా అంటారు. అలాగని వదిలేస్తే అనేక అనారోగ్యాలు వాళ్లను చుట్టుముట్టే ప్రమాదం అంటున్నాయి అధ్యయనాలు. మరి వారిలో శారీరక శ్రమ ఎలా చేయించాలి అంటారా?

**ఆత్మవిశ్వాసాన్ని పెంచండి..** అధిక బరువు ఉన్నామని బాధపడే చిన్నారులను వెక్కిరించడం, తక్కువ చేసి మాట్లాడటం, ఇతర చిన్నారులతో పోల్చి చూపడం వంటివి వారిలో ఆత్మన్యూనతకు కారణమవుతాయి. బరువు తగ్గడం అందం కోసమో, ఇతరుల మెప్పుకోసమో కాదు. ఆరోగ్యంగా ఉండటానికి తప్పనిసరి అనే విషయం వారికి అర్థమయ్యేలా చెప్పండి అప్పుడు అర్థం చేసుకుంటారు.

**బరువులే ఎత్తాలనుకోవద్దు ..** శారీరక వ్యాయామం చేయడమంటే పెద్ద పెద్ద బరువులు మోయడం, ట్రెడ్ మిల్స్ మీద నడవడం వంటివే అవసరం లేదు. వారు మెచ్చే ఆటలో, నృత్యమో మరొకటో ఎంచుకోవచ్చు. రోజూ స్కూలు నుంచి వచ్చాక అరగంట పాటు సైకిల్ తొక్కమనండి. నీళ్లు చిన్నారులకు తరగని ఉత్సాహన్నిస్తాయి. ఉదయమో సాయంత్రమో ఓ గంట ఈత,



తాడాట, వాలీబాల్, బాస్కెట్‌బాల్, దాగుడు మూతలు ఒకటేమిటి ఒళ్లు అలసేలా ఏది ఎంచుకున్నా సరే!

**పిల్లల దినచర్య పక్కాగా ఉండాలి.** దేనికదే ప్రణాళికాబద్ధంగా సాగిపోవాలి. లావెక్కిపోతున్నారంటూ కడుపు మాడ్చే ప్రయత్నం అసలే వద్దు. పోషకాలన్నీ అందేలా తప్పక చూసుకోండి. ఒత్తిడి కూడా ఊబకాయానికి కారణం అవుతుంది. దాని గురించీ తెలుసుకొని దాన్ని తగ్గించే మార్గాలను వెతికితే సరి. ❑

# ఫ్రెండ్‌తో బ్రేకప్ అయిందా ?

'స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం.. అన్నాడో సినీ కవి. శాశ్వతమనుకున్న స్నేహబంధం కూడా అప్పుడప్పుడూ చిక్కుల్లో పడచ్చు. చినికి చినికి గాలి వానలా మారి ఇద్దరూ విడిపోయేదాకా రావచ్చు. మరి, అప్పటిదాకా మన అనుకున్న వాళ్లే మన నుంచి దూరమైతే ఆ బాధను తట్టుకోగలమా? వాళ్ల జ్ఞాపకాల నుంచి బయటపడగలమా? అంటే అది మా వల్ల కాదనే సమాధానమే వస్తుంది చాలామంది దగ్గర్నుంచి! అలాగని దాన్నే తలచుకుంటూ ఎన్నాళ్లని అక్కడే ఆగిపోతాం.. అందుకే ఆ ఆలోచనల్లోంచి సాధ్యమైనంత త్వరగా బయటపడి కొత్త జీవితాన్ని ప్రారంభించమంటున్నారు నిపుణులు మనల్ని కాదని వెళ్లిపోయిన వారి కోసం బాధపడాల్సిన అవసరం లేదంటున్నారు. అసలు ఇంతకీ స్నేహబంధం విడిపోవడానికి కారణాలేంటి? ఆ పరిస్థితుల నుంచి బయటపడాలంటే ఏం చేయాలి?

◗. కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అనుబంధం విడిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నాయంటున్నారు నిపుణులు.

◗ అసూయ.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైం దంటే. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టకుడదు.



◗. ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ గొడవలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రెండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటినే పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుంపట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు.

◗. స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరకపోవచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయేవారూ లేకపోలేదు.

◗ స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనంత మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకుముందు లాగా గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు.

◗. చాడీలు ఏ అనుబంధాన్నైనా విడదీస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అనుబంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి, వారి గురించి మీకు చెడుగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకునే వారూ కొందరుంటారు.

◗ నమ్మకం లేని చోట ప్రేమకాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచే ఇద్దరి మధ్య దూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు.

**మనసు మార్చుకోండి !**

ఇలా స్నేహబంధం వీగిపోవడానికి కారణాలు ఎన్ని ఉన్నా.. ఆ బాధ నుంచి బయటపడడం అంత సులభం కాదని చెబుతున్నారు మానసిక నిపుణులు వాళ్ల గురించే ఆలోచిస్తూ కూర్చుంటే జీవితంలో ముందుకెళ్లలేం..కాబట్టి వీలైనంత త్వరగా ఈ నెగెటివ్ ఆలోచనల్ని పక్కన పెట్టి మనసును మీకు నచ్చిన అంశాలపైకి మళ్లిస్తే.. మిమ్మల్ని కాదని వెళ్లిపోయిన వారిని త్వరగా మర్చిపోగలుగుతారు. తద్వారా మానసికంగా ప్రశాంతంగా ఉండగలుగుతారు. ఒకవేళ ఎన్ని చేసినా వాళ్లను మర్చిపోలేక మానసికంగా కుంగిపోతున్నట్లయితే మాత్రం నిపుణుల్ని సంప్రదించి, కౌన్సెలింగ్ తీసుకోవడం వల్ల ఫలితం ఉంటుంది. ❑

# బుమ్రా నాకంటే మంచి బౌలర్

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్

**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో టీమిండియా పేస్‌బౌలర్ జస్ప్రీత్‌బుమ్రా అదరగొడుతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా నిప్పులు చెరిగాడు. ఈమ్యాచ్‌లో 6.5ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా ..32పరుగులు ఇచ్చి 3వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు ఈటోర్నిలో ఆడిన ఆరుమ్యాచ్‌లలో 14వికెట్లు పడగొట్టిన బుమ్రా ..అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. ఈనేపథ్యంలో బుమ్రాపై పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం వసీం అక్రమ్ ప్రశంసల వర్షం కురిపించాడు. కొత్తబంతితో బుమ్రా అద్భుతాలు సృష్టిస్తున్నాడని బుమ్రాను కొనియాడారు. బుమ్రా పవర్ ప్లేలో అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. బంతిని రెండువైపులా స్వింగ్ చేయగల సత్తా అతనికి ఉంది. బ్యాటర్ మూమెంట్స్‌కు తగ్గట్లుగా బౌలింగ్ చేస్తున్నాడు. కొత్తబంతితో నాకంటే బాగా బౌలింగ్ చేస్తున్నాడనటంలో ఎలాంటి సందేహం లేదు. వరల్డ్ క్రికెట్‌లో నావరకు అయితే బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని ఓటివి ఛానెల్‌తో మాట్లాడుతూ అక్రమ్ పేర్కొన్నాడు.




## శ్రీలంక జట్టు వీరాభిమాని అబేశేఖర కన్నుమూత

### సంతాపం తెలిపిన దిగ్గజ క్రికెటర్లు



**కొలంబో:** శ్రీలంక క్రికెట్ జట్టు వీరాభిమాని పెర్సీ అబేశేఖర (87) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తనస్వగృహంలో తుది శ్వాస విడిచారు. అందరూ అబేశేఖరను ముద్దుగా "అంకుల్ పెర్సీ" అని పిలుచుకునేవారు. శ్రీలంక జట్టు ఎక్కడ ఆడిన ఆయన స్టేడియంకు వచ్చి సపోర్టు చేసేవాడు. 1979ప్రపంచకప్ నుంచి తనజట్టును ఉత్సాహపరుస్తూ వచ్చాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత స్టేడియాల్లో అంకుల్ పెర్సీ శ్రీలంక జాతీయ జెండాను రెపరెపలాడించేవారు. గతేడాది వరకు జట్టుతోనే కలిసి ప్రయాణం చేసిన అంకుల్ పెర్సీ ..అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమయ్యారు. ఈక్రమంలోనే ఈఏడాది సెప్టెంబర్‌లో వైద్యఖర్చుల కోసం రూ.50లక్షల చెక్‌ను శ్రీలంక క్రికెట్‌బోర్డు అబేశేఖరకు అందించింది. అదేవిధంగా ఈఏడాది ఆసియాకప్ సందర్భంగా టీంఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా అభేశేఖరను తన నివాసంలో కలిశాడు. కాగా ఆయన మృతిపట్ల శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య, రస్సెల్ అర్నాల్డ్, సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు.

## ఆటగాళ్ల ఎంపికపై అవినీతి ఆరోపణలు

### పాకిస్థాన్‌జట్టు చీఫ్ సెలక్టర్ పదవికి ఇంజమామ్ ఉల్‌హాక్ రాజీనామా

**ఇస్లామాబాద్:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన చేస్తుంది. దీంతో ఈటోర్ని ముగిసిన తర్వాత జట్టుతోపాటు సెలక్షన్ కమిటీలో మార్పులు చేస్తామని పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు (పిసిబి) ఇటీవల హింట్ ఇచ్చింది. కెప్టెన్‌గా బాబర్ అజామ్‌ను తొలగిస్తారని వార్తలొస్తున్నాయి. ఈక్రమంలోనే పిసిబిలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఛీఫ్‌సెలక్టర్‌గా ఉన్న ఇంజమామ్ ఉల్ హాక్ తనపదవికి రాజీనామా చేశాడు. తన రాజీనామా లేఖను పిసిబి ఛీఫ్ జకా అష్రఫ్‌కు పంపించాడు. అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టడానికి పిసిబి ఐదుగురు సభ్యులతో నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. 'కొం తమంది వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. ఆ ఆరోపణలపై నిజనిజాలు తెలుసుకోవాలి. ఈఅంశంపై పిసిబి విచారణ చేయాలి. నాకు ప్లేయర్ ఏజెంట్ కంపెనీతో ఏ సంబంధమూ లేదు "అని ఇంజమామ్ ఉల్ హాక్ పేర్కొన్నాడు. కాగా యజో ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్లేయర్స్ ఏజెన్సీలో ఇంజమామ్ వాటాదారుగా ఉన్నట్లు తెలుస్తుంది. పాక్‌జట్టులోని ప్రధాన ఆటగాళ్లు బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ , షాహీన్ అఫ్రీది మరికొంతమంది ప్లేయర్లకు ఈసంస్థతో అనుబంధం ఉంది. ఇంజమామ్ ఉల్‌హాక్‌కు అనుకూలంగా ఉండే ఆటగాళ్లనే ప్రపంచకప్‌కు ఎంపిక చేశారని ఆరోపణలు ఉన్నాయి.




# సెమీస్‌రేసులో అఫ్ఘానిస్థాన్

## శ్రీలంకపై 7వికెట్లతేడాతో ఘనవిజయం

### పాయింట్ల పట్టికలో 5వ స్థానం

**లక్నో:** వన్డేప్రపంచకప్‌లో అగ్రశ్రేణి జట్లను సైతం సవాల్ చేస్తున్న అఫ్గానిస్తాన్ మరోసారి అదరగొట్టింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో అదరగొట్టి వరల్డ్‌కప్‌లో మూడో విజయాన్ని నమోదు చేసింది. ఇంగ్లాండ్ ,పాకిస్తాన్‌లకు షాకిచ్చిన అఫ్గానిస్థాన్ ..సోమవారం పూణేవేదికగా జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. తొలుత బౌలింగ్ చేసి శ్రీలంకను 241 పరుగులకే కట్టడి చేసిన ఆఫ్ఘాన్ ..ఛేదనలో 45.2ఓవర్లలో 3వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. దీంతో శ్రీలంకపై 7వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈమ్యాచ్‌లో ఆఫ్ఘాన్ ఆటగాళ్లు రహ్మత్ షా (73బంతుల్లో 62, 7ఫోర్లు )రాణించగా ..కెప్టెన్ హష్మతుల్లా షాహిది (74బంతుల్లో 58 నాటౌట్, 2ఫోర్లు 1సిక్స్), అజ్మతుల్లా ఓమర్‌జయ్ (62 బంతుల్లో 72 నాటౌట్ , 6ఫోర్లు 3సిక్సర్లు )అజేయంగా నిలిచి ఆజట్టుకు తిరుగులేని విజయాన్ని అందించారు. ఈమ్యాచ్‌లో గెలుపుతో పాయింట్ల పట్టికలో లంక, పాకిస్థాన్‌లను వెనక్కి నెట్టిన అఫ్గాన్‌జట్టు ఐదోస్థానానికి దూసుకెళ్ళింది.

**మొదట్లో తడబడినా..**

లంకేయులు నిర్దేశించిన మోస్తారు లక్ష్యఛేదనలో అఫ్గాన్‌కు తొలి ఓవర్లోనే భారీషాక్ తగిలింది. ఆజట్టు ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ పరుగులేమీ చేయకుండానే ఔట్ అయ్యాడు. దిల్షాన్ మధుశంక అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో గుర్బాజ్‌ను బౌల్డ్ చేశాడు. స్కోర్‌బోర్డుపై పరుగులఖాతా తెరవడానికంటే ముందే ఆఫ్గాన్ వికెట్ల ఖాతా తెరిచింది. కానీ మరో ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (57 బంతుల్లో 39, 4ఫోర్లు, 1సిక్సర్)కు జతకలిసిన రహ్మత్‌షా రెండో వవికెట్‌కు 73పరుగుల జోడించారు. లంకబౌలర్లు కవ్వించే బంతులు వేసినా అనవసర షాట్ల జోలికి పోకుండా ఇన్నింగ్స్‌ను నిర్మించారు. తొలి పవర్ ప్లేలో ఓవర్‌కు ఒకబౌండరీ చొప్పున రన్‌రేట్‌పడిపోకుండా ఆడిన ఈజోడీని మధుశంక విడదీశాడు. అతడు వేసిన 17వ ఓవర్లో షార్ట్‌బాల్‌ను ఆడబోయి థర్డ్‌మ్యాన్ వద్ద ఉన్న కరుణరత్నె చేతికి చిక్కాడు. జద్రాన్‌స్థానంలో వచ్చిన కెప్టెన్ హష్మతుల్లా షాహిది కూడా లంకబౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. రహ్మత్‌షా -హష్మతుల్లా జోడీ అంతగా అనుభవం లేని లంక పేసర్లతోపాటు మహీశ్ తీక్షణ, ధనుంజయ డిసిల్వల స్పిన్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంది. మూడోవికెట్ నష్టానికి ఈఇద్దరు 58 పరుగులు భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. 61బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసిన రహ్మతుల్లా ..కసున్ రజిత్ వేసిన 28వ ఓవర్‌లో ఆఖరిబంతికి కరుణరత్నెకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 28ఓవర్‌లో 3వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసిన అఫ్గాన్‌మరో వికెట్ కోల్పోకుండా విజయం దిశగా దూసుకెళ్ళింది. అజ్మతుల్లా ఓమర్‌జయ్‌తో కలిసి కెప్టెన్ హష్మతుల్లా అఫ్ఘాన్‌ను విజయ తీరాలు చేర్చాడు.

## 'మహిళల పని గురించి మాట్లాడరే?: రాధికా గుప్తా

**ముంబై, అక్టోబరు 30:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాల్సి అవసరం ఉందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వ్యక్తంచేసిన అభిప్రాయంపై దుమారం కొనసాగుతూనేఉంది. కొందరు వ్యాపార వేత్తలు ఆయనకు మద్దతుగా నిలవగా, మరికొందరు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. తాజాగా



ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సిఇఒ, మేనేజింగ్ డైరెక్టర్ రాధికా గుపాక్త దీనిపై స్పందించారు. భారత మహిళలు కొన్ని దశాబ్దాలుగా వారానికి 70 గంటల కంటే ఎక్కువే చాకిరీ చేస్తున్నా, దాని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదంటూ నారాయణ మూర్తి వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చారు. 'ఇళ్లు, ఆఫీసుల మధ్య ఎంతో మంది భారతీయ మహిళలు ఈ దేశాన్ని నిర్మించేందుకు, తర్వాతి తరాన్ని తయారు చేసేందుకు వారానికి 70 గంటల కంటే ఎంతో ఎక్కువ సమయమే పనిచేస్తున్నారు. కొన్ని యేళ్లు, దశాబ్దాలుగా ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయకుండా చిరునవ్వుతో ఓవర్‌టైమ్ చేస్తున్నారు. తమాషా ఏంటంటే, మా పని గురించి ట్విట్టర్‌లో ఎవరూ డిబేట్ చేయట్లేదు' అని రాధికా గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. రాధికా గుప్తా అభిప్రాయాన్ని పలువురు సిఇఒలు, నెటిజన్లు స్వాగతించారు. 'సరిగ్గా చెప్పారు. ప్రతి ఇంట్లో మొదటగా లేచి ఆఖరిగా తినేది అమ్మే. ఆఖరిగా నిద్రపోయేదీ అమ్మే. పితృస్వామ్య భావన నుంచి బయటపడనంత వరకు మహిళలు, పురుషుల మధ్య ఈ అసమానతలు తొలగిపోవు' అంటూ కొందరు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. ఇటీవల తన పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ నారాయణ మూర్తి పనిగంటలపై ఈ వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్, జర్మనీ ప్రజలు ఎలాగైతే విరామం ఎరుగక పనిచేశారో, అదే తరహాలో దేశ యువత పనిచేయాలని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను నెటిజన్లు వ్యతిరేకించగా, కొందరు బాస్‌లు మాత్రం స్వాగతించారు.

# 'జి' మాజీ సిఇఒ గోయెంకాకు ఊరట..

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** జీ ఎంటర్ టైన్ మెంట్ మాజీ ప్రమోటర్ పునీత్ గోయెంకాకు 'సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్'లో ఊరట లభించింది. జీ గ్రూప్ సహా సోనీతో విలీనం తర్వాత ఏర్పాటు కాబోయే సంస్థల్లో ఎలాంటి కీలక పదవులు చేపట్టొద్దంటూ గతంలో సెబి ఆయనను ఆదేశించింది. ఈ ఆదేశాలను తాజాగా ఎస్ఎటి పక్కన పెట్టింది. దీంతో గోయెంకా మళ్లీ జీ గ్రూప్‌లో కీలక బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జీ-సోనీ విలీనం తర్వాత ఏర్పాటయ్యే నూతన సంస్థకు ఎండి, సిఇఒగానూ వ్యవహరించేందుకు ఆయనకు ఎస్ఎటి అనుమతించింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేరు విలువ సోమవారం 1.24శాతం పెరిగి రూ.252.25 వద్ద ట్రేడవుతోంది. పునీత్ గోయెంకా, ఆయన తండ్రి, జీ ఎంటర్‌టైన్ మెంట్ మాజీ ఛైర్మన్ సుభాష్ చంద్రపై సెబి జరుపుతున్న దర్యాప్తు మాత్రం కొనసాగుతుందని స్పష్టం చేసింది. దీనికి ఇరువురూ సహకరించాలని ఆదేశించింది. సెబి ఆదేశాలను సవాల్ చేస్తూ గోయెంకా ఎస్ఎటిని ఆశ్రయించిన నేపథ్యంలోనే తాజా తీర్పు వెలువడింది. తమ పదవులను అడ్డం పెట్టుకొని జీ మీడియా సంస్థ నుంచి నిధులు మళ్లించారన్న ఆరోపణల నేపథ్యంలోనే గోయెంకా, సుభాష్ చంద్రపై సెబి చర్యలకు ఉపక్రమించింది. దీనిపై ఎనిమిది నెలల్లో విచారణను పూర్తి చేస్తామని ఆగస్టులో తెలిపింది, మరోవైపు గోయెంకా అభ్యర్థన మేరకు దీనిపై విచారణ జరిపిన ఎస్ఎటి తమ తీర్పును సెప్టెంబరు 27న రిజర్వ్ చేసి సోమవారం వెలువరించింది. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా, జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనం అయ్యేందుకు 2021 డిసెంబరులోనే ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇరు కంపెనీల నెట్‌వర్క్‌లు, డిజిటల్ ఆస్తులు, ప్రొడక్షన్ కార్యకలాపాలు, ప్రోగ్రామ్ లైబ్రరీలన్నీ కలిసిపోతాయని ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. కానీ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కొంత జాప్యం జరుగుతూ వచ్చింది.




## ఆర్థిక సంవత్సరం మొదటి భాగంలో టెక్కీల నిరాశ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** 2023 ఐటి రంగంలో పెను మార్పులను సృష్టించింది. చాలా మంది కట్టుకున్న టెక్ కలలు వాస్తవ రూపందాల్చలేదు. ప్రస్తుతం దేశంలో నాన్‌టెక్నాలజీ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పెరుగుతున్నాయని జాబ్ పోర్ట్స్ సమాచారం ప్రకారం తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి అర్థభాగంలో దేశంలోని టాప్-10 టెక్ కంపెనీలు తమ ఉద్యోగుల వివరాలను అందించాయి. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వీటిలో రూ.21.1 లక్షల మంది మొత్తం ఉద్యోగులు ఉండగా, సెప్టెంబరు చివరి నాటికి ఈ సంఖ్య 20.6 లక్షలకు క్షీణించింది. ఫలితంగా 51,744 మంది ఉద్యోగాలను కోల్పోయారు. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, టెక్ మహీంద్రా, కాగ్నిజెంట్, ఎంఫాసిస్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ కంపెనీలు 25యేళ్లలో మొదటిసారిగా ఏకకాలంలో ఉద్యోగుల పతనాన్ని నమోదు చేసినట్లు స్టాటిస్ట డేటా వెల్లడించింది. దీంతో ఈ యేడాది మొదటి అర్థభాగంలో ఐటి కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్యలు తగ్గిన తర్వాతవాస్త సంఖ్యలను పరిశీలిస్తే, టిసిఎస్ 6,06,985, విప్రో 2,44,707, టెక్ మహీంద్రా 1,50,604, ఎటిఐ మైండ్‌ట్రీ 85,532, కాగ్నిజెంట్ 3,45,600, ఇన్ఫోసిస్ 3,28,764, హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2,21,139, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 22,842, ఎంఫసిస్ 33,771 మంది ఉద్యోగులను కలిగి ఉన్నాయి. అలాగే రెండవ త్రైమాసికంలో టాప్ టెక్ కంపెనీలు రానున్న త్రైమాసికాల్లో నియామకాలను తగ్గిస్తామని ఇప్పటికే స్పష్టం చేశాయి. ఇన్ఫోసిస్ సిఎఫ్ఒ నిలంజన్ రాయ్ అయితే కంపెనీ క్యాంపస్ నియామకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. విప్రో ఇప్పటికే ఇచ్చిన ఆఫర్లను నిలుపుకునే ప్రయత్నంలో కొత్త ఆఫర్లను నిలిపివేసింది.


## ఎయు స్మాల్ ఫైనాన్స్‌లో ఫిన్‌కేర్ విలీనం!

**ముంబై, అక్టోబరు 30:** స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (ఎస్ఎఫ్‌బి) రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏయూ ఎస్ఎఫ్‌బిలో ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బి విలీనం కానుంది. అన్ని అనుమతులు లభిస్తే 2024 ఫిబ్రవరి 1 నుంచి విలీనం అమల్లోకి రానుంది. ఇది పూర్తిగా షేరు ఆధారిత విలీన ఒప్పందం. తాజా పరిణామం నేపథ్యంలో ఫిన్‌కేర్ రూ.625 కోట్ల ప్రతిపాదిత ఐపిఒ నిలిచిపోనుంది. విలీన ఒప్పంద నిబంధనల ప్రకారం ఫిన్‌కేర్‌లో ఉన్న ప్రతి 2వేల షేర్లకుగానూ ఏయూలో 579 షేర్లు వాటా దారులకు లభిస్తాయి. ఈ ప్రక్రియ పూర్తయితే, ఫిన్‌కేర్ వాటాదారులకు ఏయూలో 9.9శాతం వాటా లభిస్తుంది. ఈ విలీన ఒప్పందానికి ఇరు సంస్థల వాటాదారులతో పాటు ఆర్‌బిఐ, 'కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ)' నుంచి అనుమతిరావాల్సి ఉంది. అలాగే ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బి ప్రమోటర్లు రూ.700 కోట్ల మూలధనాన్నీ అందచేయాల్సి ఉంటుంది. విలీనం తర్వాత ఫిన్‌కేర్ ఉద్యోగులంతా తమ సంస్థలో భాగమవుతారని ఏయూ ఎస్ఎఫ్‌బి వెల్లడించింది. అలాగే ఫిన్‌కేర్ ఎండీ, సిఇఒ ఏయూ డిప్యూటీ సిఇఒగా వ్యవహరిస్తారు. ఫిన్‌కేర్ బోర్డు డైరెక్టర్ దివ్య సెహగల్ ఏయూ బోర్డులో చేరతారు. డిజిటల్-ఫస్ట్ ఎస్ఎఫ్‌బిగా పేరొందిన ఫిన్‌కేర్ వివిధ రకాలడిపాజిట్, అసెట్ ఉత్పత్తులను అందిస్తోంది. దీనికి దాదాపు 54 లక్షల మంది కస్టమర్లున్నారు. ఈసంస్థ అందిస్తున్న మైక్రోఫైనాన్స్ లోన్లలో 93.6శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండడం విశేషం. తమ డిపాజిట్లు రూ.9,543 కోట్లుగా, మంజూరు చేసిన రుణాల విలువ రూ.10,541 కోట్లుగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది.




# వచ్చే నెల స్టాక్ మార్కెట్లకు సెలవులు ఇవే..

**ముంబై, అక్టోబరు 30:** నవంబరు 2023లో దేశీయ స్టాక్ మార్కెట్లు మొత్తం 10 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. అలాగే దీపావళి సందర్భంగా ముహురత్ ట్రేడింగ్ కూడా ఈ నెలలోనే ఉండడం విశేషం. దేశంలోని ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు ఇఎస్ఇ, ఎన్ఎస్ఇలు. ఇవి నవంబరు నెలలో సాధారణ సెలవు దినాలతో పాటు పండుగ సెలవుల కారణగా దాదాపు 10 రోజుల పాటు మూతపడనున్నాయి. ఈ క్రమంలో ముందుగా నవంబరు 14న దీపావళి బలిప్రతిపాదం సందర్భంగా, గురునానక్ జయంతి కారణంగా నవంబరు 27న దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు క్లోజ్ అవుతాయి. ఈ క్రమంలోనే దీపావళి బలిప్రతిపాదానికి ముందు నవంబర్ 12న ఆదివారం రోజున సాయంత్రం 6 నుంచి 7.15 వరకు ప్రత్యేకంగా ఒక గంట ట్రేడింగ్ కోసం తెరవబడతాయి. మొత్తంగా నవంబరు నెలలో సెలవులను పరిశీలిస్తే, నవంబరు 4 శనివారం, నవంబరు 5 ఆదివారం, నవంబరు 11 శనివారం, నవంబరు 12 ఆదివారం, నవంబరు 14 దీపావళి, నవంబరు 18 శనివారం, నవంబరు 19 ఆదివారం, నవంబరు 25 శనివారం, నవంబరు 26 ఆదివారం, నవంబరు 27 గురునానక్ జయంతి సందర్భంగా దేశీయ స్టాక్ మార్కెట్లు పనిచేయవు. ప్రస్తుతం అనేక మంది మార్కెట్లోకి కొత్త ఇన్వెస్టర్లు వచ్చినందుకున వారికి ముహురత్ ట్రేడింగ్ అంటే ఏమిటో తెలియదు. దీపావళితో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవుతుందని భారతీయుల నమ్మకం. అందుకే ఈ రోజున ట్రేడింగ్ చేయడం మంచిని చూకూరుస్తుందని, అదృష్టాన్ని తెచ్చి పెడుతుందని ఇన్వెస్టర్లు నమ్ముతుంటారు. అందుకే నవంబరు 12న సాయంత్రం 6 నుంచి 7.15 గంటల వరకు మార్కెట్లు గంట పాటు ట్రేడింగ్ కొనసాగిస్తాయి. ఈ సమయంలో 15 నిమిషాల ప్రీఓపెనింగ్ ట్రేడ్ కూడా ఉంటుంది. ఈ సమయంలో పెట్టుబడిదారులు ఈక్విటీలతో పాటు, ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేసేందుకు అనుమతి ఉంటుంది.



# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 30:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు రాణించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు రాణించాయి. సానుకూల కార్పొరేట్ ఫలితాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 63,885.56 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైచివరికి 329.85 పాయింట్లు లాభపడి 64,112.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.65 పాయింట్లు పెరిగి 19,140.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.25 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, కోటక్‌మహీంద్రా బ్యాంకు, ఎస్‌బిఐవంటి షేర్లు లాభాల్లోముగిసాయి. టాటా మోటార్స్, మారుతిసుజుకి, యాక్సిస్ బ్యాంకు, ఎంఅండ్ఎం, ఐటిసి, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## అంబానీ నయా బిజినెస్ ప్లాన్..

**ముంబై, అక్టోబరు 30:** ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్న అంబానీ ఆన్‌లైన్ రిటైల్, ఫైనాన్షియల్ రంగాల్లో తన కంపెనీ వ్యాపార ప్రయోజనాలను విస్తరించడంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే భారత దేశపు రూ.1.33 లక్షల కోట్ల క్రెడిట్ కార్డు వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. దీనిలో భాగంగా కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను ప్రారంభించేందుకు రిలయన్స్ గ్రూప్ పెద్ద అడుగు వేస్తోంది. దేశీయ రూపే నెట్‌వర్క్‌లో రెండు క్రెడిట్ కార్డులను ప్రారంభించేందుకు రిలయన్స్ భారత దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో చేతులు కలిపింది. 'రిలయన్స్ ఎస్‌బిఐ కార్డు' పేరుతో ఇవి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలుస్తోంది. ఇవి రిలయన్స్ కస్టమర్లకు ప్రత్యేకమైన ప్రయోజనాలను ఈ కార్డులు అందిస్తాయి. వీటిలో రిలయన్స్ రిటైల్ కోసం వోచర్‌లు, అలాగే రిలయన్స్ గ్రూప్‌లోని జియోమార్ట్, ఎజియో, అర్బన్ లాడర్, ట్రెండ్స్‌పై డిస్కౌంట్స్ అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం దేశంలో వెస్టన్ క్రెడిట్ కార్డు వినియోగం కల్చర్ వేగంగా విస్తరిస్తోంది. గత యేడాది దేశంలో డెబిట్ కార్డు ట్రాన్సాక్షన్లు రూ.53వేల కోట్ల విలువైనవి జరగ్గా, క్రెడిట్ కార్డు చెల్లింపులు ఏకంగా 1,33,000 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. దీంతో ఇంతపెద్ద క్రెడిట్ కార్డు మార్కెట్లోకి అడుగుపెట్టాలని రిలయన్స్ అధినేత నిర్ణయించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.